ఆంధ్ర సచిత్రవార పత్రిక



40 పైసలు
30-5-69


ముఖ్య అభిమాన వస్తువు

మర్ఫీ


ముసాఫిర్



రూ. 283



ఇతర మర్ఫీ అభిమాన వస్తువులు




మోడల్ టి.వి. 0816
3 బ్యాండ్లు రూ॥ 415·00



మినీ మాస్టర్
2 బ్యాండ్లు రూ॥ 220·00



మినీబాయ్
2 బ్యాండ్లు రూ॥ 175·00



మ్యూజీషియన్
మీడియమ్ వేవ్ 125·00

- చూచుటకు ముచ్చటయిన ఆకారము, సునిశిత మయిన శబ్దగ్రాహ్యత కలిగి ప్రపంచములోని కేంద్రము లన్నియు వినుటకు అనువగు 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్.
- టెలిస్కోపిక్ అంటెనా, లోపల కట్టబడిన ఏరియల్స్.
- విడివిగాను సులభంగాను దొరకు పెద్ద సైజు టార్చి సెల్సు వాడవచ్చును.

ప్రతి మర్ఫీ ట్రాన్సిస్టర్ 20 సంవత్సరముల పరిశోధనా సుభవము, ప్రావీణ్యత, సాంకేతిక నిపుణ తకలిగిన అధునాతన ట్రాన్సిస్టర్ కర్మాగారములో నిర్మించబడినది.

ముచ్చటయిన రూపము, ఇంపగు కంఠము, సరస మయిన ధర



ధరలు ఎక్సైజ్ సుంకముతో సహా
ఇతర పన్నులు అదనము

మర్ఫీ

గెలవండి
రు. 2,000

విజయ సాహితి - 6.

(భారత సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి, నిర్వహింపబడుచున్న ప్రథమ తెలుగు సాహిత్య పోటీ)

ఆఖరు తేది
10-6-69

12. ఆధారములు

1. **ఆపాటి సమదేశంలోని స్త్రీలకు అన్యాయంగా ఉంటేమో- అను అందాన్ని/శీలాన్ని కాపాడుకోవాలనే చింత!**
2. ఈలోకంలో స్త్రీత్వపు **అమాయకత/అసహాయతని** ఆధారం చేసుకొనే మగజాతి తనదాహనివృత్తి చేసుకుంటున్నది.
3 **ఆడ/మొగ వాళ్ల మనసులు మారిపోవడానికి క్షణం పట్టదు.**
4 **ఆరోగ్యం/లౌక్యం** కలిగిన అందమైన **ఆడది** మగాళ్ళను తేలికగా రెచ్చగొట్టగలదు
5. ఆవేశం/జాలి అనేది స్త్రీలో కనిపించినంత స్పష్టంగా మగవాడిలో కనిపించదు.
6. **కాంతల/వ్యథిత** హృదయాలు **తేలికపడాలంటే** కన్నీరే శరణ్యం.
7. **"అదిసీన వాకు జాలి/"ప్రేమ" అన్న మాట స్త్రీ నోట వచ్చిందంటే వేరే ప్రోత్సాహం పురుషుడికి అనవసరం.**
8. తరచిచూడగా జీవితం/స్త్రీ లో అందమైనదేది లేదనిపిస్తోంది.
9. ఒకోసారి పురుష/స్త్రీ హృదయం నవనీతమూ, మరోసారి అదే పాషాణమూ.
10. మన సమాజంలో **పురుషుడి/స్త్రీ** కి జీవనవృద్ధి, వ్యాపకం చాలా తక్కువ
11. ఆడదాని బాధ/మనసు అనుకున్నంత చులకనగా అర్థమయ్యేది కాదు.
12. నిజంగా ఆడవాళ్ళ **శరీర/హృదయ** పవిత్రతలో ఎవడికైనా నమ్మక ముందా? లేదు.

	1		2		3		4	
1	అందాన్ని	శీలాన్ని	అందాన్ని	శీలాన్ని	అందాన్ని	శీలాన్ని	అందాన్ని	శీలాన్ని
2	అమాయకత	అసహాయత	అమాయకత	అసహాయత	అమాయకత	అసహాయత	అమాయకత	అసహాయత
3	ఆడ	మొగ	ఆడ	మొగ	ఆడ	మొగ	ఆడ	మొగ
4	ఆరోగ్యం	లౌక్యం	ఆరోగ్యం	లౌక్యం	ఆరోగ్యం	లౌక్యం	ఆరోగ్యం	లౌక్యం
5	ఆవేశం	జాలి	ఆవేశం	జాలి	ఆవేశం	జాలి	ఆవేశం	జాలి
6	కాంతల	వ్యథిత	కాంతల	వ్యథిత	కాంతల	వ్యథిత	కాంతల	వ్యథిత
7	జాలి	ప్రేమ	జాలి	ప్రేమ	జాలి	ప్రేమ	జాలి	ప్రేమ
8	జీవితం	స్త్రీ	జీవితం	స్త్రీ	జీవితం	స్త్రీ	జీవితం	స్త్రీ
9	పురుష	స్త్రీ	పురుష	స్త్రీ	పురుష	స్త్రీ	పురుష	స్త్రీ
10	పురుషుడి	స్త్రీ	పురుషుడి	స్త్రీ	పురుషుడి	స్త్రీ	పురుషుడి	స్త్రీ
11	బాధ	మనసు	బాధ	మనసు	బాధ	మనసు	బాధ	మనసు
12	శరీర	హృదయ	శరీర	హృదయ	శరీర	హృదయ	శరీర	హృదయ

ప్రతి రెండు కూపనులకు 1 లఘు సాహితి ఉచితం.

	1		2	
1	అందాన్ని	శీలాన్ని	అందాన్ని	శీలాన్ని
2	అమాయకత	అసహాయత	అమాయకత	అసహాయత
3	ఆడ	మొగ	ఆడ	మొగ
4	ఆరోగ్యం	లౌక్యం	ఆరోగ్యం	లౌక్యం
5	ఆవేశం	జాలి	ఆవేశం	జాలి

కత్తిరించి

నిబంధనలకు బద్ధుడనై ....ఎంట్రీలకు.. .. రూ.......
ఎం. ఓ./ ఐ.పి.ఓ. చేసి .... నెం. గల రసీదు జతపరచు చున్నాను.

పేరు ....

అడ్రసు: ....

....

ముఖ్య గమనికలు (మార్పులు):— 1. ఆధారములు చదివి మీరు తప్పనుకొనే పదం కొట్టివేయండి. 2. ఎంట్రీ 1కి 1 రూ॥ చొప్పున ఒకరు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చు. 3 ఆల్ కరెక్టునుండి 3 తప్పులు వరకుగల ప్రతి ఎంట్రీకి బహుమతి లభించును. 4. ఆల్ కరెక్టుకు 800 రూ—1 తప్పుకు 400, 2 తప్పులకు 300—3 తప్పులకు 200—లఘు సాహితికి 300. 5. ఎంట్రీ ఫీజు MO లేక క్రాసుచేయని I. P O. ద్వారా పంపాలి 6. జవాబులు 12—6—69 ఆంధ్రపత్రికలో చూడండి. విజేతలలిస్టుకై 30 పై॥ పోస్టేజి పంపండి. మిగతా నియమములు మామూలే ఏజెంట్లు వివరాలకు వ్రాయండి.

Manager
VIJAYASAHITHI
E. Thandrapadu P. O., Kurnool (A. P.)

మేనేజరు, విజయ సాహితి
ఈ. తాండ్రపాడు (పోస్టు), కర్నూలు జిల్లా (ఆంధ్ర)

ఫ్యాషనులో కోణములు



రంగువి, తెల్లనివి
త్రికోణములు ఒక దాని తరువాత ఒకటి
వేసి డిజైనుచేయబడిన వాయిల్సు వీటితో
వస్త్రధారణలోని మీ అభిరుచికి సెభాష్
అనిపించుకొంటారు. ఈ వాయిల్సు మీ
అందమునకు మెరుగులు దిద్దుతాయి. టాటా
టెక్స్టైల్సు వారి వాయిల్సు అన్నిటినీ ఉతికి
యిస్త్రీ చేసినా పరవాలేదు. అవి ఎల్లప్పుడూ
తళతళ లాడుతూ క్రొత్త వాటివలె కనిపిస్తా.

TATA *Textiles* టాటా టెక్స్టైల్స్‌వారి వాయిల్సు

ULKA-TT-112 TEL

ఆంధ్రసచిత్ర
వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 30-5-'69
శ్రీ సౌమ్యనామ సం॥ జ్యేష్ఠ శుద్ధ చతుర్థి
సంపుటము: 61 సంచిక: 40

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

ఉత్తరాలు

కథలు

పాలకోడేటి. సత్యనారాయణరావుగారి 'పెద ముగులు— మరో తప్పటడుగు' అనే కథానిక, చాల రోజుల తర్వాత ఒక మంచి కథ చదివా ననే సంతృప్తిని కలుగ జేసింది. నైతిక బంధాన్ని తెంచుకోలేక, భార్యకు నిప్పులాంటి నిజాన్ని చెప్పుకోలేక వేదనలో మగ్గిపోయి, ఆ వేదనకు తన జీవితాన్నే బలిచేసిన బడిపంతులు కథ వాస్తవానికి చాలా దగ్గరలో ఉంది. ఆశయాలు ఉండటమే కాదు, ఆ ఆశయాలను ఆచరించటంలో అనుకోకుండా ఎదురుపడే అవాంతరాలను సైతం ఎదుర్కొనగలిగే ధైర్యం కూడ ఉండాలని, తన జీవితాన్నే చివరకు ఆ ఆశయసిద్ధికోసం సమిధగ అర్పించుకోగలిగిన ధైర్యం కావాలని రచయిత చెప్పటంలో కృతకృత్యులయ్యారు.

పెనుమాక భవాని, లలితాంబ, (సరిపల్లి)

* * *

ఈ వారం పత్రిక (25—4—69)లో వీరాజు ప్రచురించిన నేను మొగుణ్ణి కొనుక్కొను. కథ చాలా బాగుంది. నీరజ లాంటి యువతులు వుంటే మనదేశంలో కట్నాల సమస్య చాలా సులభంగా పరిష్కారమవుతుందని నా అభిప్రాయం. కట్నం లేనిదే తన నెవ్వరు పెళ్లి చేసుకోరని బెంబేలు పడి పరిస్థితులతో రాజీపడి, మమతానురాగాలతో పెనవేసుకోవలసిన జీవితాలను కేవలము డబ్బుతో సరిపుచ్చుకొని జీవితాంతము బాధపడే వాళ్ళు (యువతులు) చాలా మంది వున్నారు. అభ్యుదయ ఆశయాలు కల యువకులు లేకపోలేదు. మన దేశంలో 'ఏది ఏమైనాసరే కట్నం తీసుకొనని వాణ్నే తను పెళ్లి చేసుకుంటాన'ని ప్రతి యువతి ప్రతిజ్ఞ పూనాలి. అప్పుడు యువకులలో కొంత మందిలో కాకపోయినా కొంతమందిలోనైనా మార్పొస్తుంది. అలాగే యువకులు కూడా— తమ తల్లిదండ్రులు వాళ్ళని కన్నది చదువు చెప్పించి పెద్దచేసి వాళ్ళను అమ్ముకోవటానికి కాదని ఆలోచిస్తే ఎంతోమంది అబలల జీవితాలు బాగుపడతాయి. ఇది ఎంతైనా యువతీ—యువకులు తమ స్వంతంగా పరిష్కరించుకోవలసిన సమస్య.

శ్రీమతి కృష్ణా అశోక్ (సికింద్రాబాదు)

ముఖచిత్రం

9—5—69వ తేది ముఖచిత్రం (ఎ. నాగేశ్వర రావు) నన్ను ఎంతో సంతోష పెట్టింది. 'అక్కినేని రజతోత్సవము సందర్భముగా ప్రచురించిన —'నేనెరిగిన నాగేశ్వరరావు' వ్యాసంలో, చిత్రవిశేషాలు—విశేషాలు, నేను, నాగేశ్వరరావు, గొప్పనటుడు నాగేశ్వరరావు' చాల బాగా ఉన్నాయి. అక్కినేని కార్టూన్లు చాలబాగున్నవి.

డి. పాండురంగం (ద్రోణాచలం)

ముగ్గురు మూర్ఖులు

'ముగ్గురు మూర్ఖులు' వ్రాసిన అభిమాన సంఘం గూర్చి ('వాల్తేరు') పాఠకుడు వ్రాసిన ఉత్తరం చూసి ఈ లేఖ వ్రాస్తున్నాను. అభిమాన సంఘాలను ఖండిస్తూ ఆ నటులు సంఘ సభ్యులకు తెలియజేయాలి—అన్నారు. ఆ సంఘాలు రద్దు చేసినంత మాత్రాన వారిమీదగల అభిమానం పోదే—? పోవలసింది వారి మనస్సులో మనకుగల ఇద్దరు హీరోలు సమానులే,అని మనకు తెలియాలి—ఎవరి కెవరు తీసిపోరు.

వి. వి. ఆర్. శర్మ, (విజయనగరం)

విషయానుక్రమణిక



పాకిస్ శాంతి
ఎస్.కె. పాటిల్
పాత కథ
తలనొప్పి
మంత్రివర్గం

ప్రమాద పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ

శ్రీ ఎస్. కె. పాటిల్ పార్లమెంటుకి తిరిగి, వచ్చారు. ఇది చిన్నవిషయం కాదు.

శ్రీకృష్ణమీనన్ బెంగాల్ యునయిటెడ్ ఫ్రంట్ వారి అభ్యర్థికింద గెలిచారు. గత ఎన్నికలలో ఆయనకి ఉత్తర బొంబాయి సీటుతప్ప ఏదయినా ఇస్తామని కాంగ్రెసు వారు అన్నారు. అది తమకి రావలసిన నియోజకవర్గం అని శ్రీ మీనన్ కాంగ్రెసుని వదలి వెళ్లి పోయారు. స్వతంత్రంగా ఉత్తర బొంబాయి నియోజకవర్గంనుంచి పోటీ చేశారు. ఒకసారి కాదు రెండుసార్లు. రెండు సార్లూ ఓడిపోయారు. ఆయన ప్రచ్ఛన్న—కమ్యూనిస్టు అని కొందరు అనేవారు. బెంగాల్ నుంచి యునయిటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా గెలిచాడంటే అర్థం ఏమిటి?

కాంగ్రెసు నాయకులకి భయం ఎక్కువ ఫరీదాబాద్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు ఒక ప్రసంగం చేశారు. ఈ ప్రసంగాన్ని ఖండించినవారెవరు? శ్రీ కె. డి. మాలవీయా. ఈయన ఒక కాలు కమ్యూనిస్టు కాంపులో ఉంచుతారన్న సంగతి ఎవరికి తెలియదు? ఈ మాలవీయాగారే, 'రివిషనిస్టులు రియాక్షనరీలు' కాంగ్రెసుని వదిలి వెళ్లిపోవాలి అన్నారు.

కాంగ్రెసు పార్టీ తమ స్వంత ఆస్తి అని పండిత మాలవీయాగారి నమ్మకంలాగ ఉంది.

1936 లో శ్రీ బాబూ రాజేంద్రప్రసాద్‌గారు శ్రీ నెహ్రూకి ఇలా వ్రాశారు. (వామపక్షం వారికీ, ఇతరులకీ మధ్య వచ్చిన తగాదాల సందర్భంలో)—

'మేమంతా పాత సిద్ధాంతాలని బూజుపట్టిన భావాలనీ బలవరుస్తామనీ మా కాలం గడిచిపోయిందనీ, ప్రస్తుతం మా భావాలకి విలువలేదనీ, దేశాభివృద్ధికి మేము అడ్డు వస్తున్నామనీ, అర్హత లేకుండా ఆక్రమిస్తున్న పదవులనుంచి వెళ్లిపోవాలనీ ఒక ఉద్యమం కొంతకాలంగా మామీద కొనసాగుతోంది'

అసలు శ్రీ మాలవీయా పలికిన నినాదాన్ని ప్రారంభించిన వారు ఎవరోకాదు—మేడమ్ గాంధీగారే. వారి మంత్రి వర్గంలో—శ్రీ దేశాయివంటి కొందరిని మినహాయిస్తే అంతా 'యువకులే'.

1936 లో బాబూరాజేంద్ర ప్రసాద్ అన్న సంగతినే పాలన్‌పూర్‌లో శ్రీ నిజలింగప్ప అన్నారు.

'కాంగ్రెసు సజీవ సంస్థ. అక్కరలేని వాటిని విడిచివెయ్యటం కాంగ్రెసుకి అవసరం. ఒకేరకం ఆశయాలూ, దృక్పథం ఉన్నవారు మిగిలిపోతే కాంగ్రెసుకే మంచిది, అన్నారు.

పార్టీ లోపల రెండు ధృవాలు ఏర్పడి విభిన్న భావాలు కలవారు విడిపోవటం అనేది క్రమంగా జరుగవలసిందని శ్రీ నిజలింగప్ప అన్నారు. అప్పుడే పార్టీలో క్రమ శిక్షణ, ఐకమత్యం పెరుగుతాయన్నారు.

'పది పాయింట్ల కార్యక్రమాన్ని' అవలంబించినంత మాత్రాన చాలదు. ఇంకా చెయ్యవలసినవి ఎన్నో ఉన్నాయి, అని ఆయన చెప్పారు.

పార్టీలో కొందరు 'ప్రివీపర్సులు' మొదలయిన చిన్న విషయాలను గురించి హడావుడి చెయ్యటమే కాక బాంకులమీద 'సోషల్ కంట్రోల్'ని అర్థం చేసుకొనటం లేదని కూడా అన్నారు.

ఈ ఉపన్యాసం ప్రచురణ కావడం తరువాయి 'యువ తురుష్కులు' తమ మహజర్ ఉద్యమం ప్రారంభించారు. అధ్యక్షుడిని ఖండించే ప్రత్యేక సమావేశం ఒకటి కావాలన్నారు. శ్రీ నిజలింగప్ప వారి బెదిరింపులకి చలించారు. ఢిల్లీకి రాగానే పాలన్‌పూర్ ఉపన్యాసాన్ని గురించి నచ్చ చెప్పటానికి ప్రయత్నించారు.



ఖనస్కాంతా నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో 1,00,149వోట్ల మెజారిటీతో పార్లమెంటుకి ఎన్నికైన శ్రీఎస్.కె.పాటిల్.

శ్రీ పాటిల్ తిరిగి రావటం చిన్న విషయం కాదనటానికి ఇదే కారణం. ఆయన ఈ చిన్న వాటికి భయపడడు. బెదరటం ఆయనకి అలవాటు లేదు.

కాంగ్రెసు పార్టీలో ప్రధానమంత్రి మేడమ్ గాంధీకీ, ఉపప్రధానమంత్రి శ్రీ దేశాయికీ పడదు. శ్రీ చవాన్‌కి వీరిద్దరికీ పడదు. శ్రీజగజీవనరామ్ గారు ప్రధాన మంత్రి వయిపే ఉన్నారు. ఆయనకి ఉపప్రధాని అన్నా, హోమ్‌శాఖామంత్రి అన్నా పడదు. ఈ చీలికలే 'యువతురుష్కు' లనబడే వారి మిడిసి పడటానికి కారణం. వారందరూ మేడమ్ గాంధీవర్గం వారమని గొప్ప చెప్పుకుంటున్నారు. చంద్రశేఖర్—దేశాయి పోట్లాట దీనికి నిదర్శనం కూడా. పాతకాంగ్రెసు నాయకులే మెజారిటీలో ఉన్నారు. కాని, వారు కలిసికట్టుగా పని చెయ్యలేరు.

శ్రీ దేశాయి తాము క్రమశిక్షణకి లోనయిన సెయినికుడి నంటారు. ప్రభుత్వంలో ఉన్నంత కాలం ప్రధానమంత్రి నాయకత్వాన్ని తోసివెయ్యలేమంటారు. శ్రీ దేశాయి, శ్రీ జగజీవనరామ్‌లకిద్దరికీ పదవి లేకపోవటం అంటే ఏమిటో తెలుసు. వారు మంత్రులు కాని కాలంలో వారి ఇంటిలోపల ఊరకుక్క కూడా మొరగలేదు. శ్రీ గుల్జారీలాల్ నందా ప్రస్తుతం అజ్ఞాతవాసంలో ఉన్నారు. ఆయనని గురించిన వార్తలు అంతగా ప్రచురితం కావటం లేదు. ఇటీవల ఆయన ఒక ప్రకటన చేసినప్పుడు ఒక పత్రిక మాత్రమే ప్రచురించింది.

శ్రీ లాలాజీ గారు అన్నది ఇది—

"ప్రస్తుతం అగ్రనాయకులు మధ్య స్నేహ భావాలు లోపించి ఉన్నాయి. అందువల్ల పార్టీకి కావలసిన నాయకత్వం, శిక్షణ కూడా లోపిస్తున్నాయి. అందువల్ల దేశానికే ప్రమాదం ఏర్పడుతున్నది. దేశ భవిష్యత్తు కాంగ్రెసు మీదనే ఆధారపడి ఉంది.

'మనచుట్టూ జరిగే వర్గయుద్ధాలలో మనం ఎవరూ పక్షపాతం చూపకుండా స్వతంత్రంగా ప్రవర్తించాలి. కుట్ర, పగ, వ్యక్తిగత దురాశలు—వీటిని ఎదిరించటానికి మనం అంతా కలిసి పని చెయ్యాలి.

'అధికారంలో ఉన్న వారికి లొంగని వారి సంగతి ఏమవుతున్నదో మనం చూస్తూనే ఉన్నాము. అంద

చేత, ఈ స్వతంత్ర వైఖరి తేలిక కాదు.

'కాని మనపార్టీ ప్రాణానికే ప్రమాదం ఏర్పడి నప్పుడు, అది తగ్గనప్పుడు పరిమాణాలని లెక్క చెయ్యకుండా తమ అంతరాత్మ చెప్పినట్లు నడుచు కునే వారి సంఖ్య తక్కువగా ఉండదని ఆశించ వచ్చునా?'

కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన ప్రసంగం సారాంశమూ ఇదే—కాని, లాలాజీగారు పార్టీధృవాల వయుపు కదలాలన్నప్పుడు ఎవరూ పట్టించుకొన లేదుకదా ఆయన జ్ఞాని అని అందరూ కొని యాడారు.

'విభజించి పాలించు' అన్న ఆటని రష్యన్లు కూడా మొదలు పెట్టారు.

ఇటీవలే కొందరు సోవియట్ విలేఖరులు భారత దేశాన్ని పర్యటించారు. మొన్న ప్రావ్దాలో భారత దేశంలోని రాజకీయ శక్తులు ధృవీకరణానికి లోనవు తున్నాయని వివరంగా రాశారు.

'భారతదేశంలో ప్రజాస్వామ్యం దేశభక్తి కల శక్తులని అరికట్టేందుకు ఇతర పక్షాలతో కలిసి పని చెయ్యగల 'దక్షిణ— శక్తులు' ఉండటం ఒక ప్రత్యేకత.

'ఇండియన్ నేషనల్ కాంగ్రెసులోని దక్షిణ శక్తులు తమ అధికారం సడలిపోవటంవల్ల ఈ విధంగా ప్రవర్తిస్తున్నాయి. కొందరు జనసంఘం, స్వతంత్ర పక్షాల సహాయకులూ ఇలాగే ప్రవర్తిస్తున్నారు', అని వారు అన్నారు.

ఈ విలేఖరులు శ్రీయుతులు మాయెన్‌స్కీ, పాంచెంకో, యాకునిన్, యాస్నేవ్‌లు. బొంబాయిలో శివసేన అల్లర్లు కుడి వయిపు శక్తుల ప్రేరేపణ వల్లనేనని వారి అభిప్రాయం.

శివసేన దౌర్జన్యాలు దేశంలోపల ఉన్న రియాక్షనరీ శక్తులే కాక విదేశాలశక్తుల ప్రోద్బలం వల్ల కూడా జరుగుతున్న సంగతి భారతదేశంలోని పురోగమన వాదులందరికీ తెలుసునని వారు అన్నారు.

దేశంలోని వామపక్షాలన్నీ కవలటం ముఖ్యం అని ఈ విలేఖరులు సూచించారు.

ఇటువంటి వ్యాఖ్యలు ఇంతకి ముందే 'ప్రావ్దా' లో పడ్డాయి. పోయిన నెల వ్యాసంలో మధ్యంతర ఎన్నికలు, కాంగ్రెసులో చీలికలు—వీటిని సమీక్షించటం జరిగింది. కాంగ్రెసు సామ్రాజ్యవాదానికి శత్రువుగా మొదలయి, తర్వాత వివిధ సిద్ధాంతాలకి నివాసమయి క్రమంగా మారి పోతున్నదని సోవియట్ వ్యాఖ్యాతలు అన్నారు.

రెండవ వ్యాసంలో భారత దేశంలోని వ్యవసాయ పరిస్థితిని సమీక్షించారు. 'కొందరు సంపన్నులయిన భూస్వాములు బాగుపడ్డారేగాని రైతుల పరిస్థితి బాగుపడలేదని వారన్నారు.

కాంగ్రెసు ప్రమాద పరిస్థితిలో ఉంది. దేశ భవిష్యత్తు కాంగ్రెసు మీద ఆధారపడి ఉంది. కాంగ్రెసు కోలుకుని తీరాలి.

ఆ ట లు

క్రీడాభిమానులకి కనువిందు

ఆస్ట్రేలియా 1969 అక్టోబరు నుంచి 1970 దాకా భారతదేశంలో పర్యటించేందుకు క్రికెట్ జట్టుని పంపుతన్నదన్న వార్త చాలా మంచి వార్త! మొత్తం అయిదు టెస్టు మాచ్‌లు జరుగనున్నాయి. అంటే, ప్రేక్షకుల కడుపు నిండుతున్నట్లే లెక్క!!

వీరి కన్నా ముందు న్యూజిలాండ్ బృందం వచ్చి ఆడి వెడుతుంది. మూడు టెస్టులే కాబట్టి పర్యటన కాలం తక్కువ. అంతేకాక, వారు ఇంగ్లాండు నుంచి ఇంటికి వెళ్లపోతూ ఇక్కడ ఆగి, ఆడి వెడతారు...

రెండు బృందాల పర్యటనలూ ఇంటర్నేషనల్ క్రికెట్ కాన్ఫరెన్స్ వారు ఏర్పరచినవే. ఆస్ట్రేలియా బృందం రావటం గురించి ఎందరో సందేహించారు. భారతప్రభుత్వం వారు ఈ పర్యటనకి వప్పుకుంటారా? విద్యాశాఖవారు, ఆల్ ఇండియా కవున్సిల్ వారూ కలిసి సమావేశాలు, చర్చలు జరిపి తమ అంగీకారం తెలిపారు. వారి ఉదార నిర్ణయం కొనియాడ దగ్గది. ఈ రాబోయే పర్యటనలు క్రీడాభిమానులకి ఎంతో సంతృప్తి నివ్వగలవు.

విదేశ మారకద్రవ్యం ముఖ్యమయినదే, కాదనను. కాని, ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు చాలా బాగా ఆడుతోంది. ఇటువంటప్పుడు వారిని ఇక్కడ ఆడనిచ్చే అవకాశాన్ని వదులుకోరాదు. ఆటలు ముఖ్యం అనుకుంటే, అదీకాక, ఇటువంటి ఆటగాళ్ళతో ఆడటం మన ఆటగాళ్లకి మంచి అనుభవం. ఇంగ్లాండులో, ఆస్ట్రేలియాలో ఇంతకి ముందు మనవారు సరిగ్గా ఆడలేదు, నిజమే; అయితే, వారికి ప్రాక్టీసు లేకపోతే ఎలాగ?

ఇక 'గేట్ల' కలెక్షన్లు. ఇది అంతగా పట్టించుకో తగ్గ విషయం కాదు. క్రమక్రమంగా భారతదేశం క్రికెట్ స్థాయి పెరుగుతోంది. పాటవుడీ, అబీద్‌ఆలీ, ప్రసన్న, సూర్తీ వంటివారు త్వరత్వరగా పయికి వస్తున్నారు. వారికి ఈ రాబోయే అనుభవం ఎంతయినా అవసరం.

* * *

డేవిస్ కప్పులో భారతదేశం గెలుపు అభినందనీయం! చాలాబాగు బాగా ఆడారు. కృష్ణన్ కూడా తన దేశం పరువుని కాపాడాడు. ఇక డబుల్స్‌లో లాల్, ముకర్జీలు జపాన్ నెం 1 నీ, అతని పార్ట్‌నర్‌నీ (వతానాబె, కవామోరెలు) ఓడించారు.

ఇక చివరి రోజున ఎస్. పి. మిశ్రా(హైదరాబాదు) వతానాబెని ఓడించి భారత విజయాన్ని ఉజ్వలమయిన దానిగా మార్చాడు. ఈ యువకుడు రాజకీయాల వల్ల కొంత మరుగున పడ్డాడు. ఈ గెలుపు అతనికి బాగా సాయపడగలదు!

త్వరలో ముగ్గురు ఆటగాళ్లూ యూరప్ వెడతారు- సెమీఫయినల్స్ ఆడటానికి. బెస్ట్ ఆఫ్ లక్!

—కె. యస్. నరసింహన్

డి ట్రోల్ గార్త్ బొమ్మలకథ



తిరిగి మరొకసారి చంద్రా చెయ్యి మెరుపులాగ కదులుతుంది. గార్త్ తిరిగి కత్తిని తప్పించుకుంటాడు. . . .

. . . . . . .చంద్రా కూడా ఎదురు దెబ్బని తప్పించుకుంటాడు!

(— పాదరసం లాగ కదలిపోతున్నాడు! ఆ నూనె రాసిన వంటితో ఎలా కుస్తీ పట్టటం. . . . పట్టి చిక్కడు!)



మళ్ళీ దెబ్బ తియ్యటానికి చంద్రా ముందుకి జరుగుతూ ఉండగా గార్త్ హటాత్తుగా మంచం మీదకి దొర్లుతాడు.

ఆహ్!


గదికి ఈమూలనుంచి ఆ మూలదాకా కలపడటం జరిగింది. . . . . దానికి తిరుగులేదు . . . . అతి వేగమయినది. . . . . .



—గార్త్! ఏమిటీ గొడవంతా?—

—మాన్ దూ! చంద్రా!

అవును (రొప్పుతూ) ఇంతకుముందే నన్ను కత్తితో పొడవాలని చూశాడు. . . . .అందులో అడుద్దాయీ కాదు. . . . . వెళ్ళి మారియన్‌ని తీసుకురావటం మంచిది ప్రొఫ్!




లుమియేర్ కలతచెందిన మారియన్ ఫార్టెస్క్యూతో తిరిగి వస్తాడు.

—ఏమిటి, చంద్రా! ఎందుకు గార్త్‌ని చంపుదామని ప్రయత్నించావు?

—మూగనోము పట్టాడు మారియన్.... తెలివి వచ్చిన తర్వాత ఒక్కమాట లేదు అతని దగ్గరి నుంచి.... .పోలీసులు లాగగలరేమో—

—నువ్వు మేడమ్ సుఖానికి అడ్డువస్తావు! నువ్వేగార్త్! ప్రొఫెసర్ పెళ్లి చేసుకోమని ఆమెని అడుగుతాడు గాని నువ్వు అడ్డొస్తావు!

—నేనా?



మారియన్ వెర్రిగా నవ్వుతుంది......


—నువ్వు...... నువ్వు నాకోసమని గార్త్‌ని చంపుదామనుకున్నావా?

—మీ సుఖం ప్రొఫెసర్‌తోనే! గార్త్ అడ్డువస్తున్నాడు!

—బెర్టీ నాకేమనాలో తెలియటంలేదు!

—చంద్రాతో అది నిజంకాదని చెప్పొచ్చు!

—నీకు కోపం వచ్చింది ....రావలసిందే! కాని, గార్త్ నేనతనికి నా ప్రాణం రుణపడి ఉన్నాను. గుర్తుందా? మోకరిల్లి నిన్ను ఈ సంగతి గురించి మరచిపొమ్మని అడగటానికి సిద్ధంగా ఉన్నాను....



—సరే మారియన్! వాడిని తీసుకుపో! నీకూ ప్రొఫెసర్‌కీ నేను అడ్డుకాదని చెప్పు.... ఉన్నా నన్ను చంపి లాభం లేదు!

—గార్త్, ఎంత కృతజ్ఞురాలిని..... నేను.. నేను ఏమీ చెప్పలేకుండా ఉన్నాను.....

—కొన్ని నిముషాలు విశ్రాంతి తీసుకో...తర్వాత నేను నిన్ను కారులో దిగబెట్టి వస్తాను.....

సర్..... నన్ను క్షమించండి.

—అలాగే.... సరె, నువ్వెళ్లి నీబట్ట లెక్కడున్నాసరే తొడుక్కో.

(ఇంకా ఉంది)

షాజహాన్ బేగమ్: జాకిర్ సాహెబ్ సహచారిణి



మే 5 వ తేదీన రాష్ట్రపతి భవనంలో స్వర్గీయ రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ ధర్మపత్ని శ్రీమతి బెగవ్ షాజహాన్‌ను, తక్కిన బంధ మిత్రులను సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ ఓదార్చుతున్న దృశ్యం.

రాష్ట్రపతి తమ స్నానాల గదిలో కూలిపడిపోయినప్పుడు ఆమె ఆయనకోసం వంట వండుతున్నారు. బాత్‌రూమ్ లోపల వయిపు వేసిఉంది, బయటనుంచి తియ్యటం కష్టం. ఎలాగో డా. జాకిర్ సాహెబ్ పని మనిషి ఒకతను తలుపు తీశాడు కాని, అప్పటికే ఆలస్యం అయిపోయింది రాష్ట్రపతి అప్పటికే అస్తమించారు. వారి భార్య షాజహాన్ బేగమ్ చివరిక్షణంలో తమ భర్త వద్ద ఉండలేకపోయారు 57 ఏళ్ల వైవాహిక జీవితం అంతం అయిపోయింది.


పెళ్లి అయినపుడు ఆయనకి 15 ఏళ్లు; ఆమెకి 10 ఇద్దరూ అభం, శుభం ఎరుగనివారు...కాని వారి వివాహం మూడు తరాలవయిగా నిలిచింది. ఇద్దరూ జీవితంలోని లోతులనీ, శిఖరాలనీ కలిసి చూశారు తవభర్త భారతదేశ రాష్ట్రపతి అయినా, 'జమియా మిల్లియా' సంస్థ ప్రధానాచార్యుడుగా (షెయిక్ ఉల్ జమియా) రు. 75 జీతం తెచ్చుకుంటున్నా షాజహాన్ బేగమ్‌కి ఒకటే. ఆయన ఎప్పుడూ పాత జాకిర్ సాహెబే.

షాజహాన్ బేగమ్ బడికి వెళ్లలేదు. అసలు వారికి తీరిక ఏదీ! 1921 లో జాకిర్ సాహెబ్ జర్మనీకి వెళ్లినప్పుడు ఆమెకి ఇద్దరు పిల్లలు వారిద్దరూ అకాలంగానే మరణించారు వేటి శ్రీమతి సయిదా ఖాన్, శ్రీమతి సఫియా రెహమాన్‌లు వారికి డాక్టర్ సాహెబ్ స్వదేశానికి తిరిగివచ్చిన తర్వాతనే పుట్టారు

షాజహాన్‌బేగమ్ ఎప్పుడూ నవ్వు మొహంతోనే కనిపిస్తూ ఉంటారు. ఆమె కన్నీరు ఎటువంటివో ఇప్పుడే జనం చూడగలిగారు.

జాకిర్‌సాహెబ్ చాలా నిరాడంబర వ్యక్తి ఆయన ఆస్తి అంతగా వదిలివెళ్లలేదు ప్రభుత్వంవారు ఇవ్వపోయే పింఛను షాజహాన్ బేగమ్‌కి తోడ్పడగలదు తమ మరణానంతరం భర్త సమాధి పక్కనే తమకి సమాధి ఏర్పరచాలని ఆమె కోరారు

శిరుమల్ల వెంకటనారాయణ




ఆగండి!

సొమ్మును అతి సురక్షితంగా వెంటగొనిపోయే విధానం— స్టేట్ బ్యాంకు ప్రయాణికుల చెక్కులు

ఇంకా మీరు వాటిని వేగంగా రొఖముగా మార్చుకోవచ్చు. బ్యాంకింగ్ వేళ కాని సమయంలో సహితం. అవి సురక్షితం. మరెవ్వరూ వాటిని రొఖముగా మార్చజాలరు, అవి పోయినా, చించబడినా, లేక దొంగిలించినా—మీ సొమ్ము మీకు తిరిగి లభించుతుంది అవి కమీషను లేకుండా ఇవ్వబడతాయి అవి రూ 50/- మరియు రూ 100/- విలువల్లో లభిస్తాయి
ఇంకోమాటు మీరు ప్రయాణం చేయునప్పుడు—స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులను చేకొని ప్రయాణం చేయండి.

స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కులు
—సొమ్మును అతి సురక్షితంగా వెంటగొనిపోయే విధానం.



స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం



'అప్పుడే వచ్చేశావేరా స్కూలునుంచి?'

పుస్తకాలు బల్లమీద పెట్టి, అంతలోనే వెనక్కి తిరిగి వరుగుమీద వెళ్లబోతున్న పద్నాలుగేళ్ల సూర్యం, వొక్కక్షణం ఆగినట్లు ఆగి వెనక్కి తిరిగి తండ్రివైపు చూశాడు.

'[illegible] నాన్నా!' అని చెప్పుతూనే ముందుకు నడిచాడు.

'ఎందుకు?'

[illegible] గ్రౌండ్‌లోనే వుంది.

సూర్యం గాలికన్నా వేగంగా పరుగెత్తి వాకిట్లోకి వెళ్లిపోయాడు.

* * *

నగరం నిద్రపోతోంది. నిద్రపోయే నగరాన్ని, వళ్లంతా కళ్లు చేసుకొని కాపలా కాస్తున్నాయి బజార్లోని విద్యుద్దీపాలు.

హాస్పిటల్ అంతా చీకటిగా వుంది. ఒకరు యిద్దరు తప్ప రోగులంతా మేల్కొనే వున్నారు—కళ్లు మూసుకొని. బాధ భరించలేని జీవులు 'అమ్మా' అంటూ మెల్లగా మూలుగుతున్నారు. ఆ మూలుగులకు అలవాటుపడ్డ నర్సు కుర్చీలో కూర్చొని కునికిపాట్లు పడుతోంది.

మాధవయ్య పడుకొన్నాడన్న మాటే కాని కన్నుమాత్రం మూయలేదు. అవతల పక్కమీది రోగుల మూలుగులు అతనికి వినిపిస్తూనే వున్నాయి. ఎవరో నిద్రపట్టిన అదృష్టశాలి గురక కూడా లయబద్ధంగా వినిపిస్తోంది. మాధవయ్య మనసు మాత్రం ఎక్కడో వుంది. ఎక్కడో... ఎక్కడో...

హాస్పిటల్ కాంపౌండులోని రెండు కుక్కలు, రోగులు సహించక అవతల పారేసిన రొట్టెముక్క కోసం భయంకరంగా అరుస్తూ కాట్లాడుకొంటున్నాయి. దూరంగా రైలుమోత—రోడ్డుమీద లారీల రొద.

మాధవయ్య పక్కమీద నుంచి లేచాడు. మంచంపైని అచేతనంగా కళ్లు మూసుకొని పడుకొని వున్న కొడుకు వైపు చూశాడు. ఎదురుగా వున్న కిటికీలోనుంచి ఆకాశం కన్పించింది. ఆకాశాన్ని నల్లని మబ్బులు ఆక్రమించి వున్నాయి. వాటి వెనుక కన్పించీ కన్పించనట్టు మిణుకు మిణుకు మంటూ వుంది వో నక్షత్రం.

నర్సు దగ్గరకు నడిచాడు మాధవయ్య. అతని అడుగుల చప్పుడుకే కళ్లు తెరిచిన నర్సు 'ఏమయింది?' అని ఆత్రంగా ప్రశ్నించింది.

'టైం ఎంతయింది?'

నర్సు నిరాశగా నిట్టూర్చింది. ఆ తర్వాత చిరాగ్గా అతన్ని చూసింది.

'మీరిలా మాటిమాటికి టైంచూస్తే లాభం లేదండి... ఓపిక పట్టాలి... వెళ్లి పడుకోండి... రెండుంబావు దాటింది.'

కళ్లు మూసుకొని వెనక్కు వాలిందామె.

'రెండుంబావు... రెండుంపావేనా ఇంకా?' అని గొణుక్కుంటూ, మాధవయ్య కొడుకు మంచం దగ్గరికి నడిచాడు మళ్లీ.

ఆవేళ పొద్దున్న పదకొండుగంటలకు అందంగా, కాంతివంతంగా, వుత్సాహంగా వున్న కొడుకు మొహం, పాలిపోయి, అందవిహీనంగా, వాడిపోయి కన్పిస్తున్నదిప్పుడు. ముక్కుకు పెట్టిన ఆక్సిజన్ గొట్టంలోనుంచి నీటి బుడగలు వస్తున్నాయి నోటికొనలనుంచి వస్తున్న నురుగు

మెల్లగా బుగ్గలమీదికి జారుతోంది.

మాధవయ్యకాదృశ్యం భయంకరంగా కన్పించింది. భరించలేకపోయాడు. వెళ్ళి మూతి, ముక్కులను ఉత్తరీయంలో సున్నితంగా, మృదువుగా తుడిచాడు. బుగ్గను మృదువుగా తాకేడు. అటూ యిటూ చూచి మెల్లగా ముద్దు పెట్టుకొన్నాడు.

కన్నీళ్లు, వెక్కిళ్లు కలిసి వచ్చాయి. బాధ భరించలేకపోయాడు. కిటికీదగ్గరున్న కుర్చీలో కూలబడి, కిటికీగోడకు తల ఆనించి కుమిలికుమిలి ఏడవసాగేడు.

* * *

మాధవయ్య మామూలు మనిషి. చెప్పుకోటానికి గత చరిత్ర అంటూ ఏమీలేనివాడు. అందుకే అతనికి రేపటినిగురించిన ఆలోచన తప్ప నిన్నటిని గురించిన ఆలోచన ఎప్పుడూ లేకపోయింది.

చిన్నప్పటినుంచి బాధలను బాగా రుచి చూచాడు. ఇప్పుడు వాటికి అలవాటు పడ్డాడు.

వృత్తిచేత గుమాస్తా. ఊరంటూ చెప్పుకోటానికొకటివున్నా అది వొదిలి ఎన్నాళ్లయిందో? ఉద్యోగ ధర్మంలో పైవాళ్లు ఎక్కడికి వెళ్లమంటే అక్కడికి వెళ్లేడు. ఏవూరుమీదా మమకారాన్ని పెంచుకోలేదు. అందుకే బదిలీవస్తే తప్పించుకొనే ప్రయత్నం ఏనాడూ చేసి ఎరుగడు.

చివరికిప్పుడీ పట్నానికి పొమ్మన్నారు. వచ్చి రెండువత్సరాలు దాటింది.

రోజూ పేపరు చదివే అలవాటున్నా, ఏన్నడూ రాజకీయాలనుగురించి చర్చించి ఎరుగడు. సాంస్కృతిక విషయాలపట్ల అభిలాషవున్నా, అవకాశాల్లేనని తెల్సుకొని, వాటి జోలికే పోయేవాడు కాడు

ఈలాంటి మాధవయ్యకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు ఆడ, వొక మగ. మగపిల్లవాడు పెద్దవాడు.

ఆర్థిక, ఆరోగ్యపరిస్థితుల దృష్ట్యానైతేనేమి, ప్రచారప్రభావానికి లొంగబడి అయితేనేమి, భార్యకు మూడో కాన్పు అయ్యాక, మాధవయ్య 'వసక్టమీ' ఆపరేషన్ చేయించుకొన్నాడు.

సరిగ్గా ఆపరేషన్ చేయించుకొన్న అయిదోనాడు, ఆఖరుపిల్ల కారణం లేకుండా కళ్ళు మూసింది.

కూతురుపోయాక వున్న యిద్దరిపైన మమకారం మరింత జాస్తయింది. అవును మరి! కావాలన్నా యిక పిల్లలు పుట్టరు. ఉన్న ఆ యిద్దరికీ ఏమన్నా అయితే? అందుకే, తాము తిన్నా తినకపోయినా ఆ పిల్లలకేం లోటు లేకుండా చూచేవారు, మాధవయ్య, ఆయన భార్య.

పెద్దవాడు సూర్యానికి పద్నాలుగేళ్ళు. హైస్కూల్లో చదువుతున్నాడు. చదువులో చురుకైనవాడు మిగతా విషయాలు అట్టే పట్టించుకొనే స్వభావం లేనివాడు.

తన ప్రశ్నకు సమాధానంకూడా యిచ్చే వ్యవధిలేనంత వుత్సాహంగా ఎక్కడికి వెళ్లివుంటాడు సూర్యం?...ఆలోచించసాగేడు మాధవయ్య

ఊళ్లో నాలుగైదు రోజులుగా కాలేజీ విద్యార్థులు సమ్మె చేస్తున్నారని మాధవయ్యకు తెల్సు. కాగా సంవత్సరానికొక్కసారైనా సమ్మె చేయటం యీ కాలేజీ విద్యార్థుల విద్యార్జనలో భాగం అయిపోయిందా—అని కూడా అప్పుడప్పుడూ అనుకొనేవాడతను!

విద్యార్థులు తమకు సంబంధించిన సమస్యలను తీర్చుకోటానికి సమ్మెచేస్తే మాధవయ్య హర్షించగలడు. కానీ తమకు లక్ష్యంలేని వ్యవహారాలక్కూడా విద్యార్థులు సమ్మెను, ఆందోళనను, ఆయుధంగా వుపయోగించటం చూచి మాధవయ్య మనసులోనే విచారించేవాడు.

కాగా ఆందోళనంటే బస్సులు, రైళ్లు, తగలబెట్టటమా? ప్రజాజీవితాన్ని స్తంభింప చేయటమా? రాళ్లు రువ్వి బజార్లోని షాపులను నాశనం చేయటమా? కాదు. కాని దురదృష్టవశాత్తు అదే పద్ధతిన నడుస్తున్నాయి విద్యార్థుల ఆందోళనలు. కాగా యిలాటి పనులు చేస్తేనేకాని పైవాళ్లు, కోర్కెలను తీర్చకపోవటం యీ పద్ధతులకు మరింత బలాన్నిస్తోంది... అందుకు మాధవయ్య మనసులోనే విచారించేవాడు! అతనంతకన్నా ఏం చేయలేని మనిషి మరి!

ఊళ్లో యిప్పుడు జరుగుతున్న సమ్మె, ఆందోళనకూడా యిలాంటిదే. సమస్య, విద్యార్థులకుమాత్రమే సంబంధించినది కాదు. ముఖ్యంగా పెద్దలకి, ప్రజలందరికీ సంబంధించినది.

ఎవరో విద్యార్థి, ఎక్కడో నిరాహార దీక్ష ప్రారంభించాడు. దాంతో ఆందోళనకు బలం వచ్చింది. బలం పుంజుకొనేసరికి రెండువర్గాల వారయ్యారు విద్యార్థి నాయకులు.

వాకిట్లో ఏవో నినాదాలు విన్పించి మాధవయ్య ఆలోచనకు అంతరాయం కలిగింది.

కొందరు విద్యార్థులు నినాదాలు చేసుకొంటూ వెళ్తున్నారు. వారి వెనుక సాయుధ పోలీసులు.

మాధవయ్య గుండెల్లో ఏదో భయం వొక్కక్షణం మెదిలింది. తాను పిలుస్తున్నా వినిపించుకోకుండా సూర్యం వెళ్లిందీ ఆందోళనలో పాల్గొనటానిక్కాదు కదా?

అనుకోకుండానే ఆయనకళ్లు కొడుకు కోసం గుంపునంతా వెతికాయి. క్రమంగా నినాదాలు దూరమయ్యాయి. వెతికి వెతికి అలసిపోయిన కళ్లు ఆకాశంలోకి చూచాయి నిరాశగా. కాళ్లు భారంగా లోపలికి నడిచాయి.

కొడుకు యిలాంటి వాటి జోలికి వెళ్లడని మాధవయ్యకు తెల్సు. వెళ్లవద్దని తను ఎన్నోసార్లు చెప్పేడు

అయినా ఏమో?

తాను ఎంతమంది పిల్లల్ని చూడలేదు— అర్థంపర్థంలేని కేక లేసుకొంటూ పోతుండగా. ఆందోళన పేరిట బస్సుల్లో ఎక్కి అల్లరిచిల్లరి పనులు చేసిన పిల్లల్నెంతమందిని తను చూడలేదు?

లేకపోతే యిన్నిరోజులుగా కాలేజీ విద్యార్థులకే పరిమితమైన సమ్మె హైస్కూలుకెలా పాకింది?

బజార్లో వెళ్తున్న బస్సులోనుంచి నినాదాలు వొక్కసారి, అలలాగా పొంగి వచ్చినట్లు బిగ్గరగా విన్పించి, అంతలోనే బస్సుతోపాటే దూరమయ్యాయి.

'ఏమిటీ నినాదాలు? ఎందుకుదే? ఎందుకీ గలాటా?' మళ్లీ మళ్లీ ఆ ప్రశ్న మనసులో.

నినాదాలు ప్రాంతీయ ద్వేషాలను రెచ్చ కొట్టేవి. చేతలూ అంతే.

ఒకే తల్లి, బిడ్డలమధ్య వైరం. అన్నదమ్ముల గుండెల్లో హాలాహలం ఎందుకు? ఎందుకు?...అన్ని ప్రశ్నలే. సమాధానాలు దొరకని ప్రశ్నలు.

'సూర్యం యింకా రాలేదండి. ఎక్కడి

ఎందుకు?

కెళ్ళేడో ఏమో ? ఊళ్ళో గొడవలుగా వున్నాయట వొక్కసారి అలా వెళ్ళి చూచి రండి—' భార్య అభ్యర్థన యిది ఎన్నో మారో ?

కాని ఎక్కడికని వెళ్ళి చూడగలడు తాను ? నగరం మహానగరం. ఆ నగరంలో ఎక్కడికెళ్ళేడో ?

అయినా మాధవయ్యకు కాలు యింట్లో నిలవటం లేదు ఆతృత ఆశపెట్టింది లేచి వాకిట్లోకి నడిచేడు

విజయవాడలో ఎండకాలంలా వూరు వుడికి పోతోంది ఏ బస్సులో చూచినా విద్యార్థులే ఏ వీధిన పట్టినా నినాదాలే

ఎదురుగా సూర్యం యీడువాళ్ళే కొందరు పిల్లలు. తీరా దగ్గరి కెళ్ళి చూస్తే నిరాశ సూర్యం అక్కడా లేడు.

'బాబూ మీరేం చదువుతున్నారు?'

'నైన్త్'

'ఇవాళ బడికి పోలేదేం మరి?'

'సమ్మె చేస్తున్నాంగా—'

'ఎందుకు సమ్మె?'

'ఏమో మాకేం తెల్సు? కాలేజీవాళ్ళ చేయమన్నారుగా !'

వాళ్ళ అమాయకత్వానికి జాలివేసింది. ఏమీ తెలియని పిల్లలు నిర్మలత్వం తప్ప మంచితనం తప్ప, చెడును క్రూరాన్ని వూహించనైనా లేని పసికందులు ! ... అనుకరించటం పిల్లల కలవాటు పిల్లల్లోని ఆ సహజ బలహీనతను యిలా చెడుమార్గానికి వుపయోగించటం న్యాయమా ? యివాళ్టి యీ పిల్లలకి యిలాటి ద్వేషభావాలు, దుర్మార్గ వర్తనను నేర్పితే, రేపు వీరు పౌరులవుతే దేశం ఎలాగుంటుంది ? అసలా పిల్లల జీవితాలేంకాను ?

సాయంకాలమయింది చూడాల్సిన చోట్లల్లా చూచాడు తిరిగి తిరిగి కాళ్ళు నొప్పివేసేయి.

'యీ పాటికి వాడు యింటికెళ్ళే వుంటాడు' అనుకొంటూ వెనక్కి మళ్ళేడు కాలేజీ దగ్గరి కొచ్చేసరికి కాళ్ళు ఆగిపోయాయి

ఆ ప్రాంతమంతా పోలీసుల మయం అటువైపు విద్యార్థులు అల్లంతదూరంలో యిటువైపు పోలీసులు బారులుకట్టి నిల్చున్నారు

'ముందుకెళ్ళకండి వెనక్కి వెళ్ళండి.'

'ఏమయింది బాబూ ?'

పోలీసతను మాధవయ్యవైపు వింతగా చూచాడు

'ఏమయిందా? మా శ్రాద్ధమయింది.' చిరాగ్గా అన్నాడా పోలీసతను — 'ఈ పోలీసు వుద్యోగం పగవాడిక్కూడా వద్దండి బాబూ రాళ్ళు రువ్వినా పిల్లల్నేమన కూడదు మంచిగా చెప్తే వినరు లాఠీ ఛార్జి చేస్తే నేరం. ఇక కాల్పులు జరిగాయా—మా ప్రాణాలకు వుచ్చె'

మాధవయ్యకు అతను చెప్పినదాంట్లో అబద్ధమేం కనపడలేదు ఎల్లరిమూకను అదుపులో పెట్టలేపోయినా వారినే అంటారు, దండించి అదుపులో పెట్టినా వాళ్ళనే అంటారు

'దయచేసి యింక వెళ్ళండి సార్. యిక్కడ కాల్పులు జరిగేయి యిప్పుడిదంతా ప్రొహిబిటెడ్ ఏరియా—'

'కాల్పులు జరిగాయా !'

'ముగ్గురు కుర్రాళ్ళకి దెబ్బలు కూడా తగిలేయి హాస్పిటల్‌కి తీసికెళ్ళేరు'

మాధవయ్య హాస్పిటల్‌కి వెళ్ళేసరికి దెబ్బలు తగిలిన కుర్రాళ్ళకి చికిత్స చేస్తున్నారు

దెబ్బలు తగిలింది ముగ్గురికి అందులో వొకతనికి చాలా సీరియస్ మిగతా యిద్దరి ప్రాణానికి ప్రమాదం లేదు

ఆ ముగ్గురులో తన కొడుకు వుండ కూడదని మాధవయ్య భగవంతుణ్ణి ప్రార్థించాడు

అయినా యింతమంది విద్యార్థుల్లో తన సూర్యానికే ఆ దెబ్బ తగలాలని ఎక్కడుంది? అసలు సూర్యం అక్కడికెందుకొచ్చి వుంటాడు ?

పక్కనున్న పెద్దమనిషి ట్రాన్‌సిస్టర్‌లో ప్రాంతీయ వార్తలు వినవస్తున్నాయి—

'ఆ మధ్యాహ్నం విద్యార్థులంతా బస్సుల మీద కాలేజికి చేరుకొన్నారు వాకిట్లో వున్న పోలీసులమీద రాళ్ళు రువ్వసాగేరు. అక్కడినుంచి పెద్ద వూరేగింపు సాగించాలని వాళ్ళ ప్రయత్నం దాన్ని పోలీసులు కొనసాగించక పోయేసరికి రాళ్ళను వర్షంలా కురిపించారు చాలామంది పోలీసులకు దెబ్బలు తగిలాయి. గుంపును చెదరగొట్ట

టానికి భాష్పవాయువు నుపయోగించారు. రెచ్చిపోయిన విద్యార్థులు పోలీస్‌వ్యాన్‌కు నిప్పుపెట్ట ప్రయత్నించగా, పోలీసులు కాల్పులు సాగించారు యిద్దరు స్కూలు విద్యార్థులకు, వొక కాలేజ విద్యార్థికి గాయాలు తగిలేయి. అందులో వొక విద్యార్థి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

తోపుడుబండిలో వో కుర్రాడిని వరండా లోకి తీసుకొచ్చారు గుండె చిక్కబట్టుకొని మాధవయ్య ఆ కుర్రాడివైపు చూచాడు. సూర్యం యీడువాడే. కానీ సూర్యం కాదు.

రెండో కుర్రాడు ఊహూం... అతనూ కాదు అమ్మయ్య!

మూడోవాడు. కాదను కొంటూనే చూచాడు. చూచి అదిరిపోయాడు! వాడు సూర్యం.. తన సూర్యం...

'సూర్యం '

మాధవయ్య బాధకు హాస్పిటల్ గోడలు కన్నీళ్లు కార్చెయి!

* * *

'మిస్టర్'

డ్యూటీ మారనున్నంది కొత్త నర్సు నలగని తెల్లనిబట్టలతో ఎదురుగా నిల్చొని వుంది

'ఏమిటాలోచిస్తున్నారు?'

'టైం ఎంతయింది?'

'కన్పించటం లేదూ? తెల్లగా తెల్లా వారింది.'

మాధవయ్య మామూలు స్థితికి వచ్చి కిటికీలోకుండా మళ్ళీ చూచాడు చీకటి పొరలు తొలగిపోతున్నాయి. వెలుతురు విప్పారుతోంది.

'నా సూర్యానికేం ఫరవాలేదుకదూనర్స్?'

నర్సు నవ్వింది — ఫర్వాలేదన్న హామీ యిస్తున్నట్లు

'డోన్ట్ వర్రీ—వెళ్ళి మొహం కడుక్కొని కాఫీ తాగి రండి రాత్రంతా మేలుకొనే వున్నట్లున్నారు—'

నర్సు ఛార్టు చూడటంలో నిమగ్నమయింది పనిమనిషి చీపురు పట్టుకొని వూడవటానికొచ్చింది.

సూర్యంలో మార్పేమీ లేదు. అలాగే అచేతనంగా వున్నాడు.

మాధవయ్య పంపుదగ్గర మొహం కడుక్కొన్నాడు.

కాఫీకని హోటల్లోకి వెళ్తే బల్లమీద పేపరు—'కాల్పుల్లో దెబ్బలు తగిన సూర్యం పరిస్థితి ప్రమాదం—'

ఇక చదవలేకపోయాడు మాధవయ్య

డాక్టర్లు నలభై ఎనిమిది గంటలు దాటితేనే కాని ఎటూ చెప్పలేమన్నారు. ఇప్పటికింకా అందులో సగం కాలం దాటలేదు. ఎలా వుందో సూర్యానికి?'

'వెళ్తున్నారేం సార్? ఏం కావాలి?'

మాధవయ్య హాస్పిటల్ కొచ్చేసరికి సూర్యం మంచం చుట్టూ చాలామంది జనం మూగివున్నారు కొందరు విద్యార్థులు—మరికొందరు పత్రికా విలేఖరులు, ఫోటోగ్రాఫర్లు ..

సూర్యం ఫోటోలు వెంటవెంట వెళ్తున్నాయి కెమెరాలోకి

ఎన్నోసార్లు సూర్యం అడిగినా తను వొక్కసారైనా వాడి ఫోటో తీయించి ఎరుగడు ఎన్నడో కుటుంబం అంతా కల్సి తీయించుకున్న వొక్క ఫోటోనే. అయితే యివాళ? వాడు అడక్కుండానే పోటీలు పడి ఫోటోలు తీస్తున్నారు—ఎందుకు?

'అదిగో వారే అతని తండ్రి-' నర్సు చెప్పింది.

అంతా మాధవయ్య చుట్టూ చేరేరు

విద్యార్థి నాయకులు సూర్యం ధైర్య సాహసాలను త్యాగాన్ని పొగుడుతున్నారు—మధ్య మధ్య మాధవయ్యను వోదారుస్తున్నారు—ఏవేవో ఆశలను వ్యక్తం చేస్తున్నారు

పత్రికా విలేఖరుల ప్రశ్నలు ఆయనకు ఉపయోగపడని ప్రశ్నలు ... మనసులోని దుఃఖాన్ని వెలికితెచ్చే ప్రశ్నలు .. పత్రికలు అమ్ముడుపోవటానికి వుపకరించే ప్రశ్నలు...

తప్పనిసరి అయి ఏవేవో సమాధానాలిస్తున్నా, మాధవయ్య ఆలోచన, ఎక్కడో ...ఎక్కడో వుంది!


ఎందుకు? ఇదంతా ఎందుకు? ఎవరిని మోసం చేయటానికి?

సూర్యం వాళ్ళంటున్నట్లు హక్కుల కోసం ధైర్యంగా పోరాడేడా? లేక ఎవరో స్వార్థంతో చేస్తున్న, చేయిస్తున్న అరాచకానికి బలి అయ్యాడా?

నిజాని కలాంటివాళ్లు కడుపులో చల్ల కదలకుండానే వున్నారు ఏమి తెలియని తన కొడుకు—తన కొడుకులాంటి ఎందరో ఎంతో నష్టపోతున్నారు ఈ రహస్యాన్ని దాచిపెట్టి ఎందుకీ మోసం? ఎందుకు?

ఇవాళ యిన్నిమాటలు చెప్పేవారు — యింతగా వాడిని పొగిడేవారు — రేపు వాడి కేమైనా అవుతే ఏం చేయగలరు? వాడికి ప్రాణాన్ని పోయగలరా? తన కొడుకును

(4 వ పేజీ చూడండి)



ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

గుప్త శ్రీ, బేగంపేట

మీరు కలం స్నేహితాన్ని కొనసాగిస్తున్నారా ?

ఎవరితో?!

నాలాంటి చిల్లర రచయితలను నామాంతర శ్రీమంతులని ప్రస్తుతించారో ప్రముఖ రచయిత .

ఇంకానయం, నేనైతే యీనాటి చాలామందిని 'నామాంతర' శ్రీమతులనేదాన్ని!

కె ఆర్ కె, వైజాగ్

మీకు మాతృభాషకాక ఎన్ని భాషలలో ప్రవేశం ఉంది ?

మాతృభాషే ఇంకా పూర్తిగా వంటపట్టలేదు. పరాయి భాషల సంగతి దేవుడెరుగు!

పెళ్ళి చేసుకోవాలంటే భయంగా ఉంది.

మీ ఇంటిపక్క ఎవరున్నారేమిటి?

సంసారి సుఖి సన్యాసి దుఃఖి—సంసారి దుఃఖి సన్యాసి సుఖి. ఈ రెండింటిలో ఏది నిజం.

సంసారి సుఖి ఆధునిక సన్యాసి సుఖీ

రాజశేఖర్, రామచంద్రపురం

రిజిస్టరు మేరేజి ఎలా చేసుకొనెదరు ? వివరాలు తెలుపండి

పెళ్ళిచేసుకోదల్చిన డేటుకి మూడు నెలల ముందుగానే రిజిస్ట్రార్ ఆఫ్ బర్త్, డెత్స్ అండ్ మారేజెస్‌కి అప్లికేషను దాఖలు చేసుకోవాలి ఎవరూ (తొలిభార్య?) అభ్యంతరాలు తెలుపకపోతే ఆ మూడు నెలలలోగా పెళ్లిచేసుకోవచ్చు — రిజిస్ట్రారు ముందు సాక్షులతో సహా సంతకాలు పెట్టి

సి. ఎస్, సికింద్రాబాదు

.. ఒక పన్ను బాగా పైకి వచ్చింది. అంచేత నవ్వాలన్నా, మాట్లాడాలన్నా సిగ్గుగా ఉంది. ఏం చెయ్యను ?

ప్రముఖ దంతవైద్యునెవరినైనా సంప్రదించండి ఈ రోజుల్లో పలువరుస సాపు అవడానికి క్లిప్పు పెడుతారు ......

కె వి, కావలి

చిన్నడౌట్. మీకు వ్రాసే ఉత్తరాలు మీరే చదువుతారా ? మరెవరైనా సెక్రటరీ కూడా చదువుతారా.

నేనే చదువుతాను మీరు అడిగిన మడమనెప్పి, మోకాలు నెప్పికి హోమియో వాడి చూశారా? చూడమనండి ఫలితం లభించవచ్చు

పి ఎల్, బందరు

పత్రికకు వంటలు, పిండివంటలు పంపాలంటే ఎలాగండీ ?

వనితాలోకం, ఆంధ్రసచిత్రవారపత్రిక అనిపత్రిక చిరునామాకి పంపండి

యస్ హెచ్. ఆర్, గుంటూరు

... మొదటిభార్య అతగాణ్ణి కోర్టుకు లాగింది కోర్టులో తనకు పెండ్లి కాలేదని ప్రమాణం చేసిందా రెండో ఆమె. కేసు కొట్టివేశారు.

లాయరుగారేం చేస్తున్నారు? ఎడల్ట్రీ కేసు పడేస్తే సరిపోయేది కదా అయినా ఓసారింత నీచానికి ఒడికట్టిన భర్తతో పౌరుషం కల ఏ ఆడది బ్రతక్కలదు — బ్రతుకుతెరువు లేకపోతే తప్పించి!

వారెంట్ ఆఫీసర్ నిరంజన్, 56 ఆర్మీ పోస్టాఫీసు

అక్కయ్య చాలరోజులముందు మిమ్ము ఒక ప్రశ్న అడిగాను.

ఇంతవరకూ జవాబులేదు అవున్లెండి మిమ్మలను పొగిడేవారికి థాంక్స్ చెప్పడానికే మీకు తీరికలేదు. కనీసం దీనికైనా జవాబివ్వండి.

పొగిడేవాళ్లతో చిక్కేలేదు తమ్ముడూ, తిట్టేవాళ్ళేం చేస్తున్నదీ కనిపెట్టేసరికి తలప్రాణం తోక్కొస్తుంది అయినా ఈ ప్రశ్నకేం జవాబివ్వను?. మీ లేఖ మీద మోటో బాగుంది 'హియర్ ఆర్ దేర్ ఐ ఆమ్-యువర్స్!'

ఎ. వి. ఆర్, మెలుపాక

ప్రశ్నలడిగిన వారిపేర్లను మీ యిష్టం వచ్చినట్లు పిల్చేస్తున్నారు. లేకపోతే చెల్లి అనో తమ్ముడనో వరస కలిపేస్తున్నారు. అలా చేయకండి.

— ఏమిటట సంగతి. నీకా ఉద్దేశ్యం లేదా ఏవీఆర్?!

ఇ. బి కె, అక్కపల్లిగ్రామం

ఏమండీ ఇప్పటికి సుమారు 8 సార్లు ప్రశ్నలు పంపాను. ఒకదానికీ జవాబివ్వలేదు ...

దీనికేం జవాబివ్వను కృష్ణమూర్తిగారూ!

టి బి ఎస్, తుమ్మలపాలెం

మీరు ఒక్కపేజీకే సరిపోయేలా జవాబులిస్తారు ఇంకా ఎక్కువ ఇవ్వకూడదా ? లేక ఒక్కపేజీ కేటాయించారా ? ఏది ఏమైనా మీరిచ్చే జవాబులు చాలా బాగుంటున్నాయి. మీరు స్వీట్లలో డిగ్రీ తీసుకున్నామన్నారు ఏ స్వీట్లు ?

బాగున్నాయని ఎక్కువ తింటే వికారం పుట్టుకొస్తుంది సోదరీ, ఒక్కపేజీ చాలు. మద్రాసు స్వీట్లు.

కె ఎస్, జబల్‌పూరు

ఎల్లయ్య వస్తాడులే అని పుల్లయ్య వెంకయ్య వస్తాడులే అని సుబ్బయ్య తలొక రీతిగా అనుకుంటూ సహాయార్థికి మరింత అపకారం చేసినట్లు దేవుడు చేస్తాడంటారా ?

చేశాడని కథ సోదరీ,

కె ఎస్ ఆర్, బెక్కం

మీరు సకుటుంబంగా ఎవరింటికైనా వెడితే మాటల్లోపడి ఇంటికి పోడానికి మరిచిపోతారని, మీ శ్రీవారు మనస్సులోనే మీగురించి ఏవేవో అనుకుంటారని ఈమధ్య నేనోపత్రికలో చదివాను. మీరేమంటారు ?

ఇంకెవరు మా ఎమ్వీఎల్ రాసి ఉంటాడా సంగతి! ...... మొన్నిమధ్య నేనూ మాలతీ చందూర్ ఫోనులో మాట్లాడుకుంటూంటేనే శోషవచ్చి పడిపోయానన్నారు మావారు!! లోపల్లోపల ఏమేమో అనుకోవడం ఇంటావంటాలేదు......

వి. వి ఆర్, విజయనగరం

అనాదిగా స్త్రీలకు అన్యాయమే జరుగుతున్నదని, సంఘంలో సమానత్వంలేదని, దీనికంతటికి కారణం పురుషుడేనని తలంచి నేటి అభ్యుదయ రచయిత్రులు పురుషులను తమ రచనలలో దుయ్యబట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారు కదండీ లక్ష్మిగారూ.

అనాదీ, సంఘం, స్త్రీ ఇదంతా ఏమిటో గొడవగా ఉంది రమణశర్మగారూ, నాకు తెలిసినంతమటుకు తమ తమ నెలవుల వాతావరణం ఆయా రచయిత్రులు తమ రచనల్లో ప్రతిబింబిస్తున్నారేమో. లేకుంటే అంతా ఊహాగానమైనా కావచ్చు.

(ముగ్గురు మూర్ఖులు)

అభిమానం ఎన్నిరకాలు?

మహేష్



'ఇదివరకు నువ్వు ఒకసారి గాఢాభిమాన సంఘాల్ని గురించి ప్రగాఢాభిమాన సంఘాల్ని గురించి చెప్పావు కాని అభిమాన సంఘాలు అభిమాన సంఘాలుగానే ఉంటున్నాయి కాని, గాఢము కావు, ప్రగాఢము కావు. అభిమాన సంఘాలు ఆరాధనాసంఘాలుగా మారలేదని యెవరైనా అనవచ్చును. దానికి నీ సమాధానం ఏమిటి?' అని చూడామణిని ప్రశ్నించాడు చిదంబరం.

'అభిమాన సంఘాలు ఆరాధనా సంఘాలుగా మారలేదని యెవరైనా అంటే అభిమాన సంఘానికీ ఆరాధనా సంఘానికీగల భేదం యేమిటో చెప్పవలసిన బాధ్యత వారి మీదనే వుందికదా!' అని అంటూ చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'అభిమాన సంఘాలు అభిమాన సంఘాలుగానే ఉంటున్నాయి కాని గాఢము కావు, ప్రగాఢము కావు' అని అన్నప్పుడు అసలు అభిమానానికి, గాఢాభిమానానికి, అలాగే గాఢాభిమానానికి ప్రగాఢాభిమానానికి గల భేదం యేమిటో చెప్పాలికదా !

'ఉదాహరణకు ఎల్లయ్య అనే ఆసామీ ఉన్నాడనుకొందాం. ఎల్లయ్యకు సినిమా నటి అయిన కనకవల్లిమీద అభిమానం వుంది. అందుచేత—కనకవల్లి నటించిన ప్రతి సినిమాకు తప్పకుండా వెడతాడు. అంతేకాని అతను యే అభిమానసంఘంలోను సభ్యునిగా చేరలేదు.

'మరొక వ్యక్తి-పుల్లయ్య ఉన్నాడనుకొందాం. అతనికికూడా కనకవల్లిమీద అభిమానం వుంది. అతను కనకవల్లి అభిమాన సంఘంలో చేరాడు కనకవల్లి నటించిన సినిమా యేదయినా దెబ్బతింటే విచారిస్తాడు. కనకవల్లికి ప్రత్యర్థి అయిన అమృతవల్లి వాల్‌పోస్టర్ల మీద అతను పేడముద్దలనుకూడా విసురుతాడు.'

'ఈ ఉదాహరణలో చెప్పబడిన ఎల్లయ్యకూ కనకవల్లిమీద అభిమానం ఉంది. పుల్లయ్యకూ కనకవల్లిమీద అభిమానంఉంది. కాని పుల్లయ్య అభిమానం యెల్లయ్య అభిమానంకంటే చాలా తీవ్రమైనది. అందుచేత యెల్లయ్య మామూలుగా అభిమాని అని అనుకొంటే పుల్లయ్య ప్రగాఢాభిమాని అని కాని మూఢాభిమాని అని గాని చెప్పవలసి ఉంది'

'ప్రజల్లో యిటువంటి యెల్లయ్యలూ ఉన్నారు, పుల్లయ్యలూ ఉన్నారు. అటువంటప్పుడు అభిమాన సంఘాలు అభిమాన సంఘాలుగానే ఉన్నాయిగాని గాఢమూ కావు; ప్రగాఢమూ కావు అని అనడం వాస్తవానికి విరుద్ధం కాదా?' అని చూడామణి చిదంబరాన్ని తిరిగి ప్రశ్నించాడు

'సరే నువ్వు చెప్పింది బాగానే ఉంది కాని అభిమానానికి గాఢాభిమానానికి అలాగే ప్రగాఢాభిమానానికీ గల భేదాన్ని నిన్ను ఆక్షేపించినవారు చెప్పలేదనుకో. అయినా గాఢాభిమానాన్ని గురించి నువ్వే మొదట చెప్పావు కాబట్టి యీ అభిమానాల్లో గల భేదాన్ని నువ్వే చెప్పవచ్చును గదా!' అన్నాడు చిదంబరం.

'ఈసినిమా నటీనటుల అభిమానుల యొక్క అభిమానంయొక్క తీవ్రతను బట్టి వారి కార్యకలాపాలను అనుసరించి అభిమానాన్ని అయిదువిధాలుగా విభజించవచ్చును వాటి పేర్లు యివి 1 అభిమానం, 2 గాఢాభిమానం, 3 ప్రగాఢాభిమానం, 4. మూఢాభిమానం, 5 మహామూఢాభిమానం. వీటిలో మొదటి అభిమానాలకంటే తరువాత అభిమానాలు తీవ్రతరమైనవి. అయినా, పేర్లనుబట్టి అభిమానంయొక్క తీవ్రతను తెలుసుకోవచ్చును' అని చూడామణి సమాధానం యిచ్చాడు

'నువ్వుచేసిన అభిమానంయొక్క విభజన బాగానే ఉంది కాని అభిమానంయొక్క లక్షణాలు యేమిటి? గాఢాభిమానంయొక్క లక్షణాలు యేమిటి? మిగిలిన అభిమానాలయొక్క లక్షణాలు యేమిటి? వీటిని నువ్వు చెపితేనేకదా, యెవరి అభిమానం యెటువంటిదో మేము తెలుసుకోవచ్చును' అన్నాడు చంచలావు.

'అభిమానాన్ని యిదివరకు చెప్పి

వట్టుగా, అయిదు రకాలుగా విభజించి నప్పుడు, అభిమానుల కార్యకలాపాలనే కాకుండా, పూర్వపు కావ్యాల్లో చెప్పబడిన మన్మథావస్థలను కూడా ఆధారంగా తీసికొన్నాను' అంటూ చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు

'దృఙ్మనస్సంగ సంకల్పా
జాగరః కృశతాఽరతిః,
హ్రీత్యాగోన్మాద మూర్ఛాంతా
ఇత్యనంగ దశాదశ'

'అని మన్మథావస్థలు పది రకాలుగా చెప్పబడ్డాయి వాటి పేర్లు 1 దృక్, 2 మనస్సంగము, 3 సంకల్పము, 4 జాగరము, 5 కృశత్వము, 6 అరతి, 7 హ్రీత్యాగము, 8 ఉన్మాదము, 9 మూర్ఛ, 10 మరణము'

'ఈ మన్మథావస్థలు పది ఉన్నాయి కాబట్టి ఒక్కొక్క అభిమానానికి రెండేసి అవస్థలను లక్షణాలుగా తీసికొన్నాను'

'అభిమానాల్లో మొదటిది అభిమానం అంటే యిది మామూలు అభిమానమేనన్న మాట. దీనికి లక్షణాలు దృక్, మనస్సంగము'

'దృక్' అంటే చూసి సంతోషించడం దీనినే 'చక్షుఃప్రీతి' అనికూడా అంటారు'

'మనస్సంగము అంటే తాను చూసిన విషయంమీద మనస్సును లగ్నమొనర్చడం'

'ఉదాహరకు పుల్లయ్య కనకవల్లి నటించిన సినిమా చూసి సంతోషించాడు అంటే దృక్ అనే అవస్థను పొందాడు అంతమాత్రాన పుల్లయ్య కనకవల్లియొక్క అభిమాని కాలేడు.'

'రెండవ అవస్థ అయిన మనస్సంగాన్ని కూడా పొందాలి. అంటే పుల్లయ్య తాను సినిమాలో చూసిన కనకవల్లి మీద మనస్సును ఉంచి మళ్లీ ఆమె నటించిన సినిమా వస్తే, తప్పకుండా వెళ్లాలి. అప్పుడే పుల్లయ్య కనకవల్లియొక్క అభిమాని కాగలడు. ఇది సాధారణమైన అభిమానం'

'రెండవది గాఢాభిమానం. దీనికి లక్షణాలు సంకల్పము, జాగరము'

'సంకల్పం అంటే ఒక పనిని చేయాలని కోరిక కలగడం.'

'జాగరం అంటే నిద్రపట్టక పోవడం.'

'పుల్లయ్యకు కనకవల్లిమీద అభిమానం కలిగింది ప్రారంభంలో పలచ పలచగా ఉన్న అభిమానం క్రమంగా గట్టిబడింది, వెంటనే తనకు కనకవల్లిమీద కలిగిన అభిమానాన్ని యితరులకు తెలియజేయాలనే కోరిక పుల్లయ్యకు కలిగింది ఇదే సంకల్పం'

'తరువాత కనకవల్లిమీద పుల్లయ్యకు కలిగిన అభిమానాగ్ని అతని హృదయంలో ప్రజ్వరిల్లు తూంటుంది అందుచేత అతనికి రాత్రులు నిద్రపట్టదు. ఇదే జాగరం అంటే పుల్లయ్య యిప్పుడు కనకవల్లి యొక్క గాఢాభిమాని అయ్యాడన్నమాట'

'ఈ స్థితిలోనే పుల్లయ్య కనకవల్లి అభిమాన సంఘాన్ని స్థాపిస్తాడు లేదా యిదివరకు యెవరైనా అటువంటి అభిమాన సంఘాన్ని స్థాపిస్తే పుల్లయ్య అందులో సభ్యునిగా చేరతాడు' అని చూడామణి గాఢాభిమానాన్ని వివరించాడు

'నువ్వు చెప్పినదానిలో ఒక తేడా ఉన్నది. పుల్లయ్య గాఢాభిమాని అయిన తరువాత అభిమాన సంఘాల్లో చేరతాడు అని చెప్పావు పుల్లయ్య గాఢాభిమాని అయితే గాఢాభిమాన సంఘాల్లోనే చేరాలి కాని అభిమాన సంఘాల్లో చేరతాడా ?' అని చూడామణిని ప్రశ్నించాడు చిదంబరం

ఇలాంటి విషయాల్లో పేర్లనుగురించి అంతగా పట్టించుకోకూడదు ఏదో ఒక

ముగ్గురు మూర్ఖులు

విషయంలో ఆందోళన జరుగుతున్నదనుకో అక్కడ ప్రదర్శనలు జరుగుతాయి. ప్రదర్శకులు 'శాంతియుతంగా' ప్రదర్శనలు చేస్తూనే ప్రభుత్వపు బస్సులను తగల బెడుతుంటారు, పోలీసులమీద రాళ్లను విసురుతుంటారు ముందుగా వేసికొన్న ప్లానుప్రకారం ప్రదర్శకులు విధ్వంస కాండను జరుపుతారు అయినా, తమ ప్రదర్శనలు పూర్తిగా 'శాంతియుతంగా' జరుపుతుండగా పోలీసులు తమను రెచ్చ గొట్టారని ప్రదర్శకులు ప్రకటించరా ? అందుచేత యిటువంటి విషయాల్లో ప్రజల కార్య కలాపాలనే గమనించాలి గాని పేర్లను, ప్రకటనలను గురించి ఆలోచించ నక్కరలేదు పేరు అభిమానసంఘమైనా దీని కార్యకలాపాలు గాఢంగాను ఉండవచ్చును, ప్రగాఢంగానూ ఉండ వచ్చును.' అన్నాడు చూడామణి

'అయితే, పరే తరువాత అభిమానం యేమిటి ?' అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు

'మూడవది ప్రగాఢాభిమానం. దీనికి లక్షణాలు కృశత్వము, అరతి'

'కృశత్వం అంటే కృశించిపోవడం'

'అరతి అంటే మిగిలిన విషయాల మీద యిష్టం లేకపోవడం, కోపం కలుగడం'

'కనకవల్లి నటించిన సినిమా పరాజయాన్ని పొందిందంటె పుల్లయ్య కృశించి పోతాడు. కనకవల్లి ఉత్తమతారగా యెన్నిక కాలేదంటే, పుల్లయ్యకు నీరసం వస్తుంది. ఇది కృశత్వము

'కనకవల్లికి ప్రత్యర్థి అమృతవల్లి. అమృతవల్లి నటించిన సినిమా నూరు రోజులు ఆడిందంటే పుల్లయ్యకు కోపం వస్తుంది. 'అమృతవల్లి బాగా నటిస్తుంది' అని యెవరైనా అంటే పుల్లయ్య వాళ్లతో దెబ్బలాడతాడు ఒక్కొక్కప్పుడు ఆ దెబ్బలాటలు రక్తపాతానికి కూడా దారి తీస్తుంటాయి కనకవల్లి గొప్పతనం తప్ప మిగిలిన విషయాలమీద పుల్లయ్యకు యెంతమాత్రం యిష్టం ఉండదు. ఇది అరతి— ఇప్పుడు పుల్లయ్య కనకవల్లి యొక్క ప్రగాఢాభిమాని అయ్యాడు'

'నాలుగవది మూఢాభిమానం దీనికి లక్షణాలు హ్రీ త్యాగము. ఉన్మాదము.

'హ్రీ త్యాగం అంటె తాను ఒకపనిని చేస్తే యితరులు యేమనుకొంటారో అనే భావాన్ని వదలిపెట్టడం దీనినే లజ్జాత్యాగమనికూడా అంటారు'

'ఉన్మాదం అంటే చేతనా చేతనముల యందు సమానంగా ప్రవర్తించడం' 'ఉన్మాదస్తుల్య వర్తిత్వం చేతనా చేతనేష్వసి' అని ప్రతాపరుద్రీయంలో చెప్ప బడింది'

'పుల్లయ్య తన యింట్లోవాళ్ల నిమిత్తం మందు కొనడానికి బజారుకు వెడుతున్నాడు. దారిలో ఒకయింటి గోడమీద కనకవల్లి వాల్‌పోస్టరు ఒకటి ఖాళీగా కన్పించింది వెంటనే పుల్లయ్య మందుమాట మరచిపోయి, పువ్వుల బజారువైపు బరుగెత్తాడు మందునిమిత్తం తాను తీసికొని వెడుతున్న రెండు రూపాయలతో పుల్లయ్య ఒక పువ్వులదండ, రెండు మేకులను కొన్నాడు వెంటనే తాను యిదివరకు చూసిన కనకవల్లి వాల్‌పోస్టరు వద్దకు తిరిగి పరుగెత్తికొని వచ్చాడు ఆ పక్క యింటివారిని అడిగి పుల్లయ్య నిచ్చెనను తెచ్చాడు. పుల్లయ్య నిచ్చెనయెక్కి వాల్‌పోస్టరులోఉన్న కనకవల్లి బొమ్మయొక్క మెడకు రెండువైపులా రెండు మేకులను కొట్టాడు. ఆ మేకులకు తాను తెచ్చిన పువ్వులదండను కట్టి సాక్షాత్తుగా కనకవల్లి మెడలోనే తాను పువ్వులదండను వేసినట్లుగా మురిసిపోయాడు అలనాడు నలదమయంతుల వివాహ సందర్భంలో దమయంతి మెడలో పువ్వుల దండను వేసిన నలునకు కూడా యిప్పుడు పుల్లయ్యకు కలిగినంత సంతోషం కలిగివుండదు. ఇది హ్రీ త్యాగం!

'తరువాత ఉన్మాదం. కనకవల్లికి ప్రత్యర్థి అయిన అమృతవల్లి నటించిన సినిమా ఒకటి విడుదల అయింది ఆ సందర్భంలో అమృతవల్లి బొమ్మ ఉన్న వాల్‌పోస్టర్లు ఊళ్లో గోడలనిండా అంటించబడ్డాయి పుల్లయ్య ఆ వాల్‌పోస్టర్లను చూశాడు. ఇదివరకు తనకు యెంతో ఘోరమైన అపకారాన్ని చేసిన

తృప్తిగా అమృతవల్లి పుల్లయ్యకు కన్పించింది వెంటనే ఆ చుట్టుప్రక్కల ఉన్న పేడను, బురదను అమృతవల్లి బొమ్మమీదకు విసురుతాడు. కృష్ణలీలలు సినిమాలో మీరొక దృశ్యాన్ని గుర్తుకు తెచ్చుకోవచ్చును కంసుడు తాను చంపబడేనాటికి ముందురాత్రి మామూలుగా తన శయనాగారంలో పడుకొంటాడు అప్పుడు అతనికి యెక్కడ చూసినా శ్రీకృష్ణుడే కన్పిస్తుంటాడు. అప్పుడు కంసుడు తనకు చేతికి దొరికిన గ్లాసులు వగైరా వస్తువులను శ్రీకృష్ణుని మీదకు విసిరి నానా భీభత్సం చేస్తాడు. ఇప్పుడు పుల్లయ్యకూడా అమృతవల్లియొక్క వాల్ పోస్టరును చూసి అలాగే ప్రవర్తిస్తాడు పుల్లయ్య యిప్పుడు కనకవల్లి యొక్క మూఢాభిమాని అయ్యాడు'

'అయిదవది మహా మూఢాభిమానం, దీనికి లక్షణాలు మూర్ఛ, మరణము'

'మూర్ఛ అంటే కన్నులు మొదలైన యింద్రియాలు పని చేయకపోవడం

'మరణం అంటే చనిపోవడం.'

'కనకవల్లికి యేదైనా ఆపద వచ్చిందంటే, పుల్లయ్య మూర్ఛపోతాడు'

'కనకవల్లి చనిపోయినదంటే పుల్లయ్య కూడా చనిపోతాడు ఇప్పుడు పుల్లయ్య కనకవల్లియొక్క మహామూఢాభిమాని అయ్యాడు.'

'మరణం విషయంలో కొంతమందికి ఒక సందేహం వచ్చింది' కనకవల్లికంటే ముందుగా పుల్లయ్య చనిపోతే, పుల్లయ్య తన మహామూఢాభిమానాన్ని రుజువు చేసికోవడం యెలాగ?' అని వాళ్ళు ప్రశ్నించారు.

'కనకవల్లికంటే పుల్లయ్య ముందుగా చనిపోతే, చనిపోయేముందుగా పుల్లయ్య తన ఆఖరు కోరికలను కనకవల్లికి సంబంధించినట్లుగా కోరుకోవాలి. ఉదాహరణకు మళ్ళీజన్మలో తాను కనకవల్లి కూర్చొనే కుర్చీయొక్క కుషనుగానో లేక కనకవల్లి పడుకొనే మంచానికి కోడుగానో పుట్టాలని పుల్లయ్య కోరుకోవాలి అప్పుడు కూడా పుల్లయ్య కనకవల్లియొక్క మహామూఢాభిమాని కాగలడు. ఇదే మహామూఢాభిమానం'

'మహా మూఢాభిమానులు యెంత ఉన్నారో, లేరో చెప్పలేము కాని మిగిలిన నాలుగు రకాల అభిమానులు ప్రజల్లో ఉన్నారు'

'ఫలానా నటుడుగాని, ఫలానా నటిగాని ఒక సినిమాలో నటించారంటే తప్పకుండా ఆ సినిమాకు వెళ్ళే ప్రజలు వేలసంఖ్యలో ఉన్నారు వారందరూ మామూలు అభిమానులు'

'దేశంలో యెన్నో అభిమాన సంఘాలు ఉన్నాయి వాటిలోని సభ్యులందరూ గాఢాభిమానులు

'అభిమాన నటీనటుల పేరుమీద దెబ్బలాటలుకూడా అప్పుడప్పుడు జరుగుతున్నట్లు పేపర్లలో చదువుతున్నాం. తమ అభిమాన నటీనటుల పేరుమీద దెబ్బలాడే వారందరూ ప్రగాఢాభిమానులు'

'తమ అభిమాన నటీనటుల వాల్ పోస్టర్లకు దండలు వేయడం, యితర నటీనటుల వాల్‌పోస్టర్లమీద పేడముద్దలు విసరడం కొంతమంది చేస్తున్నారని మనం వింటున్నాం. వారందరూ మూఢాభిమానులు'


'మహా మూఢాభిమానుల సంగతి మనకు తెలియదు'

'సినిమా నటీనటులమీద ప్రజలకు గల అభిమానం యొక్క స్థాయినిబట్టి అభిమానాన్ని యీ విధంగా నేను విభజించాను ప్రగాఢాభిమానుల చర్యలు మూఢాభిమానుల చర్యలు యిందులో చెప్పబడిన కార్యకలాపాలకే పరిమితమై ఉండనక్కరలేదు తమ అభిమానతారపేరున జండాలు యెగరవేయడం, ఊరేగింపులు జరపడంవంటి పనులను వారు చేయవచ్చును. వెర్రి వెయ్యి విధాలుకదా'

'ఇప్పుడు నేను చేసిన ఈ విభజన సరియైనదికాదు' అని యెవరైనా అనుకొంటే, యీ విభజనలో యెక్కడ పొరబాటు ఉందో సహేతుకంగా చెప్పాలి. తరువాత యీ అభిమానులయొక్క అభిమాన స్థాయినిబట్టి వారిని యెలాగ విభజించాలో చెప్పాలి అంతేకాని అభిమాన సంఘాలు అభిమాన సంఘాలుగానే ఉంటున్నాయిగాని గాఢమూకావు ప్రగాఢమూ కావు, అని ఒకమాట అంటే సరిపోతుందా?' అని చిదంబరాన్ని ప్రశ్నించాడు చూడామణి

'ఇది సరే కాని మన నటీనటులు మన ప్రేక్షకులకు గర్వకారణం' అని కొందరు అనవచ్చునుగదా! దానిమాట యేమిటి' అని ప్రశ్నించాడు చంద్రరావు

'ఆ విషయాన్ని గురించి మరొకసారి చెప్పుకోవచ్చును, ఇప్పటికే చాలా ఆలస్యం అయింది' అంటూ చూడామణి లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు



వారఫలం

30-5-1969 శుక్రవారం మొదలు
5-6-1969 గురువారం వరకు

మేషం వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు రావలసిన డబ్బు సమయానికి అందగలదు ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది

స్త్రీలకు— అధికవ్యయం జరుగుతుంది సంతోషకరమైన వార్తలను వింటారు

వృషభం ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులకు గురి కాగలరు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి ప్రయాణాలోచనలు చేస్తారు

మిధునం వ్యాపారంలో పోటీదారితో పోటీ పెరుగుతుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి బంధుమిత్రులను కల్సుకొంటారు వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

కర్కాటకం ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల ముస్ముందు కూడా ఉపయోగం ఉంటుంది వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. పోటీదారిలో గౌరవం లభిస్తుంది

స్త్రీలకు— అలంకార వస్తువులు కొంటారు నూతన విషయాలను తెల్సుకొంటారు

సింహం సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు వారంమధ్యలో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది వ్యాపారంలో శ్రమ కలుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది దైవ కార్యాలు నెరవేరుతాయి

కన్య వృత్తిలో అనుకూల వార్తలను వింటారు రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి

స్త్రీలకు—బంధువులకు సహాయం చేస్తారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి

తుల భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి సంతోషకరమైన వార్తలను వింటారు సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి పుణ్యకార్యాలు చేస్తారు

వృశ్చికం ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి మిత్రులకు సహాయం చేస్తారు

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

ధనుస్సు కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా ప్రయోజనం ఉండదు సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వారంమధ్యలో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది

స్త్రీలకు—అధిక వ్యయం జరుగుతుంది విలాస వస్తువులు కొంటారు

మకరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారంమధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం ఆఖరులో తిరిగి అనుకూలత లభిస్తుంది

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి నూతన విషయాలను తెల్సుకొంటారు

కుంభం అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు బంధుమిత్రులను కల్సుకొంటారు

మీనం వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి మిత్రులకు సహాయం చేస్తారు

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు

—మహేష్

దేవాలయాలెందుకు?

ధర్మపథం * బులుసు వేంకటరమణయ్య



ఏదయినా ఒక లక్ష్యం పెట్టుకుంటే దానిపైనమాత్రమే దృష్టిని ఉంచితే మనస్సును కదలకుండా ఉంచడానికి వీలు ఉంటుంది అందువల్లనే భగవంతుడు సర్వవ్యాపి అయినా, అతనిని — స్వరూప భావన లేకుండా, మనస్సును నిలిపి ధ్యానించడం కష్టం!

భగవద్భక్తి కలవారందరూ తమ యిండ్లలో—ప్రత్యేకంగా పూజామందిరం లేకపోయినా—ఒక గూడు అయినా ఏర్పాటు చేసుకుని, అందులో విగ్రహాలను ఉంచి పూజిస్తారు. పటాలకు పువ్వులు అలంకరించి, హారతు లిచ్చి ధ్యానిస్తారు అలా చేస్తున్నవారు దేవాలయాలకు వెళ్ళనక్కర లేదనీ, భక్తి లేని వారికి దేవాలయాలతో నిమిత్తం లేదనీ కొందరు తలచవచ్చును వారికి, దేవాలయాలవల్ల ప్రయోజనం యేమిటి? అనే సందేహం కలగవచ్చును

ఇళ్ళలో పూజ చేసుకునేవారు చాలా మంది ఉన్నారు వారు పూజ చేస్తూ ఉన్నప్పుడు మనస్సు పరిపరి విధాల పోవడం సహజం పిల్లల గోల, ఆయా పనులు చేసుకునేవారి సందడీ, సంభాషణలూ మనస్సును నిలకడగా ఉండనివ్వవు పూజ చేస్తూ చేస్తూ 'ఒక్క క్షణం గోలచెయ్యకుండా వుండండి, మీకు పుణ్యం వుంటుంది' అని పిల్లలను ఊరుకోబెట్టవలసి ఉంటుంది. 'పూజ అయేసరికి వంట సిద్ధంగా ఉండాలి ఆఫీసుకు వేగం వెళ్ళవలసి వుంది' అని ఆడవాళ్ళను హెచ్చరించవలసి వుంటుంది. ఇట్టి పరిస్థితులలో జరిగే పూజవల్ల ఎంత ప్రయోజనం వుంటుందో ఆలోచించ వలసినదే!

దేవాలయానికి పోయి దేవుని పూజ చూస్తూవుంటే ఇలాటి పరిస్థితులు సంభవించవు మనస్సు కలతపాటు లేకుండా వుంటుంది అందరూ కలిసి భగవన్నుతి చేస్తూ ఉంటే భక్తిభావం లేనివారికి కూడా భక్తి ఏర్పడుతుంది మనస్సుకు శాంతి కలగుతుంది


దేవాలయ నిర్మాణంవల్ల శిల్పకళ ఎంతో అభివృద్ధి పొందుతుంది. శిల్పులు తమ నేర్పును చూపడానికి అదే సముచితమైన స్థానం మొదట దేవాలయ శిల్పమే జనుల్ని ఆకర్షించి, గుడిలోపలికి పోవుటకు ఉత్సాహాన్ని కలిగిస్తుంది దేవాలయంపై శిల్పం లేకపోతే, శిల్పులకు జీవిక లభించడం కష్టం అవి లేకపోతే శిల్పం నశించే స్థితికి వస్తుంది

పూజారులూ, పాచకులూ, మాలాకారులూ, తోటమాలులు మొదలైనవారు ఎందరో దేవాలయంపైని ఆధారపడి జీవిస్తున్నారు. వేదాలు మొదలైనవి పారాయణ చేసేవారికి వీటివల్లనే జీవనసాధి కలగుతుంది. దేవునికి నైవేద్యం పెట్టిన ప్రసాదం స్వీకరించి ఎందరో జీవిస్తున్నారు బలిపీఠంమీద పడవేసిన ప్రసాదపు మెతుకులు తిని ఎన్నోపక్షులు సంతోషిస్తాయి.


భక్తుల మొక్కుబడులవల్లా, సుంకాలవల్లా ఎంతోధనం దేవాలయానికి వస్తుంది ఆ సొమ్ములో చాలా భాగం విద్యాలయాలకూ, వైద్యశాలలకూ ఉపయోగించబడుతూ ఉంటుంది తిరుమలలోని దేవస్థానం విశ్వవిద్యాలయాన్నే స్థాపించి, విజ్ఞానాభివృద్ధికి దోహదం కలుగజేసిందికదా!

ప్రాచ్యవిద్యాలయాలు ఈమాత్రంగా నయినా నిలిచి వుండడానికీ, ప్రాచీనాగమ శాస్త్రాలపయి కొంతవరకయినా ఆదరాభిమానాలుండి, అని వ్యాప్తి పొందడానికీ దేవాలయాలు ప్రధాన సాధనం

పయి విషయాలను ఆలోచించి చూస్తే 'దేవాలయాలెందుకు?' అనే ప్రశ్న అవతరించడానికే అవకాశం వుండదు ●



సీరియల్



జరిగిన కథ

కంట్రాక్టరు సుందరరావుగారు అయిశ్వర్యవంతుడు ఆయన భార్య శాంతమ్మ వారి ఇద్దరి కొడుకుల తర్వాతది కల్యాణి కల్యాణికి మౌళి తటస్థపడతాడు అతను పేదవాడు వాళ్ళ పరిచయం ప్రేమగా మారుతుంది తండ్రి ఆమె కొక పెద్ద సంబంధం తీసుకువస్తాడు కల్యాణి ఇష్ట పడలేదు కొంత డబ్బు తీసుకుని మౌళితో మద్రాసు పారిపోవాలనుకుంటుంది ఇద్దరూ కలిసి మద్రాసు వచ్చేస్తారు కొద్దిరోజులకే ఇద్దరికీ మనఃక్లేశాలు వస్తాయి మౌళి కల్యాణిని అనుమానిస్తాడు కల్యాణి సుమిత్రవద్దకి వచ్చి ఆమె సహాయాన్ని కోరుతుంది. సుమిత్ర మౌళి దగ్గరకు వచ్చి అతన్ని మనోవ్యధ నుంచి తప్పించాలని చూస్తుంది కల్యాణిపై అతని కోపాన్ని పోగొట్టాలన్న ప్రయత్నాలన్నీ వ్యర్థమవుతుంటాయి మౌళి కళ్యాణికి చేరువవుతూనే దూరమవుతుంటాడు కళ్యాణి దిగులు నానాటికీ హెచ్చవుతూ వుంటుంది కల్యాణి ప్రవర్తనని అపార్థం చేసుకొని ఆమెని ఉద్యోగం నుంచి తీసేస్తారు నారాయణమూర్తి జ్వరంతో ఉన్నాడని తెలిసి అతని వద్దే ఉండి సేవ చేయడానికి నిశ్చయించుకుంటుంది మైథిలి

14

ఆ తర్వాత వారంరోజులకి గాని నారాయణమూర్తి జ్వరం తగ్గలేదు. ఆ వారం రోజులూ నారాయణమూర్తిని వదలలేదు మైథిలి.

'ఇకనైనా తమరు వెళ్తారా? ఇవాళ నాకు నార్మల్ కొచ్చింది '

వేళాకోళంగా అన్నాడు నారాయణమూర్తి.

'మీ కెందుకూ బెంగ? నన్ను చేసుకోనక్కర్లేదని చెప్పానుగా? మీకు కనీసం ఆరువేలు కట్నంతెచ్చే కన్య తప్పకుండా వస్తుంది.'

'అదే బెంగ నాకు! నిన్నుచూసి ఆ రాబోయే ఆవిడ పారిపోతే?'

మైథిలి చిరునవ్వుతో విచ్చుకున్న పెదవుల్ని లోపలికి ముడిచి వదిలింది—చెక్కిళ్లలో చిన్న చిన్న సొట్టలు చిరునవ్వులో అందాలన్నీ నింపుకున్నాయి

'పని మనిషినని చెప్తానులెండి—'

'పాపం ఎంతాశ? మా ఆవిడ నీలాంటి అందమైన పనిమనిషిని ఉంచుకోనిస్తుందా! చీపురుకట్టతో వెళ్లగొడుతుంది—'

'ఒక్కనాటికీ వెళ్ళగొట్టదు ఈ లోకంలో ఒక్క మీరు తప్ప నాతో అంత కఠినంగా ఎవ్వరూ ఉండలేరు'

మైథిలి కంఠం గద్గదికమయిపోయింది.

నారాయణమూర్తి నవ్వాడు—

'నన్నర్థం చేసుకో మైథిలీ! మన మొక సంఘంలో ఉన్న తరువాత ఆ సంఘ నియమాలను అనుసరించి తీరవలసిందే! నువ్వెళ్ళు—బహుశః మీ వాళ్ళు ఊరుకోరు—ఏదో ఒకటి చెప్పు—నాకేం తోచటం లేదు..'

'సరే వెళ్తాను—కానీ, మీరు నాగురించీ మా వాళ్లను గురించీ ఆలోచించి, మళ్లీ వంటికి తెచ్చుకోకండి—నన్ను మావాళ్లేం అనరు.'

మైథిలి రిక్షాలో బయలుదేరింది.

ఊరు ఊరంతా మైథిలీ నారాయణమూర్తులను గురించే చెప్పుకొంటున్నారు. మైథిలీ నారాయణమూర్తి దగ్గరున్న మొదటిరోజే మైథిలి అన్న నారాయణమూర్తి ఇంటికొచ్చాడు

'ఇంటికి నదు కుటుంబానికి అప్రతిష్ఠ తేకు—' అన్నాడు ఆజ్ఞాపిస్తున్నట్లు—

మైథిలి వణికిపోయింది—

నారాయణమూర్తిని వదిలి రాలేదు అన్న ఒప్పుకోరు. చటుక్కున చెప్పేసింది.

'ఈయనకి జ్వరం తగ్గగానే నన్ను పెళ్లిచేసుకుంటా నన్నారన్నయ్యా? ఇంత జ్వరంలో ఈయనను వదిలి రమ్మనకు—'

మైథిలిఅన్న ముఖం సంతృప్తితో వెలిగింది నారాయణమూర్తి మాట తప్పడని అతనికి తెలుసు

ఇప్పుడదంతా తల్చుకుంటే మైథిలి గుండెలు దడ దడ లాడాయి. తిన్నగా కల్యాణిదగ్గిర కెళ్లింది. జరిగిందంతా చెప్పింది.

'ఊరంతా గోలయింది ఇప్పుడు పెళ్లి కాలస్యమయితే అన్నయ్య వప్పుకోడు—ఆయన ప్రేమను శంకించను — కానీ, ఈ నాలుగువేలు అప్పు తీరితేకాని పెళ్లి చేసుకో నంటున్నారు ఇంకా నాకు ఆగోదా

వరి తల్లితప్పు ఏది శరణ్యం ?"

కల్యాణి మైథిలిని ఓదార్చింది—

'అనవసరంగా బెంగపడకు—నేను నారాయణమూర్తికి చెప్పిచూస్తానులే!'

మైథిలికి కొంత ఊరట కలిగింది — భయంతోనూ ఆశతోనూ ఊగిపోతూ ఇంటికి చేరుకుంది.

* * *

"మానిషాద ప్రతిష్ఠాంత్వ
మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచ మిథునాదేక
మవధీః కామ మోహితమ్"

పూర్వజన్మలో పక్షి మిథునాని కెడబాటు కలిగించటం వల్లనే ప్రణయైక జీవులయిన సీతారాములకలాంటి నిరంతర వియోగ దుఃఖం సంభవించిందా ?

ఈ చైతన్య జగత్తులోని కార్యకారణ సంబంధ స్రవంతి జన్మ జన్మాను బంధమా ?

శాస్త్ర విజ్ఞానాన్ని అనుసరించి చూసినా, ఈ సృష్టిలో ఏ పదార్థానికయినా రూపాంతరత్వమే తప్ప వినాశనం లేదుకదా !

నీరు లేకపోవచ్చు—కానీ మేఘం ఉంది—

కాడ లేకపోవచ్చు—కానీ ఇసుక రేణువులున్నాయి మంచుకూ నీరుకూ ఆకార స్వభావాలలో పోలిక లేకపోవచ్చు.

కానీ నీరే మంచవుతుంది—

మంచే నీరవుతుంది—

ఇది సృష్టి !

జడపదార్థాలు సహితం తమ స్థితినిలా నిలుపుకొంటూ ఊహల కందని... వాక్కుకు లొంగని.. సూత్రాలకు దొరకని ...మేధకు అర్థంకాని ... మహా చైతన్య స్వరూపమైన మనసు ... తనువుతోపాటు నశించిపోవటం సాధ్యమా ?

ప్రభుత్వాన్ని గికురించవచ్చు—

సంఘాన్ని మోసగించవచ్చు—

దైవాన్ని ఏమరవచ్చు—

కానీ, మన సద సత్క్రియల రెంటికీ సమానంగా సంచరించే మనసును ఎవరు అదుపులో పెట్టుకోగలరు ?

అత్యంత శక్తివంతమైన ఈ సంచలనం వ్యక్తీకరణ కోరకుండా ఉండగలదా ?

ఆకృతి లేని మనసు తన భావనాబలంతో ఆకారాన్ని పొంది అనంతమైన తన సంచలనాన్ని క్రమానుసారంగా వ్యక్తీకరించుకొంటుందా ?

అలా కాకపోతే—

కొందరు పుట్టుకతోనే వికలాంగులు కావటానికి—పరమ ధార్మికులు సహితం కష్టాలపాలవటానికీ—

భయంకరమైన రోగాలు అమాయకులనావరించటానికీ—

ఇలాంటి అనేక విషయాలకు ఏ సంజా



ఏది సత్యం?...

యిచ్చి ఇచ్చుకోగలం ?

ఆ గదిలో కిటికి కానుకొని ఛువ్వల గుండా వారి గదిలో వెలుగుతోన్న నీలి దీపాన్ని తదేకంగా చూస్తోంది కల్యాణి.

తనకూ అతనికీ అరమైలులో ఎంత అఘాతం !

తలుపు తట్టిన చప్పుడుకు ఆలోచనల్లోంచి ఉలికిపడ తలుపు తెరిచింది—

కృష్ణమోహన్! సుందరి!

కల్యాణిని కౌగిలించుకుని వెక్కి వెక్కి ఏడ్చింది సుందరి —

చుట్టూ ఓసారి బాధగా చూసి చాప మీదే చతికిలపడ్డాడు కృష్ణమోహన్.

'ఎలాంటిదానివి ఎలా అయిపోయావు కల్యాణీ!' కన్నీళ్ళమధ్య దిగాలుగా అంది సుందరి—

'నాన్నగారు పోయారు! అకస్మాత్తుగా పోయారు - అందుకే నీకు తెలియపరచలేకపోయాం !'

కృష్ణమోహన్ మాటలు పూర్తికాకుండానే తెలివితప్పి పడిపోయింది కల్యాణి—

తిరిగి తెలివి వచ్చేసరికి అన్నా వదినా చిరోష్ణపు నించుని ఆదుర్దాగా చూస్తున్నారు -

కల్యాణి లేవబోయింది - సుందరి అడ్డుకుని --

'వద్దు కల్యాణీ! లేవకు — అయ్యో! ఎంత నీరసంగా ఉన్నావ్ ? డాక్టర్‌గారు నీ పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని చెప్పారు — ఇలాంటి స్థితిలో వంటరిగా ఉంటావా ?' అంది.

'ఉండదు మనతో వచ్చేస్తుంది.' ఆజ్ఞాపిస్తున్నట్లు అన్నాడు కృష్ణ.

'ఉహూ! రాను '

అంతటి నీరసంలోనూ దృఢంగా పలికింది కల్యాణి కంఠం.

'కల్యాణీ! ఈ స్థితిలో...ఇక్కడి వంటరిగా...' ఆశ్చర్యంగా అంటోన్న సుందరి మాటలకు అడ్డుపడింది కల్యాణి

'నన్ను క్షమించు వదినా! మేం విడిగా ఉన్నా రోజూ ఏదో వంకన ఆయనిక్కడికి రాకమానరు ఆయన దర్శనం కరువయ్యాక మీరెన్ని సదుపాయాలు చేసినా నాకు ప్రయోజనం కలుగదు '

'ఈ స్థితిలో నిన్ను వదిలి ఎలా వెళ్ళగలం కల్యాణీ!'

'సుమిత్ర ఉంది సరోజని ఉంది. నారాయణమూర్తి ఉన్నాడు — ముఖ్యంగా నన్ను మరిచిపోవటం ఆయన తరంకాదు. బాధ్యత ఆయనమీదే వదిలెయ్యండి వదినా!'

సుందరీ కృష్ణమోహన్‌లు ఎంత ప్రయత్నించినా కల్యాణిని తమతో రావటానికి వప్పించలేకపోయారు

చివరకు కల్యాణికి ఒక చెక్‌బుక్ అందించాడు కృష్ణమోహన్.

'కల్యాణి! నాన్నగారు నీభాగం ఆస్తిని కేష్‌గా మార్చి బేంక్‌లో వేసారు ఇదిగో పాస్‌బుక్. జాగ్రత్తగా ఉంచుకో!'

'నాకెందుకన్నయ్యా!'

'నాన్నగారు నీకందియ్యమన్నారు. అందించాను నీయిష్టం వచ్చినట్లు చేసుకో! నాకు దానితో ఏ ప్రమేయమూలేదు '

కొంత కోపంగా అన్నాడు కృష్ణమోహన్.

కల్యాణి ఏ సమాధానమూ చెప్పకుండా ఊరుకొంది.

కన్నీళ్ళతో వదలలేక వదలలేక కల్యాణిని వదిలివెళ్ళారు సుందరీకృష్ణమోహన్‌లు.

* * *

సుమిత్రద్వారా కల్యాణి అన్నా వదినలతో బయలుదేరలేదని విన్న మురళికి మతిపోయింది.

వెంటనే కల్యాణిదగ్గిర కెళ్ళాడు.

'ఎంత పిచ్చిపని చేసావు కల్యాణీ!' అన్నాడు బాధగా!

'పిచ్చిపనికాదు. తెలివైన పనే చేసాను. లేకపోతే, ఇవాళ మిమ్మల్ని చూడగలిగేదాన్నా ?'

ఆప్యాయంగా మురళి ముఖంలోకి చూస్తూ అంది కల్యాణి.

మురళి ముఖం పాలిపోయింది. కొన్ని క్షణాలు మాట్లాడలేకపోయాడు.

'కానీ. .కానీ నీ ఆరోగ్యం...'

'నా ఆరోగ్యానికేం? అంతగా అయితే ప్రాణాలుపోతాయి. అంతేగా!'

'అలా మాట్లాడకు కల్యాణీ!' కష్టంగా అన్నాడు మురళి

'అదేం? నా ప్రాణాలుపోతే మీకు కష్టంగా ఉంటుందా? రాత్రింబగళ్ళు మిమ్మల్ని సంఘర్షణలో ముంచే ఒకసమస్య నుండి విముక్తి కలుగుతుంది కదా!'

ఈ మాటలు మురళి గుండెల్లో గుచ్చుకున్నాయి.

కల్యాణి పాలిపోయినముఖాన్ని చూస్తోంటే అతని కంఠం కఠినంగా మాట్లాడటానికి తిరస్కరించింది


'అవును నువ్వు పోతే నాకు విముక్తి కలుగుతుంది ఒక్క సంఘర్షణనుండే కాదు—మొత్తం బ్రతుకంతటినుండీ!. .'

కల్యాణి మెత్తగా నవ్వింది.

బలహీనంగా ఉన్న తన చేతిని చాచింది.

ఆ చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు మురళి

మురళి చేతిని చెక్కిలి కానించుకుంటూ మెల్లిగా అంది కల్యాణి



'సుమిత్ర మీకూడా ఉన్నంతవరకూ మీ గురించి నాకు భయంలేదు కానీ, ఒక్క విషయం అడుగుతాను చెప్పండి మీరు సుమిత్రను ప్రేమిస్తున్నారా? నిజం చెప్పండి-నే నిప్పుడు ఈర్ష్య పడే దశలో లేను'

చటుక్కున కల్యాణి గుండెలలో తల దాచుకుని పసిపిల్లాడిలా ఏడ్చేసాడు వశాళి

'లేదు ప్రేమించలేదు ప్రేమించాలనే ఎంతో ప్రయత్నించాను నీమీది ద్వేషంతో సుమిత్రను ప్రేమిస్తున్నానని భ్రమించాను నిన్ను మరచిపోవటానికైనా సుమిత్రను ప్రేమించాలని గట్టిగా అనుకున్నాను— కానీ, నా మనసులో ఏ మూలా సుమిత్రకు స్థానం లేనే లేదు నువ్వు నా మనసులో నిండి ఉన్నావు కల్యాణీ! అందుకే నా కింత బాధ—అందుకె ఇంత ద్వేషం—ఇంత బాధ లోనూ ఇంత ద్వేషంలోనూ ఆ ప్రేమే నా జీవితం.'

కల్యాణి హృదయం హాయి హాయి మను కొంది తన గుండెలమీద వాలిన వశాళి శిరసు లాలనగా నిమురుతూ 'అసలు సుమిత్రమీద మీకభిమానమే లేదా!' అంది

కల్యాణి హృదయంమీంచి లేవబోయాడు వశాళి—లేవనియ్యలేదు కల్యాణి

'ఇప్పు డిప్పుడు ఆవిడంటే గౌరవాభి మానాలు కలుగుతున్నాయి' అన్నాడు

'చాలు! నాకు తెలుసు—నేను బ్రతి కున్నంతకాలం మీరు సుమిత్రను స్వీక రించలేరు ఒక వేళ నే నేమైనా అయితే, మీరు తప్పక సుమిత్రను స్వీకరించండి— మీ ఆదర్శాలు ఎంత బలమైనవో మీ మనసు అంత దుర్బలమైంది. ఒంటిగా మీరు మనలేరు'

ఆవేశంగా లేచి నించున్నాడు వశాళి

'నాకు తెలీదు కల్యాణీ! నాకేం తెలీదు నే నెప్పుడు ఏ విధంగా ప్రవర్తిస్తానో నాకే తెలీదు—నువ్వెందు కిలాంటి మాటలు మాట్లాడుతున్నావ్? ఈ మాటలు నాకు సంతోషం కలిగిస్తాయను కొంటున్నావా? నా మనసును రంపపుకోత కోస్తున్నాయి. అసలే కుత కుత లాడుతున్న నా మనసును ఇలాంటి మాటలతో ఎందుకు హింసి స్తావ్? ఇలా అయితే నేను రానసలు..'

కల్యాణి నిజంగా గాభరా పడింది. వశాళి రెండు చేతులూ పట్టుకొని—

'నన్ను క్షమించండి ఇంక మీదట మీ మనసుకి నొప్పి కలిగించే ఏ మాటయినా నేను మాట్లాడను—రోజూ కొన్నిసార్లైనా నా కంటికి కనపడండి చాలు! ఆ మాత్రం దయ చూపించండి...'

'నేను పరమ మూర్ఖుణ్ణి—ఆ నాడే వసంతరావు నెదిరించి వైజాగ్ వెళ్ళకుండా ఉండవలసింది—దారిద్ర్య దేవతతో పోట్లాడి అలిసిపోయి! తిరిగి దాన్నెదుర్కోవలసి వస్తుందేమోనని భయపడి వెళ్ళాను నా సంతోష సంపద నంతటినీ పోగొట్టు కున్నాను జీవికను నిలబెట్టుకున్నాను జీవితాన్నే దూరం చేసుకున్నాను'

మళ్ళా కల్యాణి గుండెల్లో వివరీతంగా పోటు ప్రారంభమయింది డాక్టర్ దగ్గిరకి సైకిల్ వేగంగా నడిపించాడు వశాళి.

* * *

తెల్లనైన ముఖంతో కల్యాణి దగ్గిర కూర్చుంది మైథిలి

ఏడ్చి ఏడ్చి కనురెప్పలు ఉబ్బిపోయాయి.

'ఏం జరిగింది మైథిలీ?' ఆప్యాయంగా ప్రశ్నించింది

'అన్నయ్య పెళ్ళికి ముహూర్తం కూడా నిర్ణయంచేసాడు ఇంక రేపెళ్ళి నారా యణమూర్తి గారికి చెపుతానంటున్నాడు ఏం చెయ్యను నేను? ఆనాడు జబ్బులో ఆయనను విడిచి రాలేకపోయాను అందులో



నా స్వార్థంలేదు. ఆ వంకతో ఆయనను వివాహబంధంలో బంధించాలని ఎత్తుగడ లేదు అసలా సమయంలో నాకేదీ తోచ లేదు ఇప్పుడు నారాయణమూర్తిగారి ముఖ మెలా చూడను? నేను చెప్పిన అబద్ధం ఆయన క్షమిస్తారా? అన్నయ్యకేం చెప్పను? ఏం చెయ్యను?'

కల్యాణి కొంచెంసేపు ఆలోచిస్తూ కూర్చుంది తరువాత మైథిలి చెయ్యిపట్టుకొని 'పద? నారాయణమూర్తి దగ్గిర కెళ్దాం' అంది.

మైథిలి భయంతో 'ఈ స్థితిలో వస్తారా? వద్దండీ? అదీగాక ఆయనేమను కుంటారు? మీతో చెప్పిస్తున్నానని బాధ పడతారేమో? తన వాగ్దానంలో నమ్మక ముంచి నిరీక్షించకుండా తొందరపడ్డున్నా నని కోపమొస్తుందేమో?' అంది

'నీకేం భయంలేదు రా!' అంటూ లేవ లేక లేవలేక లేచింది కల్యాణి

లేచి కూచోలేని స్థితిలో తనకోసం ప్రయాణమవుతోన్న కల్యాణిపట్ల భక్తి భావంతో నిండిపోయింది మైథిలి మనసు

'రండి! రండి! అక్కయ్యగారూ! మిమ్మల్ని చూట్టం సంతోషమే కాని, ఈ స్థితిలో ఎందుకొచ్చారండీ! సంతోషమూ, ఆవేదనా ఒకేసారి ధ్వనిస్తూ అన్నాడు నారాయణమూర్తి.

మైథిలి కల్యాణి చెయ్యి పట్టుకుని జాగ్రత్తగా వాలుకుర్చీలో కూర్చోబెట్టింది.

'అక్కయ్యగారు అనగానే సరికాదు— నా కూతుర్ని చేసుకుంటానో లేదో అడగ టానికొచ్చాను. కట్నం ఆరువేలు. ఆలోచించుకో!'

మైథిలీ, నారాయణమూర్తీ -ఇద్దరూ తెల్లబోయారు—

నారాయణమూర్తి నవ్వుతూ 'అలాగే! అందమైన కూతుర్ని కనండి—తప్పకుండా చేసుకుంటాను. కట్నం మాత్రం ముందే ఇచ్చెయ్యండి—' అన్నాడు.

'ఇదిగో తీసుకో!'

కల్యాణి తన చేతిలో కాగితాన్ని నారాయణమూర్తికిచ్చింది.

అది ఆరువేలరూపాయలకు చెక్కు. తన కళ్ళను తను నమ్మలేకపోయాడు నారాయణ మూర్తి.

తేరుకుని 'ఏమిటిది అక్కయ్యగారూ!' అన్నాడు.

'నువ్వడిగినంతా ఇచ్చాను కదయ్యా!'

'భలేవారు ఏదో వేళాకోళానికంటే?'

'ఇంతకూ నా కూతుర్ని చేసుకోవన్న మాట!... నా కూతురంటే పుట్టబోయే శిశువు కాదు మైథిలి ..'

'మైథిలా? . ...'

'అవును ఏం? నువ్వు తమ్ముడివయి నపుడు మైథిలి కూతురు కాదా?'

'ఊహు! నేను తీసుకోలేను—'

కల్యాణి కృత్రిమకోపం అభినయించింది

'నా ఆరోగ్యం సరిగ్గాలేదు. నా కాట్ట కోసం తెప్పించకు—మా నాన్నగారు కోటీశ్వరులు, ఆయనఇచ్చిన డబ్బిది—ఈ కాస్త నువ్వు తీసుకుంటే, నాకు కలిగేనష్టం లేదు— నన్నాట్టే చిరాకు పెట్టారంటే నాగుండె ఇక్కడే ఆగిపోతుంది. తర్వాత నువ్వెంత విచారించినా ప్రయోజనంలేదు నిజంగా నాకే కాస్తయినా సంతోషం కలిగించ దలచుకొంటే, మైథిలితో కలిసి నాకు నమస్కారం చెయ్యి—'

నారాయణమూర్తి మైథిలి చెయ్యి పట్టుకొని కల్యాణి పాదాలకు నమస్కారం చేసాడు—

'మీ పెళ్లికి నేను రాగలనో? లేదో? మీ రిద్దరూ కలకాలం అన్యోన్యంగా జీవించాలని మనసారా ఆశీర్వదిస్తున్నాను'

ఆనందంతో వాళ్లిద్దరి శిరసులపైనా చేతులువేసి ప్రేమగా నిమిరింది కల్యాణి.

* * *

వసంతరావు శరీరంనిండా ఏవో పొడలు పొడలుగా మచ్చలు వ్యాపించాయి. ఆ మచ్చ లున్న ప్రతిచోటా విపరీతమైన దురద— గోకితే పుండు పడుతుంది ఆ గ్రామంలో డాక్టర్లు అదేం జబ్బయిందీ తేల్చలేక పోయారు.

ఎలా వ్యాపించిందో వసంతరావు కొచ్చిన జబ్బు సుఖవ్యాధి అని ఒకవార్త వ్యాపించింది—ఇక చిలవలూ పలవలూ—

ఆది అంటుజబ్బనీ—అదొస్తే తగ్గదనీ —తీసుకు తీసుకు చస్తారనీ—

వివరాలుగా తెలీదు గనుక ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వాళ్లు చేసుకుంటు న్నారు. ఫలితంగా వసంతరావు మిత్రబృంద మంతా అతని దరిదాపులకు రావటాని క్కూడా భయపడి ఏదో వంకన తప్పుకున్నారు

'ఈ ఊళ్లో లాభంలేదు. సరోజినీ? ఏదైనా పెద్ద సిటీకెళ్లి చూపించు కోవాలి.' అన్నాడు వసంతరావు.

'అలాగే వెళ్దాం—'

ఆందోళనగా అంది సరోజిని — కనీసం ప్రాణాలు దక్కితే చాలని ఆందోళనపడి పోతూంది సరోజిని

'బేంక్‌లో రెండు మూడువందలే మిగి లాయి చాలదు ఎవరైనా అప్పిస్తారేమో అడగాలి ఎవడిదగ్గిరకు పోవాలన్నా సిగ్గుగా ఉంది'

'ఎవరిదగ్గిరకూ వెళ్లకండి ..నాచంద్ర హారం తాకట్టు పెట్టితెస్తాను తరువాత చూసుకోవచ్చు'

'నాకు నీ మీద కోపంగా ఉంది సరోజినీ!'

నుదురు బాధగా రాసుకొంటూ అన్నాడు.

'ఎందుకు కోపం?' బెదురుగా అంది సరోజిని

'నువ్వెందుకు నాతో దెబ్బలాడవు? బేంక్‌లో డబ్బంతా ఏం చేసారని ఎందు కడగవు? ఇంతటి సహనశక్తి ఎలా ఉంటుంది మనుష్యుల్లో ఒక్కసారి నీ కసితీరా నన్ను తిట్టు సరోజినీ! నా ప్రాణానికి హాయిగా ఉంటుంది...'

'కసి ఉంటేగా తిట్టడానికి? నాకు మిమ్మల్ని ప్రేమించటమే తెలుసు మీలో ఈమాత్రం సంచలనం కలుగుతోందంటే పొంగిపోతున్నాను మీలో ఈ మాత్రం పరివర్తన కలగాలని ఎంతగానో తపించి పోయాను'

వసంతరావు నవ్వాడు.

'ఇది పరివర్తనకాదు నీమీది జాలి. నిన్ను అర్థంచేసుకోలేను. ఇప్పటికీ నా ప్రవర్తనలో తప్పుంటుందని నే ననుకోవటం లేదు—'

సరోజిని సమాధానంగా నిట్టూర్చింది. వైద్యం నిమిత్తం ఆ ఊరువిడిచి వెళ్ళ టానికే నిర్ణయమయింది.

సరోజిని కల్యాణితో విషయమంతా చెప్పింది—

'కల్యాణిగారూ! మిమ్మల్నిదశలో వదిలి వెళ్లవలసి వచ్చినందుకు బాధగా ఉంది. కాని, ఏం చెయ్యను? మీకు మైథిలీ,

సుమిత్రా, ఉన్నారు. ఆయనకు ఎవ్వరూ లేరు నేను తప్ప'

కల్యాణి దీర్ఘంగా నిట్టూర్చింది—

'అట్లాంటి వ్యక్తులు ఇట్లాంటి పర్యవసానాన్ని తప్పించుకోలేరు సామాన్యంగా—మీరు వెళ్ళండి మంచి డాక్టర్‌కి చూపించండి ఇప్పుడిప్పుడు ఎట్లాంటి వ్యాధులైనా నయమయిపోతున్నాయి'

'మీ నోటి చలవవల్ల ఆరోగ్యం కుదుటపడగానే వచ్చి కలుస్తాను'

అని కొంచెం సందేహించి సరోజిని నెమ్మదిగా 'మీకు డబ్బేమైనా అవసరం ఉంటుందా?' అని అడిగింది.

కల్యాణి అడ్డంగా తలూపుతూ 'అయినా ఇప్పుడు మీకే బోలెడు ఖర్చులు. ఇంకా నాకిస్తానంటారేవిటి?' అంది

'ఎలాగూ నా చంద్రహారం అమ్మేస్తున్నాను అంచేత డబ్బుకి ప్రస్తుతానికి లోటు లేదు. మీకు కావాలంటే మొహమాట పడకండి—'

'చంద్రహారం అమ్ముతున్నారా? ఎందుకు?'

'ఆయన బేంక్‌లో రెండొందలే మిగిలింది. అది ఏ మూలకి?'

'ఎంతొస్తుంది చంద్రహారం అమ్మితే?'

'ఎంత లేదన్నా మూడువేలయినా వస్తుంది. ప్రస్తుతానికి సరిపోతుంది. తర్వాత చూసుకోవచ్చు'

కల్యాణి కొంచెంసేపు ఆలోచిస్తూ కూర్చుంది. తరువాత లేచి మూడు వేల రూపాయలకు చెక్ రాసి సరోజిని కందించింది.

సరోజినికి నోట మాట రాలేదు కాస్సేపు—

'ఏవిటిది? ఎందుకు?' అంది నిలువునా కంపిస్తూ

'ఇన్నాళ్ళూ మీరు నన్ను ఎందుకు ఆదుకున్నారో, అందుకు! మీరు కాదంటే నాకు కష్టం కలుగుతుంది'—

'అయ్యో! మీకు చేసిన అన్యాయం చాలక మీ డబ్బుకూడా అపహరించనా? నేను మీ కిచ్చింది మూడు వదులయినా లేదు మీరు నాకు మూడు వేలిస్తున్నారా?'

'ఎవ్వరూ నాకే అన్యాయమూ చెయ్యలేదు. అభిమానాన్ని అంకెలతో కొలవకండి. మూడు వదుల్లోనూ, మూడు వేలల్లోనూ మనిద్దరిమధ్యా వ్యక్తమవుతున్నది అభిమానం మాత్రమే!'

సరోజిని కళ్ళలో గిర గిర నీళ్ళు తిరిగి పోతుండగా అక్కడుండలేక వచ్చేసింది

ఆ రాత్రి వసంతరావుకి శరీరబాధ మరీ ఎక్కువయి పోయింది

కన్ను మూసినా కంటికి కునుకు రావటం లేదు—ఏవేవో పలవరింతలు—కెవ్వున కేకలు.

దగ్గిరే కళ్ళలో వత్తులు వేసుకు కూర్చున్న సరోజిని అతని వెన్ను నిమురుతూ 'ఎందు కంత గాభరా పడుతున్నారు?' అంది


'ఏవేవో నల్లని ఆకారాలు నామీదకి వచ్చి పడుతున్నాయి సరోజినీ!'

'దేవుడూ లేడు—దయ్యమూ లేదు—మీకా నల్లని ఆకారాలు ఎలా కనబడ్డాయి?'

'ఏమో సరూ! నన్ను పడుకోనివ్వటం లేదు బహుశః దేవుడు లేడన్నానని దేవుడికి నామీద కోపమొచ్చిందేమో! అందుకే ఈ పిశాచాల్ని నా మీదకు పంపుతున్నాడేమో?'

'నారాయణమూర్తి కూడా మీలాగే దేవుళ్లను దెయ్యాలను నమ్మడు మరి, అతని మీద దేవుడికి కోపం రాలేదేం? వళ్లెరుగని జ్వరంలో, అంతులేని బాధలో సహితం చెక్కుచెదరని చిరునవ్వుతోనే ఉన్నాడని కల్యాణిగారు చెప్పారు దేవుడు ఈ పిశాచాల్ని అతనిమీద కెందుకు పంపలేదు?' వసంతరావు మాట్లాడలేదు. ఇంకా వణుకుతోనే ఉన్నాడు.

'దేవుడూ దెయ్యమూ లేరు నిజానికి—ఉన్నారు మన మనసులో—మన నిర్మలాంతఃకరణే మనపాలిటి దేవత—మన మనసుల మూల మూలలలోని క్షుద్రత్వాలే మన పాలిటి పిశాచాలు అందరినీ తిరస్కరించగలరు—కానీ, మీ అంతఃకరణను తిరస్కరించలేరు—ఎంత క్రూరంగా ఎంత నిర్దాక్షిణ్యంగా ఎన్ని సంవత్సరాలు అణచి ఉంచినా అది ఏదో ఒకనాడు విజృంభిస్తుంది. తప్పదు—ఇప్పుడిప్పుడు మీ అంతఃకరణకు చైతన్యం కలుగుతోందన్నమాట, మీకీ క్షోభ తప్పదు—కానీ దిగులుపడకండి—ఈ క్షోభే మీ అభివృద్ధికి చిహ్నం—



కీవ్‌నగరంలో నిర్వహించిన ప్రదర్శనలో 1¼ కి. మీ ఎత్తు, 74 మీ ల వెడల్పు పీఠము గలిగి 358 అంతస్తుల ఆకాశ భవనం నమూనా ఒక్కొక్క అంతస్తులో 25 విడికాపురాలు ఉంటానికి వీలుంది ఆఫీసులు, క్రీడా వినోద కేంద్రాలు అన్నీ ఉండే దీనిని కీవ్ నగరంలో నిర్మించాలనుకుంటున్నారు. (యు. పి. ఎస్. డాట్.

లిట్ క్విజ్ నెం 50 — 18 క్లూలు

1 ఎంత పరోక్ష రూపమందైనాసరే ఏ విధంగానైనా, **బెదరించి/కళంకిత** మొనర్చినపుడు కుపితుడుకాని మానవుడు వుండడు

2 భారతదేశం లోకప్రసిద్ధమైన **దానశీలత/సమృద్ధి** మరియు అతిథి సత్కార నిమగ్న దేశం

3 మీరు ఎంత తీవ్ర యత్నం చేసినా సరే, మీరు నిరంతర **స్వయంతిరస్కృతి/కర్తవ్యవిమూఢత** జరుపజాలరు

4 వడ్డీ రేటు ఎంత తక్కువైతే అంత అధికంగా **వికాసమునకు/పెట్టుబడికి** ప్రోత్సాహం లభిస్తుంది

5 ప్రేమ లేక **కర్తవ్యం/విశ్వాసపాత్రత** లేక దయనిమిత్తం నెరవేర్చే సేవలన్నియు మూల్యమైనవి కావచ్చు కాని ధనరూపేణా గణింపబడజాలవు

6 ఇద్దరు వ్యక్తులమధ్య ఘోర జగడం ఉద్భవించుట ఒకరు మరియొకరి **అభివృద్ధిని/బ్రతికియుండుటను** సమ్మతించనప్పుడు సంభవించుతుంది

7 ఈర్ష్య **విస్తారకొలువ/విప్లవకారి**యైనది

8 తన లక్ష్యములను నిర్వహించే అవకాశమును చిక్కించుకొనజూచే మానవుడు **అనుగ్రహాలను/మిత్రులను** పొందసంకల్పించును

9 ఒక్కటే మాటకు ఒక్కమాటే సిగ్గు కలుగుతుంది **వ్యథ/అపరాధం**కు పూర్తిగా జీవనమంతట్లో సంభవనీయం

10 నిజంగా చావులేదు, అట్లు కనిపించేది **భ్రమ/సంక్రమణ**

11 రోగం ఆకలి పేదరికం మరియు **అశక్తత/ఉన్మాదత** సహితం ఇటువంటి తగ్గించే సాధనలను మనం విజ్ఞానంవల్ల ఆశించగలం

12 భారతదేశం ఆదికాలంనుండియే గొప్ప **బౌద్ధిక/ఆధ్యాత్మిక** సాధనకాగియైనదేశం

13 **అభ్యసించే/మార్చు** జేసే శక్తిని ప్రదర్శించు జీవిత ప్రాణుల దృష్టాంతములు మనకందరకు పరిచయములే

14 బాలుడు తన ఇరుగ పొరుగు వారినుండి తన **మనోవృత్తిని/నైతికతను** ఆర్జించును

15 హింస **రాజనీతిక/సామాజిక** పరివర్తనకు మంత్రసానివంటి వున్నది

16 జంతు జీవనం ఉద్దేశ్యహీనమైనది, భౌతిక అగత్యతలకు బంధీకృతమైనది దీనికి పోల్చి చూడగా మానవుడు **శక్తి/ఉద్దేశ్య** పూర్వక గొప్ప అంగక్రమ నిర్మాణంలో భాగమైయున్నాడు

17 అద్భుత **కల్పితగాథ/నిత్యక్రమం** జీవనంనుండి తొలగింపబడజాలదు

18 నిర్ణయశక్తి, తర్కమనోబుద్ధి మరియు విచార వినిమయత ఇవన్నియు **విచారశీల/విజయ** మనుష్యుని చిహ్నములు

No. 50: 18 CLUES

1 No human being lives who does not resent being **Bullied / Sullied** in any way, however indirectly

2. India is a land of proverbial **Charity / Plenty** and hospitality

3 However hard you try you cannot **Damn / Disown** yourself eternally

4 The lower the rate of interest the greater will be the stimulus to **Development / Investment**

5 All services performed for love or **Duty / Loyalty** or kindness may be of value but cannot be measured in money terms

6. The most serious friction that can arise between two persons occurs when one denies the right of the other to **Excel / Exist**

7 Ill-will is **Expensive / Explosive**

8 The man who sees a chance of accomplishing his aims seeks to win **Favours / Friends**

9 Shame can be but for a single act, **Grief / Guilt** is for all existence

10 There is indeed no death, what seems so is **Illusion / Transition**

11 From science we can expect the means to reduce disease hunger poverty, and even **Infirmity / Insanity**

12. India from the earliest times, has been a land of great **Intellectual / Spiritual** activity

13 We are all familiar with examples of living creatures exhibiting to **Learn / Turn**

14 The child acquires his **Mentality / Morality** from his environment

15. Violence is the midwife of **Political / Social** change

16 The life of an animal is purposeless, tied to physical needs, in comparision, man is part of a great organism of **Power / Purpose**

17 **Romance / Routine** cannot be eliminated from life

18 Power of judgment reasoning faculty, and deliberation are all marks of the **Thinking / Winning** type

గమనిక పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్ క్విజ్ వీక్లీలో ప్రచురింపబడును.

మీలో ఇట్లాంటికోభ ప్రారంభమైందని తెలిసాక నాకు కొంత బలం చిక్కింది మిమ్మల్ని మళ్లీ దక్కించుకోగలనని ఆశ గలుగుతుంది'

సరోజిని మెడలో మెరుస్తున్న చంద్రహారాన్ని చూసాడు వసంతరావు

'హారం అమ్మలేదా?'

'లేదు కల్యాణిగారు మూడువేలిచ్చారు. వాళ్ల నాన్నగారు ఆవిడ ఖర్చులకోసం ఇచ్చిన దాన్లోంచి—'

'కల్యాణిగారా?' తెరచిన నోరు తెరచినట్టే ఉండిపోయింది వసంతరావుకు—

'అవును—'

కొన్ని క్షణాలు మౌనంగా ఉండిపోయింది సరోజిని—

'నేను నా నోటితో అనకూడదు — కానీ ఇటువంటి అమృతమూర్తి మానాన్ని అపహరించారు అందుకే — అందుకే — మిమ్మల్ని దక్కించుకోగలనని గట్టి నమ్మకం కుదరటంలేదు—'

పైటచెంగు నోటి కడ్డంపెట్టుకొని కుమిలింది సరోజిని—

'సరూ!' శాంతంగా పిలిచాడు వసంతరావు సరోజిని కళ్లు తుడుచుకుంది

'నేను కల్యాణిగారి నేమీ చెయ్యలేదు.'

సరోజిని ముఖం ఒక్కసారి వెలిగింది.

'అ...బ్బ! నేను అనుకొంటూనే ఉన్నాను — ఆ దివ్యమూర్తిని మీరేమీ చెయ్యలేరని ..'

'అదికాదు—ఆనాడు ఆవిడ తెలివితప్పి పడిపోయారు—ఆ క్షణంలో ఆవిడలో నాకు ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి కనిపించింది —నిలవలేక పారిపోయాను—అంతే!'

'హమ్మయ్య! మిమ్మల్ని నిశ్చయంగా దక్కించుకుంటాను — కానీ, ఎందుకలా ప్రచారం చేసారు? లేని అబద్ధాలు ఎందుకు కల్పించారు?'

'నేను కల్పించానా? నేను ప్రచారం చేసానా? అంతా వాళ్లూ వీళ్లూ చేసారు. నేను నవ్వుతూ విన్నాను—అంతే! తెలివి తప్పి పడిపోయిన కల్యాణిలో లక్ష్మి కనిపించిందనీ, భయపడి పారిపోయాననీ ఒప్పుకోలేక పోయాను—'

సరోజిని ఇంకేం వినలేదు ఉన్మాదినిలా పరుగెత్తింది వసంతరావు దగ్గరకి—

(ఇంకా ఉంది)

తెలివితేటలే ప్రధానభూమిక వహించే వినోద క్రీడ



ఈ క్విజ్‌లో 3 నెలల (రు 3) 6 నెలల (రు 6) మరియు సంవత్సర (రు 12) చందాదారు లందరు పాల్గొనవచ్చును వీరు ఖాళీగా యుందుకై వదలిన స్థలములో తమ చందా నెంబరు తప్పకుండా వేయవలెను. వీరుతమ చందా క్రింద క్రొత్తగా రు 3, రు 6 లేక రు. 12 ఎంట్రీ ఫీజుతో పంపుచున్న యెడల కూపను క్రింద వున్న క్రొత్త అను చోట గుర్తించవలెను

క్రొత్తగా ప్రారంభించిన యీ చందాదారుల క్విజ్ స్కీము మా చిన్న మరియు పెద్ద చందాదారుల అభిమానమును తప్పకుండా పొందగలదని ఆశిస్తున్నాము

మీ చందా వేశే పంపండి ఇది మీకులాభదాయకం కాగలదు

లిట్ క్విజ్ నెం. 50 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేదీ 4-6-69 బుధవారం

ADDRESS LITQUIZ No 50 ALANKAR BALARAM STREET BOMBAY-7 (W B)

గమనిక 1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి (3) ఎంట్రీరుసుము M O ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M O రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను M O రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును (4) I P O క్రాస్‌చేయువదు అది లిట్‌క్విజ్ నెం 50 బొంబాయి—7 వారికి చెల్లించునటు ఉండవలెను

	1	RUPEE ONE		2	RUPEE ONE		3	RUPEE ONE		4	RUPEE ONE
1	BULLIED	SUI LIED	1	BULLIED	SULLIED	1	BULLIED	SULLIED	1	BULLIED	SULLIED
2	CHARITY	PLENTY	2	CHARITY	PLENTY	2	CHARITY	PLENTY	2	CHARITY	PLFNTY
3	DAMN	DISOWN	3	DAMN	DISOWN	3	DAMN	DISOWN	3	DAMN	DISOWN
4	DEVELOPMENT	INVESTMENT	4	DEVELOPMENT	INVESTMENT	4	DEVELOPMCNT	INVESTMENT	4	DFVELOPMENT	INVESTMENT
5	DUTY	LOYALTY	5	DUTY	LOYALTY	5	DUTY	LOYALTY	5	DUTY	LOYALTY
6	EXCEL	EYIST	6	EXCEL	EXIST	6	EXCEL	EXIST	6	EXCEL	EXIST
7	EXPFNSIVE	EXPLOSIVE	7	EXPENSIVE	EXPLOSIVE	7	EXPENSIVE	FXPLOSIVE	7	EXPENSIVE	EXPLOSIVE
8	FAVOURS	FRIENDS	8	FAVOURS	FRIENDS	8	FAVOURS	FRIENDS	8	FAVOURS	FRIENDS
9	GRIEF	GUILT	9	GRIEF	GUILT	9	GRIEF	GUILT	9	GRIEF	GUILT
10	ILLUSION	TRANSITION	10	ILLUSION	TRANSITION	10	ILLUSION	TRANSITION	10	ILLUSION	TRANSITION
11	INFIRMITY	INSANITY	11	INFIRMITY	INSANITY	11	INFIRMITY	INSANITY	11	INFIRMITY	INSANITY
12	INTELLECTUAL	SPIRITUAL	12	INTELLECTUAL	SPIRITUAL	12	INTELLECTUAL	SPIRITUAL	12	INTELLECTUAL	SPIRITUAL
13	LEARN	TURN	13	LEARN	TURN	13	LEARN	TURN	13	LEARN	TURN
14	MENTALITY	MORALITY	14	MENTALITY	MORALITY	14	MENTALITY	MORALITY	14	MENTALITY	MORALITY
15	POLITICAL	SOCIAL	15	POLITICAL	SOCIAL	15	POLITICAL	SOCIAL	15	POLITICAL	SOCIAL
16	POWER	PURPOSE	16	POWER	PURPOSE	16	POWER	PURPOSE	16	POWER	PURPOSE
17	ROMANCE	ROUTINE	17	ROMANCE	ROUTINE	17	ROMANCE	ROUTINE	17	ROMANCE	ROUTINE
18	THINKING	WINNING	18	THINKING	WINNING	18	THINKING	WINNING	18	THINKING	WINNING

FREE TO SUBSCRIBERS WHO SEND 2 COUPONS — NO 50 — FREE TO ALL WHO SEND 4 COUPONS

Subscribers' Quiz

BULLIED	SULLIED	DUTY	LOYALTY
CHARITY	PLENTY	EXCEL	EXIST
DAMN	DISOWN	EXPENSIVE	EXPLOSIVE
DEVELOPMENT	INVESTMENT	FAVOURS	FRIENDS

3 MONTHLY / 6 MONTHLY / ANNUAL SUB. No. /NEW /

2 కూపనులు పంపు చందాదారు లందరికి ఉచితం

Free Coupon

MiniQuiz

GRIEF	GUILT	MENTALITY	MORALITY
ILLUSION	TRANSITION	POLITICAL	SOCIAL
INFIRMITY	INSANITY	POWER	PURPOSE
INTELLECTUAL	SPIRITUAL	ROMANCE	ROUTINE
LEARN	TURN	THINKING	WINNING

4 కూపనులు పంపువారందరికి ఉచితం

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/—. ఈ పూర్తి ఎంట్రీఫారము (4 కూపనులకు) ఫీజు రు 4/—M O రసీదు/I P O/ లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం.........................

50
ASVP

CAPITAL LETTERS
NAME.........................
....
ADDRESS ....
....
....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

లిట్ క్విజ్ నెం 48లో ఒక్క ఆర్‌కరెక్టు ఎంట్రీకూడా రాలేదు ఒక్క తప్పుతో పంపిన 14మంది మొదటి బహుమతిని పంచుకొని, ఒక్కొక్కరు రూ 1572 పొందిరి రెండు తప్పులతో 84 మంది ఒక్కొక్కరు రూ 120 పొందిరి. 16 మంది మినిక్విజ్ విజేతలు మర్ఫీ ట్రాన్సిస్టర్ పొందిరి 47 మంది సబ్‌స్క్రైబర్స్ క్విజ్‌లో ఒక్కొక్కరు రూ. 53 పొందిరి లిట్ క్విజ్ వివిక్తి ఉచిత కాపీకి వ్రాయండి.

ఆఖరు ముగింపు తేది: 4—6—69
సొల్యూషన్ ఆంధ్రపత్రిక 8-6-69
* సొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసు గల కార్డును వెంటనే పంపవలెను.



నలిగిన గులాబి

కృష్ణప్రియ

'కాలం కలవరిస్తోంది' నిద్రపోతున్న అరుంధతిని...నిద్రలోను మెలుకువలోను కూడ నిర్భయంగా జీవించలేని అరుంధతి కలవరపడుతూ లేచి నిలబడింది.

'ఎదురుగా చలపతి... ఒక్క చూపులోనే కామం కవ్వించగా చెలరేగిన విషపు నవ్వుని రువ్వి అలాగే రాతి బొమ్మలా నిలబడ్డ అరుంధతివయిపు రెండడుగులు వేశాడు.

వివేకం మేల్కొన్న అరుంధతి అదురుతున్న గుండెల్ని అదిమిపెట్టి వణుకుతున్న పెదవుల్ని మునిపంటిక్రింద నొక్కి సాగినంతవరకూ పెదవుల్ని విప్పార్చి నవ్వు నభినయించింది.

'నిన్న వస్తానని రాలేదేం?'

అధికారము—అహంకారము చిందిపడేలా ప్రశ్నించాడు చలపతి. అరుంధతి మెదడు బహు పదును కలది. ఫక్కున నవ్వేసింది. చటుక్కున అక్కడినుండి ప్రక్కగదిలోకి వెళ్ళి అడ్డమున్న అలమారు తలుపు తెరచి వెళ్ళి తెరిచి తిరిగి మూసింది....తిరిగి అతను నిలబడ్డ హాల్లోకి తిరిగివచ్చి వంటగదివయిపు పారజూస్తూ అతనివయిపొకసారి ఓరగా చూసింది.

చలపతికి వంటగది దరిమిలాకి అడుగులువేసే దమ్ము లేవు. అటు ప్రక్క మూడు భాగాల వాళ్ళకి ఉమ్మడిగా ఒకటేవరండా, వరసగా వంటగదులూను. అతనిలోని కాముడు జారుకున్నాడు. అదును కనిపెట్టిన అరుంధతి ఒక్కంగలో గడపదాటి వంటగది తలుపు తెరిచి లోపలికివెళ్ళి అలమారులో గిన్నెలను సర్దటం ప్రారంభించింది.

ఐదునిముషాలకి తిరిగివచ్చిన వెనుక తీరుబాటు చిక్కినదానిలా చలపతి ముందుగా ఒక కుర్చీలొకుక్కని కూర్చుని పమిటకొంగుకి చేతులు తుడుచుకుంటూ.

'ఊః ఇక చెప్పండి?'అంటూ నవ్వింది అరుంధతి.

తన భావాలను చేతల్లో తప్ప చూపలేని అర్భకుడు చలపతి చేతిగడియారంలోకి చూసుకుని నిరాశగా నిట్టూర్పుతూ నీరసంగా పైకి లేచాడు వెళ్ళటానికి.

ప్రాధేయతో మరేదో తెలియని విధంగా మొహంపెట్టి అతని వయిపు చూస్తూ అతనికన్నా ముందుగానే వీధి గడపదాటి పై మెట్టుమీదికొచ్చి నిలబడిందామె, అతనొచ్చినప్పుడల్లా సాగనంపటానికామె నిలిచే చోటది.

బుద్ధిమంతుడిలా మెట్టుదిగి వెళ్ళాడతను.

చూరు క్రీనీడలో ఒంటరిగా మిగిలిపోయిన అరుంధతి మొహానికి ఈదరగాలి రివ్వన కొట్టుకొంది. ఆమె పెదవులు పంటిక్రింద బిగువుగా బిగిసినవి. 'చలివలన కాదు' తన దుర్గతికి చేసేదిలేక.

గదిలోకొచ్చి దిండుకి తల ఆన్చుకుని బావురుమని యేడ్వాలనుకున్నది కాని వీలు కాదు 'తను ఏడ్వలేదు. ఏడ్వడాని కసలు అర్హతే లేదు.'

ఏడ్పురానిగుండెలు శృతిమించి శబ్దం చెయ్యటం స్పష్టంగా వినిపిస్తున్నది. కన్నీరు చిందని కనులు మంటల్లాగా ఆవిర్లు క్రక్కుతున్నవి. అందమైన అరుంధతి తన అద్భుతమైన నటనని—తన జీవితగమనాన్ని మంొక పునశ్చరణచేసుకుని చూడటానికి ప్రయత్నించింది. ఆమెలో మిగిలింది త్రీపి గుర్తయినా బాధకథైనా అదే

మెం అందుక అంగ చూసుకున్నది.

* * *

కాలానికి కళ్ళేలు బిగించటంచేత కావితనంతో కాలుజారింది అరుంధతి. కామంతో మూసుకుపోయిన కనులు తెరుచుకోవటాని కాబోట్టేకాలం పట్టలేదు పాపం. లోకం కోడిలాకూసినా, సాటివాళ్ళు కాకుల్లా పొడిచినా సహించి తలవంచిన ఆమెను దయతలిచిన దయానిధిని సంఘం కవ్వించింది ముందు. తరువాత హెచ్చరించింది. దయానిధి మాత్రం తరగని అభిమానంతో అరుంధతి మునిగివున్న బురదగుంటనుండి బయటికి రావటానికి సహాయపడ్డాడు.

'పాపం. పతనమయాడు' అనుకుని వృధాగా సానుభూతి చూపించింది సాటి సమాజం అతనిమీద.

వేటినీ లక్ష్యపెట్టని అలక్ష్యం కల దయానిధి అరుంధతికి తానెంతవరకు సహాయపడగలడో అంతగానూచేసి ఆ తరువాత తన దారిన పోయాడు.

దయానిధి పేరు తలచనిదే దీప మెలిగించుకోలేని దుర్బల హృదయిని అరుంధతి. ముళ్ళ కంచెను మించిన కుళ్ళు సమాజాన్ని ధిక్కరించి నిర్భీతిగా జీవించటం ఏమంత సబబుగా తోచని పెత్తందారు పెరుమాళ్ళయ్య పెద్ద కుమారుడు వెంకటేశం ఎందుకైనా మంచిదని ఓ చూపా వైపు వేసి కాపు సాగించాడు.

తనకొస్తున్న రోజువారి నాల్గు రూపాయలలోనూ అద్భుతంగా జీవించ నేర్చిన అరుంధతి, మంచితనం కొంతవరకూ చావని కొందరిలో బ్రతకటాని కాట్టే ప్రయాసపడలేదు అందరూ ఆమె గత చరిత్రని మరచి ప్రస్తుతాన్ని మెచ్చుకోవటం వరకూ వచ్చారు.

తన ప్రథమ ప్రయత్నానికి కలిగిన విజయానికి దయానిధి హృదయం తృప్తిపడింది. రెండవ ప్రయత్నంగా అరుంధతిని జీవిత పర్యంతం కాపాడాలని నిర్ణయించుకున్నాడు. అతని నిర్ణయాన్ని చాలామంది హర్షించినట్లు నటించినా, భగ్నం చెయ్యటానికి కూడా గట్టి ప్రయత్నాలు సాగుతున్నయి.

అరుంధతి కిప్పుడు గతం గుర్తే లేదు. అదంతా ఒక పీడకలగా తలపోసి తన భావి జీవితం కోసం కలలు కనటం ప్రారంభించింది. పెరుమాళ్ళయ్యగారింట ఆడపిల్లలిద్దరు హిందీపాఠాలు చెప్పించుకోవటానికి వస్తుంటారు కనుకను, ఆ కుటుంబంతో కొద్దిపాటి చనువున్నది. పెరుమాళ్ళగారు యాభయ్యవపడిలో వున్న పెద్దమనిషి గనుక అతను ప్రదర్శించే చనువుని అంతగా అపార్థం చేసుకొనేదికాదు అరుంధతి.

కూతుళ్ళిద్దరూ హిందీ మూడవ పరీక్ష పాసయ్యారని అరుంధతి వాళ్ళకు గురువుగారు గనుక సాయంకాలం అటు షికారు నుండి తిరిగివస్తూ బజారులో ప్రవేసించి గురుదక్షిణగా కొన్ని విలువైన అలంకరణ సరంజామాలతో అరుంధతి ఇల్లు చేరుకున్నారు.

ఆ దినం అరుంధతి చాల సంతోషంగా వుంది. ఎన్నడూ లేనంత బాగావుంది. దయానిధి ప్రయత్నం ఫలించింది. తనకు చెప్పనలవికాని మానసికోల్లాసంగా వుంది. తన దగ్గర ప్రయివేట్లు చెప్పించుకున్న ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండ పాసయ్యారు.

జడ చివరిపాయ అల్లుకొని వెనక్కివేసుకుంటూ ఉలిక్కిపడి వెనక్కితిరిగిచూసింది. పెరుమాళ్ళయ్యగారు నవ్వుతూ నిలబడి వున్నారక్కడ. చాలా సంతోషించింది అరుంధతి. తన యింట్లో వున్న ఒకే కుర్చీని తెచ్చి అతనికి వేసి గౌరవంగా కూర్చోమని కోరింది.

ఏం మాట్లాడాలో తోచని అతనికి గ్లాసెడు నిమ్మకాయ నీళ్ళు తెచ్చేందుకని లోపలికి వెళ్ళింది. ఆమె తిరిగి వచ్చేటప్పటికి చిన్న బల్లమీద చీర, పూలు. పౌడర్లూ పేర్చివుంచాడాయన. వాటిని చూడగానే గతుక్కుమన్న దామె హృదయం.

'అమ్మాయ్! ఇవి నీ కోసమే–తీసుకో. అమ్మాయి లిద్దరూ సినిమాకి వెళ్ళారు. ఇవ్వాళటి పనిని రేపటికి వాయిదా వెయ్యటం నాకు అంతగా చేతకాదు. అందుకని నేనే తీసుకొచ్చాను.'

అయిష్టంగా వాటివైపు చూసినా తీసుకోవటం మాత్రం తప్పలేదు అరుంధతికి. అప్పటికి కదలక అలాగే కూర్చుండిపోయిన పెరుమాళ్ళయ్యగార్ని సంశయించిందామె మనసు. చేతిలో నున్న వాటిని అలమరులోకి నెట్టి తలుపు నానుకుని, నేలలోకి చూస్తూ వుండిపోయింది చాలా సేపు.

'అదేమిటమ్మాయి! ఆ చీర కట్టుకొని పూలు జడలో పెట్టుకొని వస్తే కళ్ళతో చూసి సంతోషించాలని కూర్చున్నాను.'

పెరుమాళ్ళయ్యగారి అభిలాష అరుంధతికి కంపరం పుట్టించింది. కాని అంతరాత్మ ఒక ప్రక్కన నిర్భీతిగానే వున్నది. 'తండ్రి అంతటివారాయన. తన బిడ్డల కింత శ్రద్ధగా ప్రయివేటు చెప్పినందుకు సంతృప్తిగా తన పిల్లగా భావించి తననావిధంగా చూడగోరి వుండవచ్చని 'సరిపెట్టుకోక తప్పలేదు చివరికి.

తప్పదు మరి. నెలకి యాభై రూపాయల ఆదాయం వారిది.

పంచపాళీలోని తలుపులు ఓరగా వేసి వచ్చి గది తలుపులుమూసి క్రొత్త చీర మడతలువిప్పి పాతచీరని మేకుకు భద్రంగా వేసి లోపల లంగాని సరిచూసుకుని కొత్త చీర కట్టుచెంగు దోపుకుంటూ చటుక్కున గదిలోకి పంచలోకివున్న సగం మూసిన కిటికీవయిపు తలెత్తి చూసింది.

కాలం నేర్పిన పాఠాల్లో మొదటిది పురుష సమక్షాన్ని తనను తను మరువక పోవటం...చప్పున, స్విచ్ బోర్డుపైకి చేయిచాపి ఆర్పివేసింది లైటుని. కిటికీ లోంచి కాంక్షతో మెరిసే యాభైయేళ్ళ కామపిశాచి కళ్ళు ఆమెను సిగ్గుపడేలా చెయ్యలేదు — కాని — భయాన్ని రగిల్చి వదిలాయి...పెరుమాళ్ళయ్య మోతుబరేగాక పలుకుబడిగల పరమ దుర్మార్గుడని వినికిడి...

'నిజానికి వాళ్ళమ్మాయిలలో వున్న మొద్దుతనాన్ని పోగొట్టి ఏచదువులూ అబ్బని వాళ్ళకి హిందీలో ప్రవేశం కలిగించగలిగింది అరుంధతి... అందుచేతనే పెరుమాళ్ళయ్యగారు అరుంధతికి సమాజంలో కొద్దిచోటు చూసిపెట్టారు...సంఘంలోని బడాపెద్దలు అరుంధతి నొకచూపు చూడాలనుకున్నా వీలుకాక తోకముడిచిన తోడేళ్ళులా వెనక్కి తగ్గారు...

కట్టుకున్న చీరని పాముని విదిలించినట్లు విదిలించి పారేసి పాతచీరని తడిమిలాగి ఎలాగో చుట్టబెట్టుకుని లైటువేసి. అదురుతున్న గుండెలతో గదిలోంచి బయటపడింది అరుంధతి...

పెరుమాళ్ళయ్య కళ్ళు నిరాశగా

చూశాయి అరుంధతిని: 'అతడ్నెలాగైనా మంచి మాటలతో సాగనంపాలని ఆలోచనలో పడింది అరుంధతి...

'అదేమిటమ్మాయ్! కట్టుకోకుండానే తిరిగొచ్చావ్?...అంటున్న పెరుమాళ్లయ్య గార్ని 'నేనొకేళ పొరబడినానేమో'అన్నట్లు చూసింది...

'అది కాదండీ! నాల్గు రోజుల్లో నా పుట్టినరోజు వస్తుంది. అప్పుడింత మంచిచీర ఎలాగా కొనలేనుకదాని...'అనుకోకుండా దొరికిన అబద్ధాన్ని వుపయోగించుకుందామె.

'ఓహో! అయినా అప్పుడు మరొకటి కొనుక్కుందువుగా! 'సరే... నీ పుట్టిన రోజునకలగా మాఇంటికి వచ్చేయమ్మాయ్!'

పెరుమాళ్లయ్యగారు ఏదో చెప్పుకు పోతున్నారేకాని తను వినలేదు అరుంధతి... ఆమె కళ్లు కిటికీలో గిర్రురా తిరుగుతున్న గడియారం పెద్దముల్లు మీదుంది—

'దయానిధి... నా హృదయంలో పూజలందే దయానిధి... దయానిధి...'

అరుంధతి మనసు మూగగా గొణిగింది..

టంగున ఏడు గంటలు కొడుతూంది ప్రక్కభాగంలోని గోడగడియారం. అరుంధతి గుండెలు లయకలుపుతున్నవి...అప్రసన్నంగా వున్న ఆమె చర్యలను చూసి పైకి లేచారు పెరుమాళ్లయ్యగారు.

'అమ్మాయ్! తప్పకుండా వస్తావుగా?

నలిగిన గులాబి

అంటూ బయటికడుగువేసిన పెరుమాళ్లయ్య వయిపు గౌరవంగా కృతజ్ఞత మెరిసే కళ్లతో చూసింది. ఆయన కారు కదిలే వరకు గుమ్మంలో మొహమంతా చిరునవ్వు పులుముకుని నిలబడిపోయిన అరుంధతిని— సూదుల్లాంటి ఓరచూపులతో గమనిస్తున్నాడు ఎదిరింటి కుర్రాడు గుర్నాథం... గమనించిన అరుధంతి ఒకసారటు అసహ్యంగా చూసి లోపలికి రాబోతూ తననే సూటిగా చూస్తున్న ప్రక్కింటి పిన్నిగార్ని చూసి గతుక్కుమన్నది ''ఎవరొచ్చి వెళ్లినా 'మొగాళ్లయితే యిక చెప్పనే అక్కర్లేదు' తప్పనిసరిగా సంజాయిషీ యిచ్చుకోవాలి అరుంధతి'' అది ఆమె ప్రారబ్ధం. ఆమెపైవున్న ముద్రని కప్పుకోవటానికామె పడే పాట్లలో అదొక అవస్థ. పెరుమాళ్లయ్య కదా ఇంటికొచ్చింది...

'ఉహూ! పిన్నీ! వాళ్లమ్మాయిలిద్దరూ పాసయ్యారని—పాపం ఆయనకి చాలా సంతోషమేసి.........'

చెప్పటానిక్కూడ వ్యవధిలేదు అరుంధతికి నోటిలోనిమాట నోట్లో వుండగానే వీధి లైటుక్రింద ఒక మొగ ఆకారం కనిపించిందామెకు.

'వస్తాను పిన్నీ! దయానిధిగారు వస్తున్నట్లున్నారు' అంటూ లోపలికి వరుగెత్తి గోడకి కొట్టివున్న అద్దం ముందు నిలబడి జుట్టు సరిదిద్దుకుంటూ వుండిపోయింది.

అతను లోపలికి రావటము వీధి తలుపులు దగ్గరగా చేరవెయ్యటమూ అరుంధతిని అద్దం ఎదుటినుండి ప్రక్కకి తిరిగేలా చేశాయి. దయానిధి ఏవేళలో వచ్చినా అలా చెయ్యడు. వస్తూనే గాలికోసం తలుపులు విశాలంగా తెరిచి వుంచటం అతని అలవాటు.

అరుంధతి గుండె ఆగిపోతుందేమో అనే సంశయంతో అరచేయి అదుముకుంటూ గోడకి చేరబడింది. ఆమె నిస్సహాయపు చూపులను గమనించిన అతను అదే అదునని చొరవగా ముందుకొచ్చి — గోడనానుకున్న ఆమెను బిగువుగా. 'గాలి పీల్చేందుకు కూడ అవస్థపడే విధంగా' గుండెల కదుముకున్నాడు.

హటాత్పరిణామానికి అరుంధతిలో సర్వశక్తులు నసించిపోయాయి. తనను అసహ్యకరంగా అతుక్కుపోతున్న శరీరాన్ని ప్రతిఘటించే శక్తిలేదు సరికదా, ఆమె కావాలనే అతనికి అనువుగా వొదిగిపోయిందనే భ్రాంతి పుట్టించింది.

ఐదునిమిషాల తరువాత కోలుకున్న అరుంధతి వివేకం. 'తనను అసభ్యంగా ఆక్రమించుకున్న వ్యక్తిని బలంగా గోడ వయిపు నెట్టింది.'


'పకపకా నవ్వాడతను.'

'మొత్తంమీద ఆడదాన్ననిపించుకున్నావే పిల్లా! ఏమిటో అనుకున్నాను, ఆ...... భలే!...'

దోసెడు గులకరాళ్లు ఖాళీ డబ్బాలో పోసి గులకరించినంత భీకరంగా నవ్వాడు అరుంధతిచే నెట్టబడ్డ అధమాధముడు.

'భయాన్ని పూర్తిగా మరచిపోయిన అరుంధతికి. భీకరమైన కామం రూపు దాల్చిన పెరుమాళ్లయ్య పెద్దకొడుకు వెంకటేశం నవ్వు నిలువునా వణికేలా చేసింది. కనిపించని అన్నిదేవుళ్లకి మొక్కుబళ్లు చెల్లించుకుంటూ ఆపాటికి రావలసిన దయానిధి ఇకనైనావచ్చి నాకీ బాధాకర వ్యవస్థనుంచి విముక్తి కలిగించడా?' అనుకుంటూండిపోయింది.

బలమైన వెంకటేశం చేతులొకసారి విదిలించుకుని అరుంధతికి దగ్గరగా



వచ్చాడు. అవసరమైతే నలుగురినీ బిగ్గరగా అరిచి పిలవటానికూడా తాహతులేని స్థితిమంతురాలామె ఒకవేళ అలా పిలిచినా వెంకటేశాన్ని చూసి సాహసించి లోపలి కొచ్చి 'అదేమని' ప్రశ్నించే ధీరుడాపేట మొత్తంలో లేడు. పైగా ఈమె పాత జీవితాన్నెత్తి చూపటానికి ఇన్నాళ్లకు వాళ్ళ కవకాశం చిక్కినందుకు సంబర పడతారు.

అరుంధతి మనసు పరిపరివిధాల పోతూంది. ఏం చెయ్యాలో తోచని స్థితిలో కళ్లనిండా నీళ్లతో రెండుచేతులూ జోడించి అతనివయిపు దీనంగా చూస్తూ మూగగా వుండిపోయింది.

'ఎందుక్కన్నీళ్లు పెడతావ్? ఏం నేను మా నాన్నకన్నా తీసిపోయినవాడినా?...ఆ...'

'బలే జాణవే పిల్లా! నీ సంగతి తెలిసినా చూసీచూడనట్టూరుకున్నాను కాని ఇక వూరుకోలేనమ్మాయ్! ఈ ఊళ్లో నాకు నచ్చినదెవతైనా వుందంటే డబ్బుకి వచ్చిందా సరేసరి, లేపోతే, మన బలం వుండనే వుంది.'

'ఊ చెప్పు' నీకేం కావాలి? డబ్బా!...'

....

'ఇదిగో చూడు అరుధంతీ! అనవసరంగా ఆలస్యం చెయ్యకు. నా కదే కిట్టదు... నీకేం కావాలో చెప్పు?'

'వెంకటేశంగారూ! మీ చెల్లితో సమ మైనదాన్ని నన్ను క్షమించి వదిలి వెళ్ళి పొండి.'

ప్రాధేయపడింది అరుంధతి.

'మరోకసారి అతి నిర్లక్ష్యంగా నవ్వాడు వెంకటేశం.'

'ఈ ధర్మపన్నాలు నా ఒక్కడిదగ్గరేనా పిల్లా! మానాన్న నేనెరిగుండగా పట్టుమని పదిరూపాయ లెవరికి బహుమానంగా ఇవ్వగా చూళ్లేదు. నీ కోసం ఏం కొని తెచ్చాడో మా డ్రైవరుగాడు చెప్పాడులే ... నాదగ్గ రెందుకుగాని దాపరికం...బేరముంటే తరు వాత చూద్దాం. ముందురా! ... ఊ... పెంకితనం నాదగ్గర ప్రమాదం రా!'

'నన్ను విడిచి పెట్టు, మీనాన్నకిచెప్తాను ఊ:' ఏడుస్తూనే బెదిరించి చూసింది అరుంధతి. కాని అతని బలమైన చేతుల్లో అబల నిస్సహాయంగా నలగటంకంటె గత్యంతరం లేదు ఆమెను. ఎవరూ ఆదుకునే

శాళగ్లన్నా లేకపోయినా, ఆమె ప్రవర్తనను సంస్కరించిన దయానిధిని హృదయ విదారకంగా పిలిచింది రమ్మని. అతడాపరిసరాలలోలేడని తెలుసు. అయినా అతనిపేరుతో బిగ్గరగా రెండుసార్లు పిలిచి ఇక శక్తి లేక నిస్సహాయంగా అతని పశుబలానికి లొంగిపోయింది.

పైశాచికానందంతో ఆమెను పువ్వును నలిపినట్లు నలపటానికి ఆయత్తమౌతున్న వెంకటేశానికి తల దిమ్మెక్కిపోయే దెబ్బ తగిలింది తలమీద. అతడు తల విదిలించుకుని వెనక్కి తిరగబోతుంటే మరొక దెబ్బ నుదుటికి తగిలింది. కంటిచూపు నోటిమాట లేకుండా నేల కరుచుకున్న వెంకటేశాన్ని దాటుకుంటూ నేలమీద చిందరవందరగా పడివున్న అరుంధతిని ఆప్యాయంగా లేవనెత్తాడు దయానిధి.

రక్తం స్రవిస్తున్న వెంకటేశాన్ని ఆ పరిస్థితిలోవున్న తనను తల్చుకున్న అరుంధతి దయానిధి కాళ్ళదగ్గర స్పృహతప్పి కుప్పకూలిపోయింది.

అప్పటికి కిటికీలదగ్గర, గుమ్మాల దగ్గరా చేరి తమాషా చూస్తున్న ఇరుగు పొరుగువారిలో ఒకరు వెళ్ళి పోలీసులకు 'ఖూనీ' జరిగిందంటూ ఖబురందించారు. అరుంధతికి ఉపచారాలు చూస్తున్న దయానిధిని పోలీసులు పలుకరించారు.

అరుంధతి తేరుకునేసరికి, వెంకటే

నలిగిన గులాబి

శాన్ని అంబులెన్సులోనూ దయానిధిని పోలీసువేన్‌లోనూ పట్టుకు వెళ్తున్నారు. ఒక్కవుదుటున దయానిధి దగ్గరకు వెళ్ళి కన్నీళ్ళ మధ్య అతన్ని చూసిందామె.


ఆప్యాయంగా ఆమె కన్నీళ్ళు తుడిచి కదలబోతున్న పోలీసువేన్‌లో కూర్చున్నాడు దయానిధి. ములుకుల్లాంటి విమర్శలు రకరకాల వ్యంగ్యాలు వింటూ అలాగే రాతిబొమ్మలా నిలబడిపోయింది అరుంధతి.

ప్రక్కింటి రామయ్యపంతులు మాత్రం ఆమె మండే మనసు నర్థం చేసుకొని ఆమె వుంటున్న భాగంలోకి నడిపించుకుని వెళ్ళాడు. లోపల హాల్లోకి వచ్చాక రామయ్య పంతులు కాళ్ళ దగ్గర కూలబడి బావురుమని యేడ్చింది అరుంధతి. ముసలి వయసులో రకరకాల అనుభవాలు జీర్ణించుకొన్న పంతులు మవునంగా వుండే చేసంజ్ఞతో ధైర్యం కలిగించి ఆమెకూరట కలిగించాడు.

చాలా సేపటికి తేరుకున్న అరుంధతి—పంతులుగారి వైపు అతి దీనంగా చూస్తూ అడిగింది—

'బాబాయ్! నే నేమైపోయినా ఫరవాలేదు కాని దయానిధిగార్నెలా రక్షించేది?'

'చూడమ్మా! న్యాయానికి ఒకప్పుడు కాకపోతే మరొకప్పుడయినా మంచి జరగక



పోదు. నాకు తెలిసినవాడే ఒక ప్లీడరున్నాడు — చిన్నప్పుడు నాదగ్గర చదివి వృద్ధిలోకి వచ్చినవాడు, నా అంతట నేనడిగితే కాదనడు. రేపు తెల్లవారాక నా వెంట రా తల్లీ! నీకు ఉపకారం చేసిన దయానిధికి నే నింతకన్నా చేయగల సహాయం లేదు.'

పంతులుగారికి చేతులు రెండూ జోడించి, కన్నీళ్ళతో అలాగే చూస్తూ వుండిపోయింది అరుంధతి. తన యింటికి వెళ్ళిపోతూ ఉత్తరీయంతో కన్నీళ్ళు తుడుచుకున్నారు రామయ్యపంతులు.

ఎప్పుడు తెల్లవారుతుందాని కళ్ళలో దీపాలు వెలిగించుకొని ఆ రాత్రంతా అతి కష్టంమీద నెట్టుకు రాగలిగింది అరుంధతి. పంతులుగారు పిలవగానే ప్లీడరింటికి వెళ్ళింది.

'అబ్బాయ్ చలపతీ! నేనంటే నీకున్న గౌరవమే ఈ మేలు చెయ్యమని అర్థిస్తూందోయ్! ఆడపిల్ల—పైగా నలుగురిలోనూ వెలివేయబడ్డ దౌర్భాగ్యురాలు. కాస్త న్యాయంగా పోయేవాడివి నీవు...కాస్త సహాయం చెయ్యి,'—

అంటూ చలపతిని అర్థించారు పంతులుగారు. కన్నీళ్ళ మధ్య ప్రార్థనా పూర్వకంగా చూస్తున్న అరుంధతిని పరికించి చూశాడు ప్లీడరు చలపతి.

అంగీకారంగా తలవూపిన చలపతిని నిండుమనసుతో 'చల్లగా బ్రతకమని దీవిస్తూ, బ్రతుకుతెరువుకోసం ప్రైవేట్లు చెప్పుకునేందుకు వెళ్ళిపోయారు పంతులుగారు. అప్పటినుండి నెలదినాలుగా చలపతి అరుంధతి ఇంటికి అవసరార్థం రావటం జరుగుతోంది.

నెల గడిచినా కేసు విషయ ఏమవుతుందో ఏమిటో అర్థంకాని అరుంధతికి ముందు నుయ్యి వెనుక గొయ్యిగా తయారయాయి సమస్యలు. 'మూడుసంవత్సరాల తరువాత దయానిధికి తన ఇష్టాన్నిచెప్పి అతనికోరిక ప్రకారం అతనికి చరణదాసిని కావాలనుకున్న ఆమెకి తిరిగి పాతరోజులు వెంట తరమటం ప్రారంభించాయి. దయానిధిని రక్షించాలంటే అటు ప్లీడరు దాహం తీరాలి. ఇటు పెరుమాళ్ళయ్య తను కోరింది యిస్తే తప్ప తన కొడుకుని దారికి తెచ్చి కేసు కొట్టేసేలా చెయ్యనన్నాడు. అటు

కేసు వుపసంహరించుకోవాలంటే నువ్వు నాకు కావాలి! అప్పుడసలు సమస్యే లేదు. నేను తొందరపడ్డానని కోర్టులోనే చెప్తాను 'మరి నీ యిష్టం' అంటున్నాడు వెంకటేశం.

'ఎవరిమాటలూ నమ్మి మోసపోకు నీకు నేనున్నాను' అంటున్నాడు చలపతి. పంతులుగార్నిబట్టి అతనికే ప్రాముఖ్యమివ్వటానికి నిశ్చయించుకొంది అరుంధతి.

*　　　*　　　*

గతమంతా కళ్ల ముందు నిలిస్తే చలించిపోవటం జరగలేదు అరుంధతికి. ముళ్లకంపలో చిక్కుకున్న పట్టుబట్టవంటి తన జీవితాన్ని అతికష్టంమీద విడిపించాడు దయానిధి. అలా విడిపించటంలో అతను అదే ముళ్లకంపలో పడ్డాడు. అతడు వెలికి రావాలంటే మళ్లీ అదే ముళ్లకంపలోకి మళ్లీ తనే ప్రవేసించాలి...అంతే.

ఇక ఆలోచించలేకపోయింది అరుంధతి. మరునాడు ఉదయమే చలపతిని కలుసుకుని తాడోపేడో తేల్చుకోవాలని... అవసరమైతే ఇన్నాళ్లుగా తను శ్రమపడి సంపాదించుకున్న 'పరువు' అనే దాన్ని వదులుకోవాలని నిర్ణయించుకున్నది.

మరునాడు చలపతి కోర్టుకి వెళ్లేందుకు గంటముందు వెళ్లింది... మేడమీదున్న తన ఆఫీసురూంలో కూర్చోమని కాస్సేపట్లో పైకొచ్చాడు చలపతి...

'దయానిధిని ఎక్కువ శిక్ష పడకుండా కొద్దిపాటి జరిమానాతో నీకు దక్కేటట్లు చెయ్యాలంటే ఒక్కటే నువ్వు చెయ్యాల్సింది వుంది అరుంధతీ!'

చలపతి వక్రంగా పలికే పెదవులనూ—దాహంగా చూస్తున్న అతని కళ్లని, నిర్నిమేషంగా చూసి తల దించుకున్నది అరుంధతి. శృతిమించిన చలపతి అరుంధతిని సునాయాసంగా లోబరుచుకోవటానికిదొక్కటే సాధనం. 'తనకోసం పాటుపడిన దయానిధి జైళ్లపాలు కాకుండా వుండటం.'

పగలనక రాత్రనక రక్షణకోసం తన ప్రతి రక్తకణాన్ని వెచ్చిస్తూ దాచుకున్న పోగా మిగిలిన సౌశీల్యాన్ని లంచంగా చలపతికి అందించి 'మలినమైన శరీరంతో' ఇల్లు చేరుకుంది అరుంధతి. అభయమివ్వబోతున్న చలపతిని అసహ్యంగా తలుచుకోవటంకన్నా ఆ అబల చెయ్యగలిగినది లేదు.

పెరుమాళ్లయ్యగారి పెద్ద నౌకరు అందించిన చీటీ చదువుకుని పేలవంగా నవ్వుకుంటూ నౌకరువెంట పెరుమాళ్లయ్యగారి విశ్రాంతి మందిరంలో ప్రవేశించింది అరుంధతి...

'చూడమ్మాయ్! నేను అనుభవంమీద చెప్తున్నాను. నామాట గనుక వినన్నావంటే మావాడ్ని నిముషాల్లో వప్పిస్తాను. అంతగా వాడు కాదంటే ఆస్తి దక్కదని బెదిరిస్తాను...ఊ...ఏమనుకున్నావ్ పెరుమాళ్లయ్యంటే? నువ్వెంతమంది ఫ్లీడర్లను పెట్టుకున్నా నా తరవాతే...ఆలోచించుకో!'

'అరుంధతికాయనమాటలు సవాలుగానే కాదు; ఆశాజనకంగానే కనిపించాయి. పతనమైన పతంగాన్నెంత బాగు చేసినా క్రొత్తగా తయారవదు. దయానిధినా వుచ్చులోంచి విడిపించటానికెంత పతమైనా ఫరవాలేదు. ఒకసారి పతితనైనా పదిసార్లు పతితనైనా...ఒక్కటే...అనుకుంటూ సోఫాలో కూర్చున్న అరుంధతి భుజంమీద చెయ్యివేసిన పెరుమాళ్లయ్యగార్కి—ఆటంకం లేకపోయేసరికి ఆయనలో ముసలివాంఛలు మొసళ్లలా కోరలు చాచాయి.

రేకులు నలిగిన గులాబికి అరుంధతికి క్షణమాత్రం భేదం లేదు. వాడిగా కోరగావున్న ముళ్లమధ్య అందంగా ఆహ్లాదకరంగా పూచిన అందాల గులాబి—అరుంధతి అతిహీనంగా వాడిపోయింది.


లోకం పోకడ తెలియక కాలుజారిన అరుంధతి అనుభవం నేర్పిన పాఠాలు చదివి కూడ దయానిధికోసమని ఇంకా కాలు జారుతూనే వుంది.

ఇల్లుచేరిన అరుంధతి ఆకలికూడ తెలుసుకోలేని స్థితిలో నీరస స్థితిలో వాలుకుర్చీలో చేరబడి కళ్లుమూసింది. 'రేపే వాయిదా! పెరుమాళ్లయ్య తననుండి తీసుకున్న లంచానికి ఎంతవరకు 'సహాయం చేస్తాడో!' అనుకుంటూంది. చలపతిరావు మాటలమీద నమ్మకం పూర్తిగాపోయింది. ఇక పెరుమాళ్లయ్యే చెయ్యాలి యేం చేసినా.

అరుంధతి కళ్లలో కాంతిలాగే ఇంటా బయటాకూడ కాంతి తరిగి చీకటి క్రమ్ముకున్నది. ప్రక్కింట్లో గోడగడియారం అలా గంటలు మ్రోగించుకుంటూనే తిరిగిపోతున్నది. అలవోకగా నిద్రపోతున్న అరుంధతికి అడుగుల చప్పుడు కనులు తెరిపించాయి. ఎదురుగా నిలబడ్డ వెంకటేశాన్ని చూసి అప్పటిలా బెదిరిపోలేదామె. సరిగా కూర్చుని అతన్ని చూస్తూంది.

'ఇదిగో అరుంధతీ! మానాన్న ప్లాను నామీద పనిచేస్తుందనుకుంటున్నావేమో హూ! ఈ వెంకటేశం పట్టింది బంగారం కావాల్సిందే ఏమనుకున్నావో! నువ్వు నాదానివైతేనే రేపు 'శిక్షలేకుండా' దయానిధి బయటపడేది.'

'ఇదిగో చూడు అరుంధతీ! నేనడిగిందే మన్నా దొరకనిదా... తరగనిదా...చెప్పు?...



నలిగిన గులాబి

ప్లీడరుగాడికంటె మా మునలాడికంటె
సిపోయానా చెప్పు ?'

వెంకటేశం మాటలు మరి వినపడటం
ానేశాయి అరుంధతికి 'ఎవరికి చెప్పనని
ట్టేయించుకున్న చలపతి ఏమీ చెప్పనిదే
ఈ వెంకటేశానికి తెలియటం అసంభవం.
వ్వుకుంది అరుంధతి

'పరాయి ఆడదాన్ని అనుభవించిన చాలా మంది మొగాళ్లు అది దాచుకోవటం ఒక తప్పుగా పరిగణిస్తారు పైగా తమకోక ఆడది లొంగిపోయిందని చెప్పుకోవటం వాళ్ల పురుషత్వానికొక ఘనతగా కూడా అనుకుని తప్పనిసరిగా చెప్పుకుంటారు

పేలవంగా నవ్వే అరుంధతి పెదవులను చెంపలను పదేపదే తాకుతూ అంగీకారం కోసం యెదురుచూస్తున్నాడు వెంకటేశం.

'చూడు వెంకటేశం! దయానిధి తరుఫున మాట్లాడి నీ అంతట నువ్వే పొరపాటుచేసినట్లు ఒప్పుకుంటావని నాకు నమ్మకమేమిటి ?' తెలివిగా ప్రశ్నించిందామె

'ఆడినమాట తప్పేవాడినికాదు అరుంధతీ నేను— కావాలంటే కాగితం తెచ్చుకో చేతివ్రాత వ్రాస్తాను'

వెంకటేశం చెప్పినట్లే కాగితంమీద వ్రాయించి సంతకం పెట్టించుకున్నది అరుంధతి తేలికగా నిట్టూర్చిందామె.

'ఇక దయానిధికేమీ శిక్షపడదు రేపు కోర్టులో వెంకటేశం తన పొరపాటు ఒప్పుకోకపోయినా అతను తనకు స్వహస్తాలతో వ్రాసిచ్చిన వాక్యాలు చాలు అతను బయటికి రావటానికి

వెంకటేశం తనకు ఇష్టమైనంతసేపు అరుంధతి ఇంట్లో అరుంధతితో ఆమె ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా గడిపేసి 'మళ్లీ రేపు కలుద్దామం'టూ వెళ్లిపోయాడు

ప్రాణమున్న ప్రతిమలా పతితురాలు అరుంధతి తెల్లవారేవరకు కంటిమీద కునుకు లేకుండగడిపి కోర్టు వేళకి అక్కడికి చేరుకున్నది ఆమె కన్నా ముందు చేరుకున్న పంతులుగారు చాలా ఆందోళనగా చలపతితో మాట్లాడుతున్నారు చలపతివయిపు అసహ్యంగా చూసి లోపలికి వెళ్లిపోయింది అరుంధతి.

* * *

'అరుంధతీ! నువ్వు కాదన్నా నీకోసం నేను అలమటిస్తుంటే ఇంత జరిగాక నన్ను కాదని వెళ్లిపోతున్నావ్ ఎందుకిలా మారిపోయావ్ ?'

దయానిధి గొంతుకలో గరగర మంటున్న దుఃఖం అరుంధతి గుండెలను రంపంలా పరపర కోస్తుంటె రైలు కమ్మీలను గట్టిగా పట్టుకుని ఇంజను పొగలోకి చూస్తూ నిలబడిపోయింది అరుంధతి.

'అతనికి తెలీదు జైలు శిక్షపడకుండా యెలా విడిపించబడిందీను తను అతన్ని



నైఫెల్డ్ ఉక్కుతో ఇటలీ టెయిలర్ రాజేన తయారు చేసిన గౌను (యు.పి.ఎస్.—డాడ్)

భర్తగా అందుకునే సమయంలో తిరిగి అధః పాతాళానికి అణగ|దొక్కబడింది—ఆ సంగతి అతనికి తెలీదు. తను పడుపు వృత్తిని చేపడితే తప్ప అతనికి మోక్షం కలగదనే సంగతి పదుగురినోట వింటూ అతనికి భార్య కావటం అసంభవం

'అందుకే...అందుకే అతనంటే తన కెంతమాత్రం ప్రేమలేదని అతన్ని నమ్మించింది కాని అతనెందుకో తన మాటలు పూర్తిగా నమ్మటం లేదు అందుకే తనెంత చీదరించుకున్నట్లు నటించినా, ఇంకా రైలువరకూ వచ్చి .ఇంకా ఇంకా ప్రాధేయపడుతున్నాడు'

'దయానిధిగారూ ! ఆడదానికి కూడా మనసుండదనుకుంటున్నారా? మీరంటే నాకు గౌరవమే. మీ సహాయం మరువలేను—కాని—మిమ్మల్ని శారీరకంగా కాంక్షించలేను అంతే కాదు భర్తగా అసలు ఆలోచించనే లేను నన్ను క్షమించండి నన్ను వెళ్లనివ్వండి—సెలవ్!'

'మోసం. నన్నెందుకిలా చిత్రవధ చేస్తావ్ అరుంధతీ!'

'అరుంధతీ! ఇలా నాలాంటివాళ్ల జీవితాలతో చెలగాటాలాడకు. వెళ్లు...వెళ్లి ఇకనైనా బాగా బ్రతుకు.. వెళ్లు'


బాధగా అనేసి మొహం ప్రక్కకి తిప్పుకున్నాడు దయానిధి రైలింజను గుండెలు దద్దరిల్లేలా ఫీంకరించి చక్రాల్ని కుదుపుకుంటూ వేగాన్ని పుంజుకోవటం ప్రారంభించింది.

నవ్వింది అరుంధతి నవ్వే పెదవుల వెనుక బాధగా రోదన సుళ్లు తిరుగుతూంది. కన్నీళ్ల మధ్య దయానిధిరూపం క్రమంగా కరిగిపోతూంది ఎన్నో యుగాల అనుబంధంలా తలపింపచేసే తమ అనుబంధం—ఈనాటికి ఈ విధంగా ఈ రైలు దూరంగా లాగి త్రెంచుతూంది.

'వెళ్తున్నాను దయానిధి ! నువ్వంటేనే నాకిష్టం ! కాని కాలం పాములా వెంటబడి క్షణక్షణం కాటు వేసే నన్ను మాత్రం భార్యగా కోరుకోకు... వెళ్లు ... సుఖంగా నువ్వే బ్రతుకు.'

అరుంధతి మూగమనసు బాధగా రోదించింది ●

ఫాదర్ హెచ్. సాంతపావ్



1968 వరకు భారతప్రభుత్వ వృక్షశాస్త్ర విభాగం (బొటానికల్ సర్వే) డైరక్టర్‌గా పనిచేసిన ఫాదర్‌సాంతపావ్ మన దేశంలో వివిధ ప్రాంతాలల్లోని వృక్ష సంపదని గురించి గత 30 సంవత్సరాల నుంచి నిర్విరామంగా అన్వేషణలు జరిపారు వీటి ఫలితాలు 300 ప్రచురణలలో క్రోడీకరించబడ్డాయి. వీటిలో అనేక గ్రంథాలు కూడా వున్నాయి 'సామాన్య వృక్షాలు' అనే వీరి గ్రంథం 1966లో యింగ్లీషులోను, 1967లో హిందీలోను ప్రచురితమయింది మరాఠీ, బెంగాళీ, తమిళ భాషల్లో కూడ ప్రచురించబడుతోంది యింతేకాక ఫాదర్‌సాంతపావ్ యూరప్‌లోని ఆల్ప్స్ పర్వతాలమీద, బెలూచిస్తానులోను కూడా వృక్ష జాతుల్ని గురించి పరిశోధించారు ఈ అన్వేషణలన్నింటిలోను వీరు లక్షకి పైనే మొక్కల్ని సేకరించారు

ఫాదర్‌సాంతపావ్ 1903 లో స్పెయిన్ దేశంలో పుట్టారు. 16వ ఏట జీసస్ సంఘంలోచేరారు స్పెయిను, లండను, యింక యితరచోట్ల ప్రాచీన, ఆధునిక భాషల్లో విద్యాభ్యాసం చేశారు

1927లో గ్రిగోరియన్ విశ్వవిద్యాలయం (రోమ్)లో తత్వశాస్త్రంలో పి హెచ్ డి తీసుకున్నారు. 1928లో భారతదేశం వచ్చి స్థిరపడపోయారు తర్వాత లండన్ యూనివర్శిటీ వృక్షశాస్త్రంలో పి హెచ్ డి తీసుకున్నారు రెండు సంవత్సరాలపాటు రాయల్ బొటానిక్‌గార్డెన్స్ (క్యూ, ఇంగ్లండ్) లో పనిచేశారు.

1940 నుంచి బొంబాయి సెంట్‌క్జావియర్స్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 1954లో భారతప్రభుత్వం బొటానికల్ సర్వేని పునరుజ్జీవింప చేయాలనే తలంపుతో ఫాదర్ సాంతపావ్‌ని ప్రధాన వృక్షశాస్త్రజ్ఞుడుగా నియమించారు 1961—68లో బొటానికల్‌సర్వే డైరెక్టర్‌గా పని చేసారు

మనదేశంలో వృక్షశాస్త్రజ్ఞునికి లభించగల సన్మానాన్ని ఫాదర్‌సాంతపవ్‌కి లభించాయి. 1962లో రష్యాలో పర్యటించిన భారత వృక్షశాస్త్రజ్ఞుల ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు 1964లో ఎడింబరోలో జరిగిన పదవ అంతర్జాతీయ వృక్షశాస్త్ర కాంగ్రెస్‌కి హాజరైన భారతప్రతినిధి వర్గానికి కూడా వీరే నాయకులు అనేక జాతీయ, అంతర్జాతీయ, విదేశీయ వైజ్ఞానిక సంఘాల్లో సభ్యులు

మనదేశ వృక్షసంపదని గురించి పరిశోధించవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది ఈ లక్ష్య సాధనకి ఫాదర్‌సాంతపావ్ చేసిన కృషి ప్రశంసనీయము.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.

వెలుగు నీడలు



యలమంచిలి ఝాన్సీలక్ష్మి

సీరియల్

జరిగిన కథ

రాజశేఖరం పెద్ద వ్యాపారస్థుడు సహృదయుడూ స్నేహశీలి అయిన అతని ఒక్కగానొక్క కుమార్తె అనుపమ అనుపమ కాలేజీ పాటల పోటీలో మొదటి బహుమతి గెల్చుకుంటుంది. అక్కడే ఆమె మధుమూర్తిని చూస్తుంది మధుమూర్తి తన ఆప్తమిత్రుడని కుమార్తెకు పరిచయం చేస్తాడు రాజశేఖరం మధు, వారింట్లో వుంటూ— అనుపమ అనురాగాన్ని రాజశేఖరం అభిమానాన్ని చూరగొంటాడు. రాధామాధవీయమ్ నృత్య నాటికలో అనుపమ రాధగా వేస్తుంది మధు తప్పనిసరిగా మాధవుడు కావలసివస్తుంది అనుపమ మనసునంతా ఆ మాధవుడే ఆవరించుకున్నాడు ఫారిన్నుంచి అనుపమ బావ విజయకుమార్ వస్తాడు. అతను ప్రవేశించినందు వల్ల అనుపమా మధుమూర్తుల ప్రణయానికి ఏమీ ఆటంకం కల్గలేదు మాధవి, మధుమూర్తులని చూసిన అనుపమ అపార్థం చేసుకుని కోపంతో వెళ్లిపోతుంది తన కథనంతా వివరిస్తూ మధుమూర్తి ఉత్తరం రాస్తాడు అనుపమకి సమయానికి వచ్చి అనుపమని విజయకుమార్ బారి నుంచి తప్పిస్తాడు మధు

6

రాత్రంతా అతడిచ్చిన పుస్తకం చదువుతూనే కూర్చుండిపోయింది. ఆ నవల పేరే ఎంతో నచ్చిందామెకు.

'మల్లెలూ — మనస్సులూ' ఎంత మృదుత్వం ధ్వనిస్తుందో! పేరుతోనే!' అనుకున్నదామె

కథలో లీనమైపోయిన ఆమెకు నిద్రైనా రాలేదు.

మనస్సంతా కథలో లీనమైపోయింది

'అనూరాధకూ, మేనమామ కొడుకైన ఆనంద్ బాబుకూ వివాహం జరిగింది ఇంజనీరు నెలకు ఆరేడు వందలు సంపాదించుకుంటున్నాడు

వెనుక నాలుగెకరాల ఆస్థి వుంది.

సంసారనౌక సుఖంగానే సాగిపోతుందని పెద్దవాళ్లు ఆశించారు

కానీ అనూరాధ జీవితాన అదృష్టం తీర్చరాని సమస్యతో ఎదురైంది. ఓ నాడు మనస్సు విప్పాడు అనూరాధ ముందు

తన కదివరకే వివాహమైనట్లేనసీ ఆమె పేరు అన్నపూర్ణ అనీ చెప్పాడు మరి తనతో ఎందుకు జీవితాన్ని ముడివేసుకున్నావని ప్రశ్నించిందామె.

అన్నపూర్ణది తమకులం గాదనీ, అందుకే తలిదండ్రులకు తెలియనీయకుండా రిజిష్టరు మారేజి చేసుకుందామనుకుంటున్నామన్నాడు. కానీ తల్లి ఆ వివాహం జరిగితే ఆత్మహత్య చేసుకుంటానన్నది. అందుకే అనూరాధను అయిష్టతతో వివాహమాడినట్లు తెలియజేశాడు.

మరిపుడు తానేమైపోవాలని ప్రశ్నించింది అనూరాధ.

ఆ విషయం ఆమెనే నిర్ణయించుకోమన్నాడా యింజనీరు తన నిశ్చయం మాత్రం మారదనీ, మరో వివాహం చేసికున్నా తనకు సమ్మతమేననీ, అందుకు తనమంచి ఏ ఆటంకమూ లేదన్నాడు

చదువుకున్న ఆ మూర్ఖుని నిర్ణయం ఆమెకు ప్రాణగండమైపోయింది. ఎవరికి, ఏమని ఆ గాథను విన్పించాలో తెలియకుండా పోయిందామెకు ఏ తీరమూ లేని తన జీవిత నావ పగిలి ముక్కలవడం తప్పదని నిశ్చయించుకుంది, నిరాశనిండిన హృదయంతో

పట్టణం కాపురానికని తీసికెళ్లాడతడు తల్లిపోరు పడలేక అక్కడ ఏనాడూ ఆమె కష్టసుఖాల్ని చూసిన పాపాన పోలేదు సరి

గదా విడాకులిమ్మంటూ ఆమెను బలవంతం చేయసాగాడు.

ఆ పరిస్థితుల్లో ఎవరెన్నిచెప్పినా అతని మనస్సు మారదని గ్రహించిందామె. ఒంటరిగా అంత బాధనూ మ్రింగి అపర్ణలా మనస్సును స్థిమితపరచుకోవాలని నిశ్చయించుకొంది.

కానీ ఎవరికోసం తాను జీవితాన్ని కొనసాగించాలో ఆమె కర్ధంగాకుండా పోయింది

చదువూ, సంస్కారమున్న భర్త తనను కాదని పరిత్యజించాడు!

తన మనస్సునూ మమతనూ పంచుకోడానికి మరే ప్రాణి లేదు! వింతైన సమస్య అగ్నిపర్వతంలా ఆమె హృదయంలో ప్రజ్వలించుతోంది. ఆశలన్నీ కలబోసి, మల్లెల పందిరినల్లుకున్న భావనాసౌధం నేల కూలిపోయింది.

ఓక్షణాన ఆమె మనస్సును రాయిచేసుకుని అనురాగం విలువ తెలియని భర్తతో అన్నది.

'మనకిక ఏ సంబంధమూలేదు' అని.

వింతటి అగ్నిగుండాలు రగులుతూండగా ఆమె తన విరక్తిని వెలిబుచ్చిందో భగవంతునికే తెలియాలి. ఏ ధైర్యంతో జీవితాన నిలబడాలని వూహించిందో ఎవరికీ చెప్పనూ లేదు, ఎవరి సహాయాన్నీ — సానుభూతినీ కోరనూ లేదు. కన్నవారికి రవ్వంతైనా తెలియనీయలేదు.

పదేళ్లు గడిచిపోయాయి.

అనూరాధ డాక్టరీ ప్యాసై దేవతా స్వరూపిణిగా నిలిచిపోయింది ఎందరి మనసుల్లోనో. గతంతో క్రుంగి కృశించిపోలేదామె, తన కెవరూ లేరని నిరాశతో జీవితాన్ని అంతమూ చేసికోలేదు.

ఆత్మవిశ్వాసంతో డాక్టరై వలుగురికీ ప్రాణదాత అయ్యింది. రాత్రింబవళ్లు రోగులతోనే గడిపివేస్తూన్న ఆ అనురాగమయి జీవితాన సుఖమన్న మాటే లేదన్న సంగతి ఎవ్వరికీ వూహకైనా అందని విషయంగానే వుండిపోయింది.

చల్లని వెన్నెల కురిపించినట్లు, చిరునవ్వుతో రోగుల హృదయాల్లో ఆశల్ని పునరుజ్జీవింపజేయడమే ఆమె ధర్మం.

కరుణాపూర్ణములైన ఆ రాగమయి నేత్రాల్లో ఆనందరేఖలు అనుక్షణమూ మెరుపులై తళుక్కుమంటూండేవి.

అంతటి దేవతకు జీవితాన తోడూ నీడా లేదన్న భావన రాగానే అందరి మనస్సులూ విలవిలలాడిపోయేవి బాధతో.

ఓనాటి సాయంత్రాన తూలుతూ అతి నీరసంగా, రివటలా వూగిపోతూన్న వ్యక్తి హాస్పిటలుకి వచ్చాడు.

మామూలుగా వూరూ, పేరూ మొదలైన వివరాలు వ్రాసుకుంటున్న అనూరాధ ఆ వ్యక్తి పేరు వినగానే విచలితురాలయ్యింది.



రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంప రాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల పయిన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణింప బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పంపగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత భద్రంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమంలో ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వెలుగనీడలు

చటుక్కున తలెత్తి చూసిందాతని వైపు.

వెంటనే కళ్లు దించుకుంది. హృదయం చివ్వుగా నిట్టూర్చింది.

అతడు తన భర్త, ఆనందబాబేనని గుర్తించింది.

ఒక్కక్షణం అవ్యక్తమైన ఆవేదనతో మనస్సు విలవిలలాడింది

ఆ వ్యక్తి ఎదుట వున్నది దేవతేనన్నంత ఆశతో తన పరిస్థితి చెప్పుకుపోతున్నాడు.

తన స్థితి శాంతంగా వింటున్నందుకు ప్రశంసించాడు. చేతిలో పైసా కూడా లేదన్నాడు. భార్యా బిడ్డలు లేరన్నాడు—

తలెత్తిందామె ఆ మాటలు వినగానే. కానీ అతనివైపు చూడాలన్పించక దృష్టి మరో వైపుకు మరల్చుకుంది.

వెంటనే లేచి నిల్చుని అన్నది ఏభావమూ వ్యక్తమవని స్వరంతో—

'మీరు పదో నెంబరు బెడ్ తీసికొండి—అన్నీ చూస్తారు హాస్పిటలు వాళ్లే' అతడు యింకా ఏదో చెప్పబోతూండగానే ఆ రూమ్‌లోనుంచి వెళ్లిపోయిందామె.

నమస్కరించాలని ఎత్తిన చేతులు అలాగే వుండిపోయాయి.

ఆ కరుణామయి సహృదయతకాతడు విభ్రాంతుడయ్యాడు.

రెండు నిమిషాల్లో ఓనర్సు వచ్చి బెడ్ చూపించింది. టెంపరేచరు చూసి మందిచ్చి ఏమైనా కావలసివుంటే బెల్ నొక్కమని చెప్పింది వెళ్లిపోతూ—

ఏ సిఫారసు లేకుండా, పైసా అయినా యివ్వకుండా యింత ఆదరణ పొందుతున్నందుకు అతని కాశ్చర్యంగావుందెంతగానో—

కానీ ఆ పరిచర్యా, ఆదరణల వెనుక అదృశ్యంగా ఓ దేవత వున్నదని అతనికి తెలియదు. ఆమె మనస్సు నవనీతమని అంతకన్నా ఎరుగడు.

అతి సామాన్యమైన ఆవ్యక్తి కావూహే రాలేదు.

డాక్టర్లు వస్తున్నారు! పరీక్షిస్తున్నారు! సలహాలనిస్తున్నారు—

కానీ ఆనాడు చూసిన ఆమె మాత్రం వచ్చినట్లు అన్పించనే లేదతనికి.

ఫలానా అని అడగడానికామె పేరు తెలియదే అని విచారించాడు. ఒక్కసారి ఆమెను చూడాలని అతని మనస్సు ఆతురత జెందసాగింది.

గుండెనొప్పితో—నీరసంతో—జ్వరంతో బాధపడుతూన్న అతని కామె వూహే శాంతిని ప్రసాదించుతోంది.

ఓ నెలరోజులా హాస్పిటల్లో కంటికి రెప్పలా, పసిపాపలా పరిచర్యలు చేశారు డాక్టర్లూ, నర్సులూ.

ఏవేళ కివ్వవలసిన మందు ఆవేళకే—ఎప్పుడివ్వవలసిన ఆహారపానీయాలు అప్పుడే!

ఎందుకంత ప్రాణపదంగా, జాగరూకత వహించి చూస్తున్నారో అతనికర్థంగాకుండా పోతోంది.

ఆరోజున డిశ్చార్జి చేస్తూ అన్నారు డాక్టర్లు—

'మంచి బలమైన ఆహారం తీసుకోవాలి! పక్షవాతం వచ్చే సూచనలున్నాయి—యీవూళ్లోనే డాక్టర్ అనూరాధ అన్న ఆమె బీదవాళ్లకు వుచితంగా వైద్యంచేస్తుంది. అక్కడ జాయినవ్వండి' అని.

అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి వాళ్ల సానుభూతికీ ఆదరణకూ—

అతడు చేతిలో పైసా కూడా లేక పోవడం మూలాన నడిచిపోతూండగా ఓ కారువచ్చి 'ఎక్కండి—అనూరాధగారింటికే వెళ్తుందీ కారు' అంటూ ఎక్కించుకున్నాడో వ్యక్తి.

కారు దిగగానే ఆశ్చర్యంతో నిలబడిపోయాడతడు.

అది హాస్పిటల్లా గోచరించటమే లేదు. పెద్ద బంగళా! ఇరువైపులా రకరకాల పూలతీవలూ, మొక్కలూ అందంగా కదులుతున్నాయి.

మాలతీ లత విరగబూసింది. గులాబీలు స్వచ్ఛంగా నవ్వుతున్నాయి—

'ఎవరో — మహాతల్లి! బీదలపాలిట కన్నతల్లి' అనుకున్నాడతడు మనస్సులో.

ఓ నడివయస్సున్న వ్యక్తి వచ్చి లోపలికి ఆహ్వానించాడు.

వెలుతురూ, గాలీ కావలసినంత వస్తూన్న గదిలో తెల్లని ప్రక్క పరిచి వుంది!

టేబుల్! కుర్చీ! అలమర నిండుగా పుస్తకాలు!

టేబిల్ పైన రేడియో! అన్నీ పొంది

కగా అమర్చివున్నాయి.

తనొకవేళ పొరపాటున ఎవరియింటికో వచ్చా ననుకున్నాడతడు.

కానీ నౌకరు అది అనూరాధ గారి బంగళాయేనని చెప్పాడు.

అతనికంతా ఇంద్రజాలంలా వుంది. ఎపుడో చదివిన కరుణామయుడైన ఓ ఫాదర్ కథ స్మృతిలో మెదిలింది.

ఆ రాత్రి ఎంత ప్రొద్దుపోయినా ఆ యింటిలో అనూరాధ అన్న ఆమె మాట్లాడినట్లే విన్పించ లేదతనికి చెవులు కొరుక్కున్నా!

మందులు అందించుతున్నాడు నౌకరు.

పళ్ళూ, పాలూ, రకరకాల ఆహార పదార్థాలతో రోజులు పరుగులెత్తుతున్నాయి. అతడా నాడు వెళ్లిపోవాలనుకున్నాడు.

ఓ రోజున అతని ఎడమకాలూ, చెయ్యీ కదలకుండా పోయాయి.

'డాక్టర్! నా కాలు! అమ్మో నా చెయ్యి!' అని పెద్దగా అరిచాడతడు వెంటనే అనురాధ ప్రత్యక్షమైంది.

వంగి చేయి, కాలూ చూస్తోంది. అతడు గుర్తించాడపుడే ఆ దేవత ఎవరైనదీ.

'మీరు...?' మాట్లాడలేకపోయాడా పైన దుఃఖంతో—

'అవును నేనూ అనూరాధనే!' అన్నదామె ఏమాత్రమూ తొట్రుపాటు లేని కంఠంతో.

'అయితే...నా గురించి నీకంతా తెలుసన్నమాట...'

'మీరనవసరంగా ఆయాసపడకండి! అన్నపూర్ణ మరో వివాహం చేసికున్నదని తెలుసు! మీ బాబును కూడా మీకివ్వనన్న సంగతీ ఎరుగుదును. ఉద్యోగం పోయినట్లూ తెలిసింది.' అన్నదామె.

'మరి!...మరి...యింకా ఏమాశించి ఆదరించుతున్నావ్?'

మరోసారి మోసపోదామనా?'

'ఆశ అంటూ ఏమీ లేనపుడు వంచనా, మోసం అన్నవాటికి తావేలేదు. ప్రేమించడానికి ఓ అర్హతవుంటుందని నేననుకోను. పవిత్రప్రేమలో ఆశ ఏనాడూవుండదు' అన్నదామె మందు కలిపి అందించుతూ.

ఆనంద్‌బాబు నిర్విణ్ణుడయ్యాడు!

సజలనేత్రాలతో ఆ ప్రేమమయి వంకే చూస్తూండిపోయాడెంతోసేపు,

కృతజ్ఞత నిండిన ఆతని కంఠాన భావాలు వేనకు వేలై పైకీ క్రిందికీ దిగపొగాయి. పెదవులెంత ప్రయత్నించినా విడివడనే లేదు.

ఆ పక్షవాత రోగితో ఏ సుఖాన్నాశించి తిరిగి ఆ అనురాగమయి తమ బంధాన్ని దృఢంగా అల్లుకుందో ఎవరికీ అంతుబట్టకుండా పోయింది.

'ఆమె తపస్సు, నిరీక్షణా అందుకోసమే నన్నట్లు ఆరోజునుంచే ఆమె డాక్టర్‌వృత్తి మాని అతనికి నీడగా నిలిచిపోయింది.

మనస్సు చాలా చిత్రమైంది. ప్రేమ అంతకన్నా విచిత్రమైంది. ఏ క్షణాన అవి అమరవౌతాయో అర్థం గాదు' అనుకున్నాడు ఆనంద్‌బాబు'

కథ పూర్తయినా అనూరాధ పాత్ర యింకా కనులముందరే మెదులుతోంది అనుపమకు.

'ఇదెక్కడి ప్రేమ!? అనూరాధకు ఏం మిగిలిందా అనురాగంలో? ఏమీ మిగలక పోవడమే నిజమైన అనురాగమా?! అంతటి అపరాధాన్ని ఎలా క్షమిందామె? నిజంగా అంత వున్నతమూర్తులుంటారా?! ఆనంద్‌బాబునుంచి ఏ సుఖాన్నాశించి భర్తగా నిలుపుకుంది యింకా?! ఆదే జీవిత కర్తవ్యమా ఆమెకు?'

ఆనందం రవ్వంతైనా లేని ఆ కర్తవ్యంతోనే శేషజీవితాన్ని గడపాలని ఎందుకు వూహించాలి ఆంటి డాక్టరు?! మరో మలుపునల్లుకోగూడదా తన జీవితాన?! అందమూ, చదువూ, అన్నీ వున్న ఆమెనెవరు మనస్సున నిల్పుకోరు?! ఆ నిర్ణయంలో ఏమంత ఆనందం లభించిందామెకు?! ఎవరో రచయిత అన్నట్లు స్త్రీలకు సమానహక్కులున్న యీరోజుల్లో అంతటి విద్యాధికురాలైన డాక్టరు మరొకరి నెందుకు వివాహమాడగూడదు?!

పూర్వాచారాలమీద విశ్వాసమా?! అయితే అంధత్వమే అని వెక్కిరించుతుందిగా లోకం?! అంత చదువుకున్న ఆమెకాపాటి తెలియదా? పద్మవ్యూహంలా వుందే?'

అనుమానాలతో అనుపమ మస్తిష్కం వేడెక్కిపోయింది. కానీ అనూరాధ ఆమె హృదయాన కూడా అన్ని అనుమానాల మధ్యా దేవతలా చిరునవ్వు చిందుతూనే వుంది.


'మాష్టార్నే అడగాలి? సమాధానం ఏం జెపుతారో' అనుకున్నదామె.

* * *

ఆ సాయంత్రం మధుమూర్తి రాగానే ప్రశ్నల వర్షం కురిపించిందామె.

'నీకిన్ని సందేహాలు కలుగుతాయని నాకు తెలుసు! అందుకనే కథలోనే వ్రాశాను గా!

భగవంతునిసృష్టి ఎంత చిత్రమైనదో, ఆ ప్రేమ అంత చిత్రమైనదే!



అనూరాధ పూసరవెల్లిలా రంగులు మార్చుకొనేంత బలహీనతకు లొంగిపోయేటువంటిది గాదు.

జన్మతః ఆమె మనస్సు సంస్కరింప బడింది. విద్యాగంధంతో పరిమళాన్ని వెదజల్లింది.

నీతి నియమాలులేని పాత్రల్ని సృష్టించడం సంఘాన్ని నాశనం చెయ్యడమే అవుతుంది.

వివాహం జరిగింది అగ్ని సాక్షిగా! దానితోపాటే ఆమె మనస్సూ ఆనంద్ బాబుకే అర్పితమైపోయింది. కానీ ఆ మూర్ఖుడు గుర్తించ లేకపోయాడు. తిరస్కరించాడు. మృదువైన ఆ అనురాగమయి హృదయం ముక్కలైపోయింది. అయినా ఆత్మవిశ్వాసాన్నీ, ధైర్యాన్నీ కోల్పోలేదామె.

పరిస్థితుల్ని మనం జయించగల ఆత్మ విశ్వాసం అలవడినట్లయితే అదృష్టం వరించినట్టే.

అనూరాధ పరిస్థితులికి తలవంచలేదు. తాను సంఘంలో పదిమందికీ ప్రాణదాత అయినప్పటికీ మరొకర్ని వివాహమాడలేదామె.

అలా జరిగితే ఆ పాత్రకున్న గాంభీర్యం సడలిపోయివుండేది.

ఆమెకూ చివరికి అంత ఆత్మసంతృప్తి లభించేదే గాదు. పాఠకుల సానుభూతినీ పొందలేకపోయేది' అన్నాడతడు.

అనుపమకు మహాబాధగా వుంది, అనూరాధకు అన్యాయం జరిగినందుకు. అందుకే అతనితో పూర్తిగా ఏకీభవించలేకపోతోంది.


'ఏమో బాబూ! అనూరాధకేం మిగిలింది పాపం!' అంటూ నిట్టూర్చింది.

'కథలోని పాత్రను గురించే యింతగా విలవిలలాడి పోతున్నావే? వాస్తవంలో కూడా ఆ మాత్రమైనా అందని నిర్భాగ్యులున్నారని తెలిస్తే యింకెంత బాధపడి పోతావో!' అన్నాడతడు.

'నిజమే! అన్నీ ఎవరికీ అందవు!' నిట్టూర్చిందామె బరువుగా. కానీ ఆకథలో ఎక్కడో మధుమూర్తి ఎవరిలోనో పూర్తిగా జీవించినట్లన్పించుతోంది అనుపమకు ఆలోచించిన మీదట.

'అనూరాధతో పోల్చుకున్నారా ఆయన తనను? ఛా! ఏమో! ఆనంద్ బాబులా, మాధవికూడా మాష్టారి జీవితాన్ని ఓ విధంగా ఆపివేసిందిగా—ఆనందాన్ని చేర్చుకోనివ్వకుండా! మాష్టారి మనస్సుకూడా అలా, మోడులా మాధవికోసమే నిలిచిపోవాలని నిర్ణయించుకోలేదు గదా!!?'

ఆమె హృదయాన విప్లవం చెలరేగింది.



పదిరోజుల వరకూ మధుమూర్తి మరో ప్రసక్తి రానీయనేలేదు. పాఠాలన్నీ ముగించి పరీక్షలు సమీపిస్తున్నాయని హెచ్చరించాడానాడు.

ఆ జాబుసంగతి వస్తుందేమోనని నిరీక్షించేది అనుపమ ప్రతిరోజూ—

మాధవినిగురించి అతడేమైనా చెబుతాడేమో అనుకునేది—ఆత్మీయంగా, అనురాగాన్ని కురిపించుతూ 'అనూ' అని మనస్సు తనముందుంచుతాడేమో అని ఆశపడేది.

కానీ అతనిలో ఆ వూహే వున్నట్లు కన్పించడం లేదు.

పరీక్షలన్న మిషపెట్టి ఏకాంతంగా చదువుకోమని తాను కన్పించడమే మాని వేశాడు వారంరోజులు.

ఆనాడు నౌకరుతో కబురంపింది.

ఆతడు రాగానే ఆగ్రహంతో వూగిపోయిందామె — నిష్ఠూరాలతో నిందించసాగింది.

'మీ ఫీజు ముట్టదని భయపడి పోయారనుకుంటానే! ఆ బెంగ అక్కర్లేదు లెండి.

నాకేమీ సందేహాలు రావనుకున్నారా యిక? చెప్పవలసిందేమీ లేదనుకున్నారా? వస్తే మిమ్మల్ని మింగేస్తున్నారా యిక్కడెవరైనా? మరీ నల్లమందైపోయారే? అంత అభిమానం నాకు లేదనుకున్నారా? మీకు అలవాటేనేమో లెండి! మనుష్యుల్ని యిట్టే మరిచిపోవడం!'

'అయిందా? యింకా ఆశీర్వదిస్తావా?' అన్నాడతడు నవ్వుతూ. ఆ నవ్వు మరింత క్రోధాన్ని రగిలించిందామెలో—

'నవ్వులాటగానే వుంటుంది! రాతిగుండె లున్న వాళ్లకు' ఆగ్రహం పొగలు గ్రక్కుతోంది.

'నాకీ మధ్య అస్వస్థత ప్రారంభమైంది అనూ! జ్వరంతోనే ఆఫీసుకు వెళుతున్నాను. ఓపిక లేకపోయినా! ఒక్కడినే కూర్చోలేక.'

అన్నాడతడు అస్వస్థత తనకుగాదు ఎవరికో అన్నట్లు.

చన్నీళ్లు జల్లినట్లయింది క్రోధానలంపైన. గప్పున చల్లారిపోయింది.

'ఏమిటీ మనిషి? ఎలాంటి దీయన హృదయం?! దేనితో తయారైంది? పాషాణంతో కాదుగదా? బాధన్నా

దుఃఖాన్ని భరించడం యిహాయన కంత వినోదమా ?!' కన్నార్పకుండా అతనివైపే చూస్తూండి పోయిందామె.

'ఆత్మీయులులేని యింత దూరాన వుండే అస్వస్థతలో కూడా చలించదా ం౯ా మనిషి హృదయం ?! ఆత్మీయత కోసం పరుగులు పెట్టదా ?'

ఆమె కన్నుల్లో గ్రుున నీళ్ళు తిరిగాయి.

కన్నీటిపొరల్లోంచి అస్పష్టంగా కన్పిస్తున్న ఆ విచిత్ర వ్యక్తివంక విస్మయానురాగాలతో చూస్తూండిపోయిందామె

ఒక్కసారి అతడిని తన ఒడిలోకి తీసుకుని 'మీకు నే నున్నాను' అని అనాలనిపించిందామెకు. అనురాగం పొంగి వరదలైందామె హృదయాన

'మరి నాకెందుకు కబు రంపించలేదు?' అన్నది మెల్లగా.

'అనుపమ అపుడే అంత పరాయిదై పోయిందనుకున్నారా ?' అనురాగం సుడులు దిరిగిందామె కంఠాన.

'నిజంగా పిచ్చిదానివి అనుపమా ! నువ్వు !' అంటూ నవ్వాడతడు. కాని ఆ నవ్వులో జీవమే లేదు.

'ఎలాంటి దాన్నయినా కావచ్చు ! కానీ మిమ్మల్నిమాత్రం పోగొట్టుకోలేను.'

ఆమె కన్నుల్లోకి చూశాడతడు. కిటికీ లోనుంచి బయటకు చూస్తూ అన్నాడు.

'వూహాసౌధం ఎంతో అందంగా వుంటుంది ! ఆశా కుసుమాలతో అందాల మాల లెన్నయినా అల్లుకోవచ్చు అనుపమా! కానీ నిజాన్ని భరించగల శక్తి అలవరచుకుంటేనే జీవితాన నిలబడగలుగుతాం'అని

'మాధవక్కయ్య ఏమంటోంది? పరిస్థితులేమైనా బావున్నాయా ?'

ఆత్మీయత పెల్లుబుకుతూన్న స్వరంతో అన్నదామె

'మధుమూర్తినెక్కడికైనా పారిపొమ్మంటోంది' అన్నాడతడు యధార్థానికి పరిహాసం జోడించి.

'ఒంటరిగానే?'

'వుహూ!'

'మరి.. ఎవరితో ?'

'మరిచిపోలేని మాధవి స్మృతులతో!' అన్నాడతడు.

ఆమె ఆశించిన సమాధానం కాదది. చల్లారిపోయిందామె వుత్సాహం.

'అయితే అపర ప్రవరాఖ్యులుగానే వుండిపోతారన్నమాట!'

కించిత్ క్రోధం ధ్వనించిందామెకంఠాన.

'అనుపమాదేవి ఆశీర్వదించితే—అంతే మరి!'

'మధ్యన నేనెవర్నిలెండి?'

'ఎవరివీ గానపుడు ఎందుకు వచ్చానో ?'

'ఏదో కబురంపాను గనుక!'

'ఏమీగాని వారు కబురంపుతారు గాబోలు! రప్పించి తీయని చివాట్లుకూడా పెడతారేమో!'

అతని మృదుమధుర స్వరాన ధ్వనించిన అనురాగాని కామె హృదయం పులకించింది. విశాలోజ్వల నేత్రద్వయంతో అనురాగరసం ఒలికించుతూ అతని కనులలోకి చూసీ చూడనట్లు చూసింది.

ఓక్షణమాత్రం ఆగి అన్నాడతడు.

'వస్తాను! మరి! రేపు వూరికి వెళ్ళాలి! అమ్మ రమ్మని వ్రాసింది ఎప్పుడో!'

'వెళ్ళేపుడు వచ్చివెళ్ళండి' అన్నదామె.

అలాగేనని తలవూపాడతడు వెళ్ళిపోతూ.

(ఇంకా వుంది)

భర్తను లొంగదీసుకోవడము ఎలా?

పరిమళా సోమేశ్వర్



భర్తని లొంగదీసుకునే మార్గాలుకూడా ఉన్నాయంటూ ఒక స్త్రీ—అందునా ఈ భారతదేశంలో — ముందుకు రావటం ఒక సాహసమనే చెప్పాలి. ఎందుకంటే—నిజానికి భర్తను వశం చేసుకున్న స్త్రీ యింత వరకు భూగోళంమీద జన్మించలేదు అలాంటి సంఘటన లేవీ చరిత్రలో సంభవించలేదు

తరతరాలుగా పురుషుడు స్త్రీని లొంగదీసుకుని తన అభిరుచులకు, ఆశయాలకు అనుగుణంగా ఆమెను మలచుకుంటున్నాడే తప్ప తన కోరికల కనుగుణంగా భర్తను రూపొందించగలిగిన స్త్రీ సృష్టిలో ఇంత వరకు లేదు

అందుకే చాలామందికి నేనీ సాహసానికి పూనుకోవడం విడ్డూరంగా కనపడవచ్చు. అది సహజం.

నిజమే! మీరన్నట్లు స్త్రీలోని కొన్ని ఆకర్షణలకు, మమతలకు లొంగిపోయే పురుషులు చాలామంది ఉన్నప్పటికీ భార్యకి అన్నివిధాలా లొంగి ఉండే పురుషులు లోకంలో కోటికొక్కరుకూడా ఉండరు

సౌందర్యవతియైన భార్యకు పాన్పు మీదనే దాసుడవుతాడు పురుషుడు కార్య దక్షత గల భార్య మాటను లౌకిక వ్యవహారాలకి సంబంధించినంతవరకు వింటాడు. మేధావినియైన భార్యను విజ్ఞాన విషయాలు సంబంధించినంతవరకు గౌరవిస్తాడు. సొసైటీ లేడీ అయిన భార్య బయట ఉన్నంతసేపు చెప్పినట్లు వింటాడు.


కాని అన్ని విషయాలలోను భార్యకి తనని తాను అర్పించుకునే పురుషుడు భారతదేశంలోనే కాదు — ప్రపంచంలోని మరే యితర దేశాల్లోకూడా ఉండడు.

దీని కంతటికీ పురుషుడి అహంకారమే ముఖ్యకారణం. అసలు సృష్ట్యాదిలో మాతృస్థానాన్ని ఆక్రమించే స్త్రీదే జీవకోటిలోని మిగతా ప్రాణులవలె మానవులలో కూడా పైచెయ్యిగా వుండేది ప్రకృతిసిద్ధంగానే స్త్రీకి ఉన్నతమైన స్థానం ఉంది ఆ సంగతి గ్రహించిన పురుషుడు నాగరికత ప్రబలుతున్నకొలదీ క్రమంగా స్త్రీని లొంగదీసుకోవడం ప్రారంభించేడు

వివాహం, గృహజీవనం మొదలైన సాంఘిక నియమాలేవీ లేని రోజుల్లో స్త్రీకోసం, ఆమె మెప్పుకోసం, గుర్తింపుకోసం తాపత్రయపడేవాడు పురుషుడు కాని కాలం గడచినకొలదీ తెలివితేటలతో పాటు స్వార్థం కూడా పెరగటంవల్ల శారీరకంగా బలాఢ్యుడైన పురుషుడు పురాణాలు, ధర్మశాస్త్రాలు మొదలైన వాటిని సృష్టించి అందులో కేవలం స్త్రీని అబలగా, సౌందర్యనిధిగా మాత్రమే చిత్రించి, కల్లబొల్లి కబుర్లు చెప్పి ఆమె హక్కులన్నిటినీ లౌక్యంగా తాను తీసేసుకున్నాడు

ప్రేమతో, మమకారంతో ఆమె చేసే సేవలను ఆమె బలహీనతలకు నిదర్శనాలుగా భావించి ఆమెను దాసీదానిగా చేసేసి అలా సేవలు చెయ్యటం ఆమె ధర్మమనీ, చేయించుకోవటం తన జన్మహక్కనీ సూత్రీకరించేడు అప్పటికీ ఆమె ఎక్కడ అంగీకరించదోనని పతివ్రతల కథలను సృష్టించి వాళ్ల జీవితాలు చాలా పునీతమైనవనీ, స్త్రీలందరూకూడా వారు నడచిన బాటనే పోయినట్లయితే ధన్యులౌతారనీ నమ్మేటట్లు చేసేడు. ఆఖరికి స్త్రీ నవ మాసాలు మోసి, కన్నబిడ్డమీది హక్కును కూడా తానే పొందేటట్లు న్యాయశాస్త్రాన్ని రూపొందించుకున్నాడు


ఐతే పురుషుడిలో అసలు ఈ రకమైన అహంకారం, తాను అధికుడనన్న భావం ఎందుకు మొదలయిందీ అని ఆలోచిస్తే



మానవ సహజమైన అసూయ; లేదా ఈర్ష్య లేనితనమే దానికి కారణమనిపిస్తోంది.

ప్రకృతి సిద్ధంగానూ, ఆధ్యాత్మికంగా, అన్నివిధాలా స్త్రీ తనకంటె అధికురాలని గుర్తించటంవల్లనే, దానిని కప్పిపుచ్చుకునే నెపంతో, కేవలం శారీరక బలాన్ని ఆధారంగా తీసుకుని గృహంలో, సమాజంలో, ధర్మశాస్త్రాల్లో, పురాణాల్లో, అన్నిటా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకోవటం ప్రారంభించేడు.

ఈ విషయం వినటానికిముందు విడ్డూరంగా కనపడవచ్చుకాని యిది నిజం. తమకంటె అధికులని భావించేవారిని లొంగదీసుకోవటానికి ప్రయత్నించటం మానవ సహజమైన లక్షణం. సుపీరియారిటీ కాంప్లెక్సు ఎప్పుడూ యిన్ఫీరియారిటీ




కాంప్లెక్సునుండే జనిస్తుంది.

తనకంటె అందంగా ఉన్న స్త్రీని చూసి ఈర్ష్యపడే స్త్రీ ఆ అందగత్తెకు లేని ధనం, హోదా తనకి ఉన్నాయని గుర్తుకు తెచ్చుకుని గర్వపడుతుంది. తనకన్నా పెద్దహోదాలో ఉన్న పురుషుడిని చూసి తన టాలెంట్సు, ఆకర్షణ అతనిలో లేవుకదా అని సంతృప్తి పడతాడు.

ఇలా తనలో లోపాలుగా భావించబడే గుణాలను మర్చిపోయే నిమిత్తం ఎదుటివారిలోని లోపాలను, తనలోని గొప్ప విషయాలను పదేపదే జ్ఞప్తికి తెచ్చుకుని తన అహాన్ని తృప్తిపరచుకుంటూంటాడు మానవుడు.

అలాగే పురుషుడు తనకన్న స్త్రీ అధికురాలని గుర్తించటంవల్లనే ఆమెను అన్నివిధాలా అణచివేయటానికి ప్రయత్నించసాగేడు. ఇది అన్యాయమూ, అక్రమమూ,



స్త్రీని అప్పుడప్పుడు పుస్తకాల్లో ఉన్నతంగా చిత్రించినప్పటికీ అదంతా వట్టి నటనేనని నా అభిప్రాయం. మునిమాణిక్యం నరసింహారావుగారు ఎప్పుడూ తమ కథలలో వ్యాసాలలో పురుషుడు భార్యకి లొంగిపోయినట్లు వ్రాస్తుంటారు కాని వాస్తవిక జీవితంలో, ఎప్పుడూ అలా జరగదని నా నమ్మకం.

అడవి బాపిరాజుగారు తమ 'తుఫాను' అనే నవలలో కథానాయకుడు భార్యను ఓ శుభముహూర్తాన బంగారు పీఠంమీద కూర్చోపెట్టి వెయ్యిగులాబీలతో పూజించినట్లు వ్రాస్తారు.

కాని అలాటివన్నీ కేవలం కల్పితమైన విషయాలు. నిజజీవితంలో ఏ మగవాడూ సజీవంగా ఉన్న భార్యను పువ్వులలో పెట్టి పూజించడు. పోతే భార్య మరణించాక ఆవిడ ఫోటోకి ఓ కాగితం పూలదండ వేసి, గోడకు తగిలించేపాటి మంచి మగవాళ్లు మాత్రం చెదురుమదురుగా కనిపిస్తుంటారు.


ఐతే అదికూడా భార్య చచ్చిపోయిన కొద్దిరోజులకే రెండోపెళ్లి చేసుకుని పడుచు భార్యతో సుఖంగా బ్రతుకుతున్న తనని చూసి ఆ చచ్చిపోయినావిడ తాలూకు ఆత్మ ఈర్ష్యతో, బాధతో ఎక్కడ దహించుకుపోతుందో, తనని దెయ్యమై ఎక్కడ పీక్కుతింటుందోనన్న భయం వల్లనే చేస్తారనుకుంటాను.

ఏది యేమైనా అనాదిగా మగవాడు ఆడదానిమీద సర్వాధికారాలు చెలాయిస్తున్నాడన్నది జగమెరిగిన సత్యం. పైగా తన క్రౌర్యాన్ని, ఈర్ష్యని కప్పిపుచ్చుకునే నిమిత్తం 'సూర్యకాంతం మార్కు' స్త్రీలను సినిమాల్లోను, పుస్తకాల్లోను చిత్రించి, కొంతలో కొంత తన పాపభారాన్ని తగ్గించుకుంటాడు.

ఈ మగవాళ్ల అక్రమచర్యలను ప్రతిఘటించటం స్త్రీల ప్రథమ కర్తవ్యం. బూర్జువాతత్వాలు చెల్లేరోజులు పోయినవనీ, సర్వస్వతంత్ర ప్రజాస్వామ్యదేశాల్లో ఒకరు హెచ్చు, ఒకరు తక్కువ అనే అభిప్రాయాలకు తావు లేదనీ మగవాళ్లు గ్రహించేలా మనం చెయ్యాలి.

ఐతే నేను చెప్పబోయే మార్గం హింసాత్మకంగా, దౌర్జన్యపూరితంగా ఉందనుకుంటే మీరు పొరపాటుపడ్డట్టే!

నేను గాంధేయురాలిని అంటే అహింసావాదిని దౌర్జన్యాన్ని సౌమ్యతతో—




భర్తను...ఎలా?

హింసను అహింసతో ఎదుర్కొనే సిద్ధాంతాన్ని మీముందుంచుతున్నాను.

ఐతే మీరందరూ ఒక విషయంమాత్రం మర్చిపోవద్దు. మీ భర్తను లొంగదీసుకోవట మంటే అర్థం వాళ్లను జుట్టు పట్టి వంగదీయటంకాని, లేదా మరోకరంగా వాళ్లను అవమానపరచటం, తిరస్కారించటం అనికానీ మీరు భావించకూడదు పురుషులు స్త్రీలకు విరోధు లెన్నటికీ కాదు. కొండొకచో వాళ్లను ప్రతిపక్షులుగా పేర్కొనవచ్చు. అలాటివారిని ఓర్పుగా, నేర్పుగా లొంగదీసు కోవటానికి కొన్ని చిట్కాలు చెప్తాను వినండి.

కొన్ని శతాబ్దాలుగా తమ పెత్తనం చెలాయించుకుంటూ వస్తున్న మగజాతిని లొంగదీసుకోవటం అంత సులభమైన



విషయమేనా అని మీరు సందేహించ వచ్చు. కాని అలా అధైర్యపడితే లాభం లేదు. ధైర్యే సాహసే లక్ష్మి అని ఊరికే అన్నారా పెద్దలు? సంశయాత్మకంగా ఉండే మనిషి సత్య స్వరూపాన్ని దర్శించలేడట. అలాగే అనుమానాలు, భయాలు అపజయానికి నాందీ వాక్యాలు కనుక ధైర్యంగా, దీక్షగా ముందుకు పదండి. విజయలక్ష్మి మిమ్మల్ని వరిస్తుంది తప్పదు. ఇంకా ధైర్యం రావటం లేదనుకున్నారో, మీ రందరికీ వేదకాలంనుండి ఎన్ని అన్యాయాలు, అపచారాలు జరుగుతున్నాయో ఏకరువుపెడ్తాను వినండి అప్పటికైనా మీలోని పౌరుషం విజృంభించవచ్చు ...

యస్. లెటజ్ స్టార్ట్...

(పురాణకాలంలో పురుషులు జరిపిన అన్యాయాలు పైవారం)

తవశీవ్యగలరా ?

పత్రికల్లో వాడినిగురించి ఎంత వ్రాస్తే కొడుకులేని తన లోటు తీరుతుంది ? ఎందరు పెద్దలు సంతాప సందేశాలు పంపినా తనకు కొడుకులేని కొరత తీరుతుందా ? ఎంత డబ్బిచ్చినా, మళ్ళీ తను సూర్యాన్ని కొనుక్కోగలడా ? ... యీ సమ్మెలను, ఆందోళనలు లేవతీసే వారు ఎందుకు తెల్సుకోలేదీ సత్యాన్ని? ఎందుకు?

ఆలోచించలేక ఆగిపోయాడు మాధవయ్య. కళ్ళవెంట నీళ్ళు కారుతున్నాయి. నోటమాట పెగలటం లేదు.

ఆ స్థితిలోవున్న మాధవయ్య కెమెరా లోకి ఎక్కిపోయాడు.

ఆ పగలంతా ఎవరో వొకరు వస్తూనే వున్నారు. మంత్రులు...ప్రజానాయకులు ... విద్యార్థులు...అధికారులు...

వచ్చినవారు ధైర్యాన్ని చెపుతున్నారు. వూరడిస్తున్నారు.

మాధవయ్య దృష్టిమాత్రం అచేతనంగా పడివున్న కొడుకుమీదనే ఆలోచనా అల్లదే — 'ఎందుకు ? ఎందుకిలా జరిగింది?'

'ఇవాళ ఆందోళన యింకా ఎక్కువయిందిట ?'

'ఎందుకు ? అదేప్రశ్న మళ్లీ.

తన సూర్యానికి దెబ్బలు తగిలివందుకా ? లేక వాడి ఆత్మశాంతికా ?

నిజానికి యీ ఆందోళనకీ, సూర్యానికి దెబ్బ తగలటానికీ సంబంధం వుందా? లేదు ఎవరి ప్రోత్సాహంతోనో, అందరితోపాటు బస్సుఎక్కి వుంటాడు. ఆ కాలేజీకి వెళ్ళివుంటాడు. సమయం వచ్చినప్పుడు ఎలా తప్పించుకోవాలో తెల్సినవాళ్ళంతా తప్పుకొన్నారు. ఏం జరుగుతున్నదో, జరుగబోతున్నదో వూహించలేని పసివాళ్ళు పోలీసుగుండ్లకు ఎరలైనారు

బాధతోకూడిన మూలుగు విని, వులిక్కిపడి కొడుకువైపు చూచాడు,

సూర్యంకళ్ళు నెమ్మది నెమ్మదిగా తెరుచుకొన్నాయి.

'బాబూ...సూర్యం...నాయనా సూర్యం' మాధవయ్య హృదయం ఆనందంతో అరచింది.

'నర్స్...నా బాబు...'

నర్స్ వచ్చింది. ఆ తర్వాత డాక్టర్లు

ఎందుకు?

(15 వ పేజీ తరువాయి)

వచ్చారు...పరీక్షలు జరుగుతున్నాయి.

అప్రయత్నంగానే మాధవయ్య కిటికీలో నుంచి ఆకాశంవైపు చూచాడు.

అప్పుడే చీకటి పడుతోంది.

'సరిగ్గా యిరవైనాలు గంటలయింది' అనుకున్నాడు మాధవయ్య.

వీధి దీపాలు వెలిగాయి. మాధవయ్య హృదయంలో ఆశ మెరిసింది.

* * *

కళ్ళు తెర్చాడన్న మాటే కాని మాట లేదు.

తండ్రి వైపు చూస్తాడు సూర్యం— గుర్తించాడో లేదో అన్నది అస్పష్టమే. అయితే ఆ చూపుల్లో పశ్చాత్తాపం, అసహాయత, వేడికోలు ... అన్నీ కన్పిస్తున్నాయి మాధవయ్యకు

చిత్తశుద్ధి కొరవైన దేశంలో సోషలిజంలా రాత్రి నడుస్తోంది.

పెద్ద డాక్టరు చేయాల్సిన పరీక్షలు చేసి, అసిస్టెంట్‌తో చెప్పాల్సిన విషయాలు చెప్పి వెళ్ళిపోయాడు.

నైట్ డ్యూటీకి వచ్చిన నర్సు ఓసారి హాలంతా తిరిగి కుర్చీలో కూర్చొని కునికిపాట్లు కుపక్రమించబోతోంది.

లారీ ఏక్సిడెంట్‌లో దెబ్బలు తగిలి ఆ రోజే వచ్చిన రోగి రాగాలు తీస్తున్నాడు బాధతో.

మాధవయ్య దృష్టంతా కొడుకువైపే అంతవరకు మూసుకొనివున్న కళ్ళను మళ్ళీ తెర్చాడు సూర్యం.

'ఎందుకు ?...ఎందుకు వెళ్ళేవు రా నాయనా నువ్వక్కడికి ?' కళ్ళతోనే అడిగాడు.

'బుద్ధిలేక వెళ్ళేన్నాన్నా. నన్ను క్షమించు—' సూర్యం కళ్ళల్లో సమాధానం.


రాత్రినుంచి ఏడ్చిఏడ్చి కన్నీళ్ళు ఇంకిపోయాయి. మనసులో ఏదో ఆశ...యింకో వైపు సందేహాలు... ప్రశ్నలు?

ఆందోళన దేనికోసమో తేల్చే పోయాడా సూర్యం? వాళ్ళు అంటున్నట్లు హక్కులకోసం పోరాడుతూ వీరోచితంగా గాయపడ్డాడా?

అదే విషయాన్ని, మెల్లగా మన్నితంగా అడిగాడు.

'నాకేం తెలియదు నాన్నా. పెద్ద పిల్లలు హుషారుగా వుంటుంది పోదాం రమ్మంటే నిజమేననుకొని వెళ్ళే. నన్నొదిలి పరిగెత్తిపోయేవాళ్ళతోపాటు పరిగెత్తలేక దెబ్బ తిన్నా—' కొడుకు కళ్ళల్లో మాధవయ్య చదివిన భావం.

క్రమంగా సూర్యం కళ్ళు మగతతో



మూసుకొన్నాయి మళ్లీ.

అలాగే కొడుకు వైపు చూస్తూ కూర్చున్న మాధవయ్య కళ్లుకూడా బడలికతో భారంగా మూతలు పడ్డాయి.

*　　*　　*

మళ్లీ మెలకువవచ్చి, కళ్లుతెర్చి, కొడుకు పక్కవైపు చూచి గతుక్కుమన్నాడు. పక్క ఖాళీగా వుంది.

'నర్స్ ..'

అరుపు నోట్లో వుండగానే నర్సు అరవొద్దన్నట్లు సౌంజ్ఞ చేసింది.

'నా బాబు .'

నర్స్ ఆ గదివైపు చూపిస్తూ అంది— 'కంగారు పడకండి. అక్కడ పెద్ద డాక్టరుగారు పరీక్షిస్తున్నాడు—'

'ప్రమాదం లేదుకదా?'

'కంగారు పడకండి—'

మాధవయ్య ఆ గదివద్దకెళ్లేడు లోపల గోలా హడావుడిగా వున్నట్లుంది. మెత్తటి బూట్ల చప్పుడు లోపలికి వెళ్లేవారు... బయటికి వచ్చేవారు ..

వాకిట్లో లైట్లు, లంచగొండితనంలా వకాశిస్తున్నాయి. ఆకాశం బ్లాక్‌మార్కెట్టులా, నల్లగావుంది.

'నర్స్'

'కంగారుపడకండి'

'టైం ఎంతయింది?'

'రెండుంబావు—'

మాధవయ్య నిరాశగా నిట్టూర్చాడు! ఇంతవరకు మాధవయ్య మనసులో వెలిగిన ఆశ సామాన్యుడి బ్రతుకులా, రెపరెప కొట్టుకోసాగింది.

*　　*　　*

ఎందుకు?

మామూలుగానే మళ్లీ తెల్లవారింది.

'సరిగ్గా ముప్ఫయిఆరుగంటలయింది—' అనుకొన్నాడు మాధవయ్య.

కొడుకు పరిస్థితి యిలాగుందని యిదమిద్ధంగా, ఎంత ప్రయత్నించి తెల్సుకోలేకపోయాడు. ఆశానిరాశల మధ్య మనసు వూగులాడుతోంది

వేచి వేచి విసుగేసింది. ఆ స్పెషల్‌రూం పెద్ద భూతంలా కన్పించసాగింది. మనశ్శాంతికోసం హాస్పెటల్ వాతావరణాన్ని వదిలేసి వాకిట్లోకి వచ్చాడు.

అలవాటైన జీవితం మళ్లీ ప్రారంభమయింది జనానికి—

అల్లంతదూరంలో క్యూలో నిలబడి పాలసీసాలకోసం కొట్లాడుకొంటున్నారు జనం. అప్పుడే బస్సుస్టాపులవద్ద జనం చేరుతున్నారు హోటల్లో పెనంమీద పెసరట్ల మోత. కప్పు సాసర్ల గలగలలు విన్పిస్తున్నాయి. కూరగాయలబండి నెట్టుకుంటూ, అరుస్తూ పోతున్నాడొకడు. 'సమ్మె సాగింపు—నాయకుల నిర్ణయం'అని అరుచుకొంటూ సైకిలుమీద పోతున్నాడు పేపర్లమ్మే కుర్రాడు.

కడుపులోని ఆకలిని హోటలు ఆహ్వానించింది.

పంపుదగ్గర మొహం కడుక్కుని, హోటల్లోకి వెళ్లేడు మాధవయ్య

బల్లమీద ఆరోజు పేపరు, అందులో సూర్యం బొమ్మ ఆ క్రింద తన బొమ్మ అంతా తను వూహించినట్లే జరిగింది!

'మొన్న పోలీసు కాల్పుల్లో దెబ్బలు తగిలిన సూర్యం పరిస్థితి ఆందోళనకరంగా వుంది—'

రేడియోలు వార్తలు చెప్తున్నారు.

మాధవయ్య లేచాడు ఆత్రుతగా.

'మళ్లీ విన్నటిలాగే వెళ్తున్నారా సార్?'

కాఫీ తాగి మాధవయ్య హాస్పిటల్ దగ్గరికెళ్లే సరికి హాస్పిటల్ ముందు జనం.

'యువ వీరుడు సూర్యం.. జిందాబాద్. న్యాయమైన మన కోర్కెల కోసం ప్రాణాన్నొడ్డి పోరాడిన ..'

మాధవయ్య గుండె ఝల్లుమంది. కళ్లు గిర్రుమని తిరిగేయి.

అందర్ని తోసుకుంటూ లోపలికెళ్లిన మాధవయ్యకు సూర్యం శవాన్ని నప్ప చెప్పేరు హాస్పిటల్ అధికార్లు.

మొహం మీద గుడ్డ తొలిగించాడు. చావబోయే ముందు ఏప్పుడు, ఎందుకు నవ్వుకొన్నాడో, ఆ నవ్వు అలాగే నిల్చి వుంది సూర్యం మొహంలో!

ఎందుకా నవ్వు? ఎవర్ని చూచా నవ్వు?

వాకిట్లో నినాదాలు చేస్తున్న వారి అమాయకత్వాన్ని చూచి కాదుకదా?

అంతలోనే ఆ నవ్వులో ఏదో భావం... సందేశం!

'నేను చనిపోయానని విచారించకండి నాన్నా. నేను చనిపోతే నీ వొక్కడికే నష్టం కానీ యీ పరిస్థితి యిలాగే సాగితే దేశానికి, ప్రజలందరికి నష్టం. నా చావు మరింత ఆందోళనకు, అరాచకానికి కారణం కాకుండా, ప్రశాంత పరిస్థితికి దోహదం చేస్తే నా ఆత్మ శాంతిస్తుంది. మనుషుల్లో మంచిని, మానవత్వాన్ని, నా చావు పెంపొందిస్తే నీకు మాత్రం ఆనందం కాదా నాన్నా?'

'ఆనందమే బాబూ ... ఆనందమే—' మాధవయ్య హృదయం నిశ్శబ్దంగా అనుకొంది. అంతలోనే ఆ హృదయంలోని తండ్రి వొక్కసారిగా ఘొల్లుమని ఏడ్చాడు.

'కాని నిన్ను నా కిప్పుడెవరైన నా కివ్వగలరా? నువ్వులేని కొరత తీర్చగలరా? మీ అమ్మ శోకాన్ని ఆర్చగలరా?...అసలు నీ మృత్యువుకు బాధ్యులు ఎవరు నాయనా? ఆ విద్యార్థులూ, వారి సమస్యలా, సంఘ వ్యతిరేక శక్తులా, పోలీసులా, ప్రజలా, ప్రభుత్వమా, నేనా, లేక నువ్వే... నువ్వేనా? ఎవరు? ఎవరు నీరితో నీ మరణానికి కారకులు?'

ఏడుస్తూ బిగ్గరగా అడుగుతున్న మాధవయ్య వైపు అర్థం కానట్లు నిర్ఘాంతపోయి చూస్తున్నారు — అప్పుడే అక్కడికి చేరిన ప్రజానాయకులు, విద్యార్థి నాయకులు, హాస్పిటల్ అధికారులు!

'విద్యార్థి వీరుడు సూర్యం—జిందాబాద్'

'సూర్యం ఆత్మ శాంతించాలంటే — ఆందోళన కొనసాగించాలి —'

వాకిట్లో నుంచి నినాదాలు బిగ్గరగా విన్పిస్తూనే వున్నాయి!

30—5—69

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితో బాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్

'రోష్'

భరించ లేని గొడవ వలన తల నొప్పి

ఎక్కువగా పని చేయుట లేక మామూలు అలసట వలన తల నొప్పి

అసౌఖ్యము కలిగి బాధగా వుండే రోజులలో తల నొప్పి

ముక్కు దిబ్బడ వేయుట లేక విపరీతంగా రొంప పట్టుట వలన తల నొప్పి



ఎండ, వేడి వలన తల నొప్పి

కళ్ల భారము లేక ఎక్కువగా చదువుట వలన తల నొప్పి



వైద్యచరిత్రలో అద్భుతం!


హైదరాబాదు నియాజాక్ ఆసుపత్రిలో రెండున్నర సంవత్సరాల బాలుని కడుపుపైనున్న కణితిని (కంతి అన్నమాట) ఆపరేషను చేస్తే అందులో కొంతమేరకు ఆకారం ఏర్పడిన మూడు మానవ శరీరాలున్నాయట. వైద్య చరిత్రలో యిది అద్భుతమని వారు ఆశ్చర్యపడుతున్నారు. కణితిలోకి పిల్లలు దూరడం ఎలా సాధ్యమో ఆ శాఖవారు ఆశ్చర్యపోయి, తెలుసుకున్నాక తెల్పాల్సిన విషయం.

అజాగ్రత్త!

నాడియా జిల్లాలోని బెతెందహరిలో ఒక అటవీ శాఖ బంగళాలో ఫారెస్టు గార్డు ఓమారు బిర్సరూ మూలన పెట్టి వున్న తుపాకి ...లికి వెళ్ళారట. నిండా తూటాలున్న ఆ తుపాకి ...ం అనిపెలి– తుపాకిని పట్టుకున్న అతని 8 ఏళ్ళ తమ్ముణ్ణి కాల్చి చంపేసిందట. అన్నెం పున్నెం ఎరుగని ఆ కుర్రాడు తమ్ముణ్ణి చంపిన హంతకుడుగా నిలబడ్డాడు పాపం. దీనికి కారణం పెద్దవారి అజాగ్రత్త కదా! కాదూ!

*   *   *

తిరుచ్చికి చెందిన ఒరయూరులో 55 ఏళ్ళ రంగరావు అనే అతను తన నలుగురు పిల్లలకు, భార్యకు విషంపెట్టి, తనూ యింత తిన్నాడట. భాగ్యలక్ష్మి మిగతావారంతా చనిపోయారట. తను ఒక స్నేహితుని వద్ద నెలనెలా దాచుకున్న డబ్బు యిమ్మంటే యివ్వలేదట. దాంతో మనస్సు విరిగి యీ పని చేశాడట.



ప్రసాదం-పక్షపాతం!

కాజువా(లక్నో) లో ఒక గుడిలో ప్రసాదం పెట్టడంలో పక్షపాతం చూపించారన్న విషయం మీద మనస్పర్థలు పెరిగి, ఘర్షణ ప్రారంభమయి హత్యవరకూ వెళ్ళడమే గాకుండా ఓ హత్య హత్యకూడా జరిగింది. ఏప్రిల్‌నెల 26వ తేదీన ప్రసాద పంపకంలో పక్షపాతం వుందని కాళికార్తైదాస్ అనే అతను పోట్లాడాడట. దాంతో ప్రసాదం పెడుతున్న అజోధ్యప్రసాద్ అతన్ని లాగోలెంపకాయ కొట్టాడట. అంతేగాక ఇంటికి వెళ్ళి 'గుప్తి' అనే ఒక ఆయుధం తీసుకువచ్చి, కాళికార్తైదాస్ కొడుకు 'కాలూ'తో ఘర్షణపడి, తన ఆయుధంతో అతని పొట్టలో పొడిచి చంపేశాడట.

*   *   *

తన 16 ఏళ్ళ కూతుర్ని వేళాకోళం చేశాడన్న కోపంతో స్టేట్ ఆయుర్వేదకళాశాలలో ప్యూనుగా వుంటున్న నౌరంగిలాల్ అనే అతను లకాద్‌మండికి చెందిన 'లాలూ' అనే అతన్ని పడ చీవాట్లు పెట్టాడట. దాంతో కోపంవచ్చిన లాలూ నౌరంగిలాల్ యింటికి వెళ్ళి అతన్ని కసితీరా బాకుతో పొడిచి చంపి, పారిపోయాడట. పోలీసు అతన్ని వెతికి పట్టుకుంది.

*   *   *

డమ్ డమ్‌లో ఒక కొలనువంటి దానిలో స్నానం చేస్తున్న ఒకాయన చేతికి పుర్రె ఒకటి తగిలిందట. వాటీజ్‌దిస్ అని ఆశ్చర్యపోయేలోగా మరో ఆరు పుర్రెలూ ఎముకలూ కనుపించాయట. పోలీసులకు రిపోర్టిస్తే వాళ్ళొచ్చి ఈ పుర్రెలు, ఎముకలూ తీసుకున్నారట— ఎందుకు? విచారణ జరపడానికి. య్యస్.

తిక్క-కోపం!

తన భార్యను తనతో పంపమంటే పంపనేలేదని పంపడానికిష్టపడలేదని శివాజీ పూనమాజీ అనే అతనికి తిక్క కోపంవచ్చి తన అత్తమామలను గొడ్డలితో నరికేశాడట. మామ హరిజిమోతీజీ (55 ఏళ్ళు) అత్త కాపూ వెంటనే మరణించారట. ఇది అహ్మదాబాద్‌కి చెందిన లాల్‌భాయ్ భావల్‌లో ఏప్రిల్ 28–న వుదయం జరిగింది.

*   *   *

లక్నోలో 48 ఏళ్ళ తులసీదాసన్ అనే కలప వ్యాపారి తన కూతురు ఎంత చెప్పినా వినక ఒకతనితో ప్రేమకలాపాలు సాగిస్తోందని కోపం వచ్చి నిద్రపోతున్న ఆమెను నరకడమేగాక నేరుగా ఆమె ప్రియుని యింటికి వెళ్ళి పాకలో నిద్రపోతున్న అతన్నీ నరికేశాడట.

బస్సులో బాణసంచా పేలి పెళ్ళి కొడుకుతోపాటు మరో ఏడుగురి మరణం

బస్సులో పేలిన బాణసంచావల్ల ఆ బస్సులో ప్రయాణం చేస్తున్న పెళ్ళికొడుకు, మరో ఏడుగురూ అక్కడే చనిపోయారట. అంతేగాక మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారట. ఇది జబల్పూరు ప్రాంతంలో జరిగింది.

*   *   *

ఆంట్వెర్ప్‌కి చెందిన బ్రీసెట్‌లో 5 ఏళ్ళ ఫ్రాన్సిస్ డి బ్రుయిన్ అనే కుర్రాడు తోటలో ఆడుకుంటూంటే పెంపుడుకుక్క వచ్చి అమాంతం అతని చెవి కొరికి, మింగేసిందట. ఆ కుర్రాడి తండ్రి ప్రియేస్ తుపాకితో ఆ కుక్కను చంపి, దానిపొట్ట కోసి, ఆ చెవిని వెతికి పట్టుకుని, చెవిని, కొడుకును ఆసుపత్రికి తీసుకువెళితే డాక్టర్లు ప్లాస్టిక్ చికిత్స చేశారట. 'చెవి పైభాగం కొంచెం ఎక్కువ దెబ్బ తిన్నది' అన్నారటవారు.

భర్తపై దొంగతనం!

ఢిల్లీలో, అర్జున నగర్‌కు చెందిన చరణ్ కౌల్ అనే ఆమె భర్త మీద దొంగతనం మోపి, పోలీసులకు తెలియజేసిందట. ఆమె సరోజినీనగర్ స్కూల్లో టీచరట. భర్తకూ తనకూ గత ఏడేళ్ళుగా మనస్పర్థలతో గొడవలు జరుగుతున్నాయని, అయితే భర్త వచ్చి వున్నట్టుండి, నూరు రూపాయల కిమ్మత్తు చేసే చెవిరింగు ఎత్తుకు పారిపోయాడనీ ఆమె చెప్పిందట– సే వాటీజ్‌దిస్. ఇదేమైనా బావుందా!

*   *

పత్రికల వ్యాన్ పై దౌర్జన్యం

నల్గొండ జిల్లాలోని సూర్యాపేట వద్ద విజయవాడ—హైదరాబాదుకు జాతీయ రహదారిలో కొందరు దుండగులు ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్ పత్రికలని తీసుకు వెళ్తున్న వాన్‌ని ఆపి, అందులోని పెట్రోలు డబ్బాని బలవంతంగా లాక్కుని దానితో వాన్‌ని, పత్రికల కట్టలని తగులబెట్టారట. ఇది ఈనెల 6వ తేదీన జరిగింది. నల్గొండ పోలీసు సూపరింటెండెంటు అజమాయిషీ కింద జరుగుతున్న దర్యాప్తులో దుండగులలో యిద్దరి ఆచూకి మాత్రం తెలిసిందట. మిగతావారు పరారీలో ఉన్నారుట. ప్రత్యేక తెలంగాణా మహాసభనుంచి తిరిగివస్తున్న వారిలో కొందరు ఈ దౌర్జన్యాన్ని జరిపినట్లు తెలుస్తోంది. పరారీలో ఉన్నవారికోసం పోలీసులు గాలిస్తున్నారు.

* * *

ఢిల్లీలో దిల్ షాద్ గార్డెన్ ప్రాంతంలో వున్న ఓ పెట్రోలు బంకులో పనిచేసే లక్ పలస్ సింగ్ అనే అతన్ని అర్ధరాత్రి నిద్రలేపి గుర్తు తెలీని ముగ్గురు వ్యక్తులు కాల్చి, పారిపోయారట. వారెవరు? ఎందుకు అతనిమీద అంత కసి అన్నవిషయములింకనూ తేలవలసి వున్నవి.

* * *


1968 జూన్ 27వ తేదీ అర్ధరాత్రి ఫతేపుర్‌లో రామచరణ్ అనే అతన్ని అతని గుడిశలోంచి బయటికి లాగి, చితక తన్ని, మీద కిరసనాయిలు పోసి మంట పెట్టారట ఓముగ్గురు వ్యక్తులు. చుట్టుపక్కలయిళ్ళవాళ్ళు లేచి పారిపోతున్న వీరిని గుర్తు పట్టారట. ఆనక వీరిని చట్టం పట్టుకుంది. ఈ ముగ్గురికి యావజ్జీవ శిక్ష వేసింది కోర్టు.

అసంతృప్తి చావులు

చావులలో అధిక శాతం హృదయంలో పుట్టిన అసంతృప్తి వల్లకానీ, భగ్నహృదయం వల్లగానీ జరుగుతున్నాయని, ప్రతి 20 చావులులోనూ కనీసం ఒక చావయినా భార్య చనిపోయిన ఆరు నెలలోగా చనిపోయిన వారున్నారని బ్రిటన్‌లో తీసిన లెక్కల నాధారం చేసుకుని ఓ డాక్టరుగారు (ఆయనా బ్రిటన్ దేశీయుడే) అన్నారట. విన్నారా?

* *

కైరోలో ఒకావిడకు పుట్టిన శిశువు గుండె కాయ స్థానభ్రంశమయి, బయటే వుందిట. డాక్టరు 'ఇది చాలా ఆశ్చర్యం' అనాశ్చర్యపోయి, ఆపరేషను చేసి, గుండెను యధాస్థానంలో పెట్టేశారట. శిశువు జీవించివుందట.



కొత్త రకం సమ్మె

టొరెంటోలో యూనివర్సిటీ ఆఫ్ టొరెంటో విద్యార్థులు అయిదుగురు సమ్మె ప్రారంభించారట. వారి కోరిక లేమిటో ఎవరికీ తెలియకపోవడమే గాకుండా వారికీ తెలియదట. మా కోరికలివి, ఇవి నెరవేర్చితీరాలి అని వారు పంచిపెడుతున్న కరపత్రాలు కేవలం తెల్లకాగితాలేనట— దీనిభావమేమి తిరుమలేశ!

* * *

'నీ కూతురు చావలేదు. త్రవ్వి చూస్తే బ్రతికి వుంటుంది. వెంటనే వెళ్ళు' అని తెల్లటి బట్టలు కట్టుకున్న వ్యక్తి హాజ్ రాన్ అనే ఆమెకు కలలో కనుపించి చెప్పాడట. దాంతో ఆమె తన చుట్టాలతో చెప్పిందట. నవ్వినవారు నవ్వగా ఏ పుట్టలో ఏ పామువుందో అన్నవారి ప్రోద్బలంమీద స్మశానానికి వెళ్ళి త్రవ్విచూస్తే లోపల తన రెండున్నర ఏళ్ళ కూతురు నోట్లో వేలేసుకుని ఆడుకుంటోందట. ఆ నాటికి ఆ పాపని పాతిపెట్టి 50 రోజులయిందట. నమ్మశక్యంగాని యీ అద్భుతం కరాచీలో జరిగింది.

నాటకంలో 'రతిక్రియ'

ఇటలీలో ఒక నాటకం వేసిన సందర్భంగా ముగ్గురు నటులను, ముగ్గురు నటీమణులను పోలీసు అరెస్టు చేసిందట. రోమ్‌కి చెందిన రోడీషియా మరైన్ అనే రచయిత్రి రాసిన 'బ్లాక్ మోర్నింగ్ ఎట్ థియేటర్' అనే నాటకం వేస్తూ అందులో 'రతిక్రియ' ఘట్టాన్ని యధాతథంగా చూపించేశారట— వెరీ ఫన్నీ యట్ ఇంటరెస్టింగ్

* * *

ఉత్తరప్రదేశానికి చెందిన పండి అనే గ్రామంలో పోలీసు వేషంలో ఒకింటిలో జొరపడి నగానట్రా మూటకట్టుకున్న దొంగలను చూచి అరవబోయిన ఆయింటి యిద్దరాడవారిని ఆ దొంగలు కాల్చి చంపేశారట. ఆ శబ్దానికి చుట్టు ప్రక్కల వాళ్లు వస్తే వారినీ కాల్చి పారిపోయారట. కళ్ళెదుట గంతేసి పారిపోయిన దొంగలకోసం దేశమంతా గాలిస్తున్నారు.

విషప్రయోగంవల్ల మరణించిన కుటుంబం

సేలంకి చెందిన పుదూర్‌పట్టి అనే గ్రామంలో ఒక కుటుంబం కుటుంబం విషంతిన్న కారణంగా అంతా చనిపోయారట 30 ఏళ్ళ కరుప్పణ్ణన్, అతని భార్య వీరమ్మాళ్ అస్తమానూ పోట్లాడుకునేవారట. కరుప్పణ్ణన్, అతనిభార్య వీరమ్మాళ్, తండ్రి, తల్లి, చెల్లెలు, కొడుకు— అంతా చనిపోయారట. 6 ఏళ్ళ ఇంద్రాణి, సెల్వమ్ అనే 3 ఏళ్ళ కుర్రాడుమాత్రం బ్రతికి బయటపడ్డారట. వారి పోట్లాటలకూ యీ విషప్రయోగానికి ఏమైనా సంబంధ బాంధవ్యాలున్నాయెమోనని ఆరాలు తీస్తున్నారు.

* * *

తమిళనాడు ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. గోవిందస్వామి ఆదివారం మే 18వ తేదీ మధ్యాహ్నం మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో మరణించారు. శ్రీ గోవిందస్వామి వయస్సు 50 సంవత్సరాలు. ●

అవీ-ఇవీ...

వివాహాలు

హైదరాబాద్ వాస్తవ్యులు, అన్నపూర్ణా పిక్చర్స్ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారి తృతీయ పుత్రిక చి. సౌ. లక్ష్మీకాంతకు విజయవాడ రైస్ మిల్లర్ శ్రీ తుమ్మల లక్ష్మణస్వామిగారి ద్వితీయ కుమారుడు చి జవహర్‌లాల్ (యం బి. బి. యస్.) కు హైదరాబాద్‌లో 10వ తేదీ రాత్రి 10.14 నిలకు షాపూర్‌వాడి భవనములో అతివైభవంగా వివాహ మహోత్సవము జరిగినది శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, వారి సతీమణి శ్రీమతి అన్నపూర్ణ, శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావుగార్లు అతిథులకు స్వాగతం యిచ్చారు. రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పి వి నరసింహారావు, జె. వి నరసింగరావు బి. వి గురుమూర్తి యస్. సిద్దారెడ్డి, టి. వి. రాఘవులు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ హయగ్రీవాచారి సినీ దర్శకులు శ్రీయుతులు ఆదుర్తి సుబ్బారావు, ప్రత్యగాత్మ, యోగానంద్, వి. మధుసూదనరావు, పి పుల్లయ్య, తాతినేనిరామారావు, సంగీత దర్శకులు రాజేశ్వరరావు, కోదండ పాణి, నటీనటులు గీతాంజలి, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, పద్మనాభం, చలం గారలు విచ్చేసి వధూవరులని ఆ ం రు రాష్ట్రపతి వి. వి. గిరి, లోక్ సభాపతి నీలం సంజీవరెడ్డి, ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొదలగు అనేక ప్రదేశముల పెద్దల నుండి ఆశీర్వాదములు అందినవి. ముందు కార్యక్రమముగా 'చిట్టిబాబు' వీణ కార్యక్రమము ఏర్పాటు చేసినారు.

* * *



మిద్నపూర్ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పార్లమెంటుకి ఎన్నికైన శ్రీ వి. కె. కృష్ణమీనన్

విజయవాడ వాస్తవ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకట కృష్ణారావుగారి ఆరవ కుమారుడు చి లలిత ప్రసాద్‌కు నెప్పల్లె వాస్తవ్యులు శ్రీ చలసాని పరంధామయ్యగారి కుమార్తె చి సౌ నిర్మలాదేవికి ఏప్రిల్ 30 ఉదయం వైభవంగా వివాహం జరిగినది. అనేక మంది పెద్దలు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. శ్రీయుతులు డా జాకీర్ హుస్సేన్, వి. వి గిరి, సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి మొదలగు ప్రముఖులు తమ ఆశీస్సులని అందజేశారు.

* * *

మద్రాసు ఆలిండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ శ్రీ ఎస్ వి నటరాజన్‌గారి కుమార్తె చి.సౌ లక్ష్మికి శ్రీ వైకుంఠం వాస్తవ్యులైన శ్రీ ఎ. కె కృష్ణఅయ్యర్ గారి కుమారుడు చి వెంకట సుబ్రహ్మణ్యంకి మద్రాసులోని శ్రీ రాజేశ్వరీ కల్యాణమండపంలో మే 18వతేదీ ఉదయం వైభవంగా వివాహం జరిగింది. వివాహానికి పలువురు పుర ప్రముఖులు తదితర పెద్దలు విచ్చేసి వధూవరులని ఆశీర్వదించారు.

నిజామాబాద్ ఫిలింఫాన్స్ అసోసియేషన్

నిజామాబాద్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ 1968 బాలెట్ ఫలితాలు.

ఉత్తమనటుడు:— పద్మశ్రీ రామారావు.

ఉత్తమనటి:— శ్రీమతి జమున.

ఉత్తమ సహాయనటుడు:— శ్రీ శోభన్‌బాబు

ఉత్తమ సహాయనటి:—శ్రీమతి విజయ నిర్మల.

ఉత్తమ హాస్యనటుడు:— శ్రీ పద్మనాభం.

ఉత్తమ హాస్యనటి:— రమాప్రభ.

ఉత్తమ సంగీత దర్శకుడు:— శ్రీ కె. వి. మహదేవన్.

ఉత్తమ దర్శకుడు:— శ్రీ ఆదుర్తి సుబ్బారావు

ఉత్తమ చిత్రం:— "సుడిగుండాలు"

రైల్వే సప్తాహం

14వ రైల్వే సప్తాహం సందర్భంగా ఇటీవల గార్డెన్ రీచ్‌లో ఆగ్నేయ రైల్వే అధ్వర్యాన జరిగిన ముగింపు సభలో ఈ రైల్వేకు చెందిన దాదాపు 100 మంది ఉద్యోగులకు వారి అసమాన సేవలకు, కృషితో నైపుణ్యానికి గుర్తింపుగా నగదు బహుమతులు, యోగ్యతాపత్రాలు బహూకరించబడినాయి. ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ జగ్జీత్‌సింగ్ సభ కధ్యక్షత వహింపగా శ్రీమతి జగ్జీత్‌సింగ్ బహుమతి ప్రదానం కావించారు.

పచ్చా వెంకటరామయ్య, ఉరవకొండ

ప్ర: ఆశలు ఫలించక జీవితంలో దిగ జారి పొయ్యేవారికి మీరిచ్చే సలహా ఏమిటి?

జ: "ధైర్యే సాహసే లక్ష్మి" అంటూ కాలం కోసం వేచివుంటే, ఆశలు నిరాశలు కావని నేననుకుంటు న్నాను.

వి శంకరరావు, బాపట్ల

ప్ర: వెన్న కరగాలంటే వేడికావాలి. ఆడదాని హృదయం కరగాలంటే ఏమి కావాలి?

జ: ఆడదాని హృదయాన్ని అర్థంచేసుకునే మగవాడు కావాలి.

కొండా నరసింహమూర్తి, పాలకొల్లు

ప్ర: సోదరీ! నేటి సంఘంలో మానవుడు ఒక్కొక్కసారి మానవత్వమునుండి దానవత్వములోకి దిగుటకు కారణమేమంటారు?

జ: మానవుడు ఒక్కొక్కసారి మానవత్వమును దాటి దైవత్వానికి వెళ్లడానికి కారణం తెలువగలవా సోదరా!

ఎం. బి. సన్యాసయ్య, భువనేశ్వర్

ప్ర: ఇన్‌డోర్, అవుట్‌డోర్ షూటింగులలో, దేన్లో నటించడానికి సునాయాసంగా వుంటుంది?

జ: ఆయాసం రానంతవరకూ ఏదైనా ఒక్కటే.

ధనంజయపాత్రో, బరంపురం

ప్ర: ప్రేమకు అంతం వివాహమా?

జ: వివాహం తర్వాత ప్రేమించడం అపరాధమా?

ఎ. సరస్వతీదేవి, వెంకటగిరి

ప్ర: మీ పాపాయి మీలాగే పెద్దదయితే హీరోయిన్‌గా నటిస్తుందా?

జ: నాలాగే హీరోయిన్ అవుతుందో లేక నాకన్నా గొప్పపదవి నలంకరిస్తుందో నాకేం తెలుసు చెప్పండి ఆ బ్రహ్మదేవుణ్ని అడిగి



తెలుసుకోండి.

టి. రాధాకృష్ణ, గొల్లవానితిప్ప

ప్ర: మీకు హెలికాప్టర్ వుందట నిజమేనా? షూటింగుకు మీరు దానిమీదే వెడతారా?

జ: మాకున్నది విమానం బాబూ. సరేనా! షూటింగులకు, మీటింగులకు, యీటింగులకు మీకు అలా వెళ్లడం అలవాటా!

పూసర్ల సత్యనారాయణ, లాలం కోడూరు

ప్ర: 'ప్రేమించిచూడు' అంటారు— ప్రేమలో ఏముందని?

జ: "పెళ్లిచేసిచూడు" అన్నారు. అందులో ఏమీ లేదా?

సి. హెచ్. యాదిరెడ్డి, కరీంనగర్

ప్ర: విజయక్కగారూ, మీ అభిమానతార ఎవరో సెలవిస్తారా?

జ: తమ్ముయ్యా, మీ అభిమాన తారలే నా అభిమాన తారలంటే నమ్ముతారా!

వి. వెన్నయ్య, పుంగనూరు


ప్ర: జీవితంలో మానవుడు కోరుకున్నదంతా నెరవేరితే దేవుడౌతాడా? దానవుడౌతాడా?

జ: కోరుకున్నది నెరవేరితే మానవుడు మనిషి అవుతాడు. నెరవేరింది కదా అని దుర్వినియోగం చేస్తే మానవుడు దానవుడౌతాడు.

బహుమతి పొందిన ప్రశ్న


ఆళ్ల గణపతిరావు, కేశవరపు శ్రీనివాసారావు, రాజమండ్రి.

ప్ర: మీ పాపాయి మొట్టమొదటిసారిగా మిమ్మల్ని 'అమ్మా' అని సంబోధించినప్పుడు— మీలోని భావసంచలనం ఎలా వుండింది?



జ: "అమ్మా" అన్న పిలుపు విన్నప్పుడల్లా అమృతం త్రాగినట్లు అనిపిస్తుంది; నా మనస్సులోయేదో తెలియని హాయి అనిర్వచనీయమయిన అనుభూతి యేర్పడుతుంది.

సినిమా




'వీరవీర'లో కాంతారావు, కె. ఆర్. విజయ

తారాచంద్రుల ప్రణయానికి అంకురార్పణ

తార బృహస్పతిభార్య. అతిలోక సుందరి. నవ యవ్వనం. సుగుణాల ఖని. తన సాంసారిక జీవితాన్ని విడిచి భర్తసేవయే పరమార్థమని తలచి సేవించిన పతివ్రత. ఆమె ఒకనాడు చంద్రునిగానము వింది. అలాగే నిలుచుండి పోయింది.

ఒకరోజు తార స్నానానికి వెళ్లి, ప్రకృతి రామణీయకంలో మునిగిపోయి వున్న సమయంలో ఒక కోడెత్రాచును చూస్తుంది. కంగారుగా ప్రక్కనే వున్న నీటిగుంటలో పడింది; చేరువలోవున్న చంద్రుడు ఆమెను రక్షిస్తాడు; చంద్రుని స్పర్శకు తార మేను జలదరించింది. ఆ సంఘటనను ఆకాశ మార్గాన పోతున్న నారదుడు చూచి తారా చంద్రుల ప్రణయ జీవితానికి అంకురార్పణ జరిగిందని సంతోషిస్తాడు. ఈ దృశ్యం రామకృష్ణా పిక్చర్స్ నిర్మిస్తున్న 'తారా శశాంకము' చిత్రంలోనిది. శ్రీ మానాపురం దర్శకత్వం నెరపుతున్న ఈ చిత్రంలో తారగా శ్రీమతి దేవిక, చంద్రుడిగా శ్రీ శోభన్‌బాబు; నారదుడిగా శ్రీ కాంతారావు, బృహస్పతిగా శ్రీ గుమ్మడి నటిస్తున్నారు. నారదుడు ఊహించిన విధంగా తారాచంద్రులు ప్రణయవీథులు సాగిస్తారా? పవిత్రురాలయిన తార, దేవ గురువు బృహస్పతిని మోసగించి, చంద్రుణ్ని వరించిందా? గురుద్రోహానికి చంద్రుడు పూనుకున్నాడా? అనే ప్రశ్నలకు 'తారా శశాంకము' సరయిన సమాధానం చెప్తుంది. కీర్తిశేషులు శ్రీ సముద్రాల రాఘవాచార్య సంభాషణలు. దేవేంద్రుని సభామండపం శ్రీ రాజేంద్రకుమార్ కళా ప్రతిభకు నిదర్శనం. శ్రీ సత్యనారాయణ ఛాయాగ్రహణం, సంగీతం శ్రీ టి. వి. రాజు సమకూర్చారు.



'పంచకళ్యాణి-దొంగలరాణి'లో విజయలలిత, కాంతారావు



'తారాశశాంకము'లో సుకన్య, శోభన్‌బాబు

* * *

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌యొక్క నిర్మాణ


నిర్వహణ బాధ్యతను నిర్వహిస్తున్న శ్రీ ఏ వి సుబ్బారావు త్రివేణిచిత్ర అనేది చిత్రనిర్మాణ సంస్థను స్థాపించారు తమిళ కథారచయిత శ్రీ బాలమురుగన్ వ్రాసిన కథకు శ్రీ నార్ల చిరంజీవిచే సంభాషణలు వ్రాయించారు యువదర్శకుడు, చురుకయిన వ్యక్తి అయిన శ్రీ తాతినేని రామారావుకు దర్శకత్వాన్ని అప్పగించారు సంగీతాన్ని శ్రీ సాలూరి రాజేశ్వరరావు నిర్వహించనున్నారు బిగువయిన



'కదలడు—వదలడు'లో జయలలిత

కథాంశంగల ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను శ్రీయుతులు నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి నిర్వహించడానికి అంగీకరించారట ఈ చిత్రంలో నాయికపాత్రలు రెండున్నాయట రెండింటిని ప్రముఖతారలు పోషించగలరట ఈ చిత్రంయొక్క షూటింగు జూన్ మాసంలో హైదరాబాదు సారథిస్టూడియోలో ప్రారంభమవుతుందట.

* * *



'జగత్ కిలాడీలు'లో కృష్ణ, వాణిశ్రీ

శ్రీ డి. వి నరసరాజు రాసిన 'అలీబాబా నలభైదొంగలు' చిత్రాన్ని గౌతమ్ పిక్చర్స్ నిర్మిస్తున్నారు శ్రీ బి విఠలాచార్య నిర్దేశకత్వంలో తయారుకానున్న యీ వీరోచితగాథలో ఆలీబాబా పాత్రను శ్రీ రామారావు, మార్జియానా భూమికను కుమారి జయలలిత నటించడానికి అంగీకరించారు యింతకు ముందు వచ్చిన 'అలీబాబా' చిత్రానికి, యిపుడు నిర్మించబడుతున్న యీ చిత్రానికి చాలా వ్యత్యాసం వుండగలదని అనుకుంటున్నారు శ్రీ రామబ్రహ్మం నిర్మిస్తున్న యీ చిత్రంయొక్క షూటింగు జూన్‌నుండి మొదలుపెట్టాలనుకుంటున్నారు

* * *

శ్రీ పింజల సుబ్బారావు యీసారి నిర్మిస్తున్న జానపదచిత్రానికి శ్రీ విఠలాచార్య దర్శకుడిగాను, శ్రీ రామారావు నాయకుడిగాను వుండడానికి అంగీకరించారు శ్రీ చిల్లర భావనారాయణ రాసిన యీ కథలోని నాయికపాత్రలను శ్రీమతి కె ఆర్. విజయ, కుమారి రాజశ్రీ పోషిస్తున్నారు. ప్రతినాయకుడిగా శ్రీ సత్యనారాయణ నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ జూన్‌లో



'టక్కరిదొంగ—చక్కని చుక్క'లో కృష్ణ, విజయనిర్మల

మొదలవుతుందనుకుంటున్నారు!

కాంతారావు చేసిన నేరం!

వాహిని స్టుడియో ఫస్టు ఫ్లోర్‌లోకి అడుగు పెట్టాను. సింహాసనంపై శ్రీ ప్రభాకరరెడ్డి కూర్చుని కళ్ళెర్రచేసి చూస్తున్నారు! శ్రీ కాంతారావు, శ్రీమతి శ్రీరంజనిగార్లను శ్రీ సత్యనారాయణ బంధించి తీసుకొచ్చారు శ్రీమతి శ్రీరంజని కుమారుడు శ్రీ కాంతారావు. అతన్ని దోషిగా చూడడాన్ని ఆమె సహించలేక పోయింది. ఆవేశంలో తన ఆక్రోశాన్ని వెల్లడించింది.

శ్రీరంజని: నిండుసభలో నిన్ను దోషిగా చూస్తున్నందుకు సిగ్గుపడుతున్నాను. ఎవడయితే నీ తండ్రిని వధించి, నీ రాజ్యాన్ని అపహరించాడో, ఆ మదాంధుడి ముందు దోషిగా నిలబడ్తున్నావా?

కాంతారావు: అమ్మా, ఈ సంగతి నాకు యెందుకు చెప్పలేదమ్మా, ఇప్పుడయినా మించిపోయిందేమీ లేదు. నా పితృహంతకుడ్ని నా కత్తితో కండలు కండలుగా నరికి, ఆ శరీరంనుండి చిందే రక్తంతో నీ పాదాలను అభిషేకిస్తాను. (అంటూ వీరావేశంతో ముందుకురుకుతాడు)—'కట్' అన్నారు దర్శకులు శ్రీ విశ్వనాథం; కాంతారావుచేసిన నేరం యేమిటి? శ్రీరంజని యెందుకు బంధించబడింది? కాంతారావు ప్రభాకరరెడ్డిని చంపి తన రాజ్యాన్ని చేజిక్కించుకున్నాడా? అనెడి ప్రశ్నలకు నవభారత్ కంబైన్స్‌వారి 'ఉక్కు

సినిమా

పిడుగు' సమాధానం యిస్తుంది. శ్రీయుతులు ప్రకాశరావు, సుధాకరరెడ్డి నిర్మించే యీ చిత్రానికి మధు ఛాయాగ్రాహకుడు, కోదండపాణి సంగీత దర్శకుడు, మహతి కథకుడు! చిత్రంలోని ముఖ్య పాత్రలను కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, రాజశ్రీ, విజయలలిత, విజయశ్రీ, రాధిక, మీనాకుమారి, శ్రీరంజని పోషిస్తున్నారు.

* * *

షాటు కాగానే లైటింగు మార్చవలసి వచ్చింది. అందువల్ల శ్రీ కాంతారావు కాస్త విశ్రాంతి తీసుకుందామని సెట్లోనే ఒక ప్రక్కగావెళ్ళి కూర్చున్నారు. నేను వెళ్ళి 'హల్లో కాంతారావుగారూ, 'సప్తస్వరాలు' విడుదలై మూడునెలలు అయింది గదా. మరి రెండవచిత్రం సంగతేమిటి?' అని ప్రశ్నించాను. ఇప్పట్లో నేను స్వంతంగా ప్రారంభించడం లేదు. నా మిత్రులు కొందరితో కలసి సంజీవినీచిత్ర సంస్థ పేరున ఒక జానపదాన్ని నిర్మించడానికి నిర్ణయించాను. శ్రీ సుబ్బరామదాసు డైరెక్టు చేస్తారు. మిగతా వివరాలను మే 21కి పైన చెప్తాను' అని ముగించడమే ఆలస్యం, షాటు రెడీ అని దర్శకులు పిలవడం, ఆయన కెమెరాముందుకి, నేను సెట్టు బయటికి రావడం ఒక్కుమ్మడిగా జరిగిపోయింది.



'మా ఇంటి అల్లుళ్ళు'లో కె. ఆర్. విజయ, బేబీరాణి, ప్రభాకరరెడ్డి

మీకు తెలుసా?

ప్రముఖ దర్శకుడు, నిర్మాత శ్రీ వి. శాంతారాం నిర్మించిన చిత్రాలలో చాలా వరకూ శ్రీమతి సంధ్య కథానాయికగా నటించింది.

శ్రీ పి. ఎస్. వీరప్ప (తమిళ చిత్ర నిర్మాత) యింతవరకు నిర్మించిన అన్ని చిత్రాలు 'అ'తోనే ప్రారంభమైనాయి. వీరు నిర్మించిన హిందీ చిత్రం కూడా 'ఆద్మీ.'

కుమారి భారతికి మెడకు సమీపాన ఒక పెద్ద పుట్టుమచ్చ వుంది. ఆమె నటించే ప్రతి చిత్రంలో ఆ మచ్చ కనపడుతూనే వుంటుంది.

తమిళ చిత్రరంగపు 'కాదల్ మన్నన్' శ్రీ జెమినీగణేష్, ప్రముఖ హిందీ నటి శ్రీమతి మీనాకుమారి కలిసి హిందీ 'మిస్సమ్మ' చిత్రంలో నటించారు.

తోటలో తరుణి...?

ఫస్టు ఫ్లోర్‌నుండి రెండవ ఫ్లోర్‌లోకి దారితీసాను. అది ఒక ఉద్యానవనం. ఆతోట మధ్యన ఒక అందాలబాల సుకుమారంగా నిల్చుని, డ్యాన్సు డైరెక్టరు శ్రీ సంపత్ చెప్తున్న సలహాలను సావధానంగా వింటూ వుంది. 'సౌండ్, వన్ అండ్ టు వాల్యూము పెద్దది చెయ్యండి' అని సంపత్ అనడం, సౌండు స్టార్టు కావడం, ఆ ముగ్ధమోహన కాంత తన అవయవ సోయగాన్ని ప్రదర్శించడం జరిగిపోయింది. ఆ తరుణి ఎవరు, ఆ తోటలో ఎందుకుంది? ఆమె ఎవరి కోసం నాట్యం చేసింది?

ఓ చినవాడా
ఓ మొనగాడా
మై మరచాను
నాలో ఆశలన్నీ తీర్చరారా
నీపొందు కోరేనురా

అంటూ విజయలలిత ఆడుతూ పాడింది! ఆమె నోటివెంట వచ్చిన పాటను తెర వెనుక శ్రీమతి సుశీల పాడింది. ఆ పాటకు శ్రీ కోదండపాణి సుమధుర సంగీతాన్ని సమకూర్చారు.

10 అంశాలు

డాబర్

ఆమ్లా హేర్ ఆయిల్



ప్రజాదరణకు
మూలం

3. డాబర్ అమ్లా హేర్ అయిల్ జుత్తు ఊడకుండా చేస్తుంది.

4. డాబర్ అమ్లా హేర్ ఆయిల్ అకాలంలో జుత్తు పండకుండా చేస్తుంది.

మిగతా అంశాలు తర్వాత తెల్పుతాం.

western/D/69

డాబర్

(డాక్టర్ యస్. కె. బర్మన్) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా-29.

జానపదచిత్రాల నాయికగా శ్రీ కాంతారావుకోసం వచ్చి నాట్యం చేసింది. ఈ సన్నివేశం యెంతో బాగా వస్తుందో మీకు చెప్పాలిగా? శ్రీ టి. సి. సుబ్బన్న నిర్మిస్తున్న 'జన్మభూమి' చిత్రంలో కనిపిస్తుంది; తరత్నకళా పిక్చర్స్ ద్వారా విడుదల కానున్న యీ చిత్రానికి కూడా శ్రీ జి. విశ్వనాథమే దర్శకులు. నాట్యం పిక్చర్స్‌లో విశేషానుభవం గడించిన శ్రీ సురుదేవ్ యీ చిత్రానికి పని చేస్తున్నారు. అలాగే శ్రీ గోపాలరావు ఛాయాగ్రహణం నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలోని ప్రధానపాత్రలను శ్రీ కాంతారావు, రామకృష్ణ, రాంమోహన్, సత్యనారాయణ, త్యాగరాజు, ముక్కామల, బాలకృష్ణ, రాజశ్రీ, విజయలలిత, విజయశ్రీ, కల్పన, జ్యోతిలక్ష్మి పోషిస్తున్నారు. ఇప్పటికి 12 రీళ్ల చిత్రం తయారయిందనీ, జూన్‌లో మరొకచిత్రాన్ని ప్రారంభించ దలచామని నిర్మాత శ్రీ సుబ్బన్న వెల్లడించారు.

ఆదర్శ దంపతులుగా రామారావు, సావిత్రి

మధ్యాహ్నం వాహినీకి వెళ్లాను. అక్కడ నేను చూసినదాన్ని మీకూ తెలియచేస్తాను.

శ్రీమతి సావిత్రి, శ్రీ రామారావు ఆదర్శదంపతులు. వారిద్దరి దాంపత్యం ఎంతో అనురాగంతో గడిచిపోతూ వుంది; అని

సినీ వార్తా

శ్రీవారిని గార్ని శ్రీమతి సావిత్రి యీలా వర్ణించవలసివచ్చింది; ఆమె కవయిత్రి కాదుగదా. అందుకే శ్రీ దాశరథి ఆమెకోసం ఒకపాట వ్రాశారు. ఆ పాటను శ్రీమతి సుశీల పాడింది. ఆమె సంగీత దర్శకురాలు కాదుగా, అందుకే ఆ పాటకు శ్రీ కె. వి. మహాదేవన్ బాణీ చేశారు.

'మనసే కోవెలగా
మమతలు పువ్వులుగా
నిన్నే కొలిచెదరా
ఎన్నటికి మరువకురా—'

శ్రీ ఎన్. టి. రామారావును ఉద్దేశించి శ్రీమతి సావిత్రి ఈ పాటను పాడింది. దీన్నిబట్టి వారి ప్రేమానుబంధాన్ని మీరే గ్రహించండి! వీరిద్దరూ భార్యాభర్తలుగా నటిస్తున్న చిత్రం [illegible] మీకు చెప్పాలిగా? పూర్ణా ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న 'మాతృదేవత' చిత్రమే. శ్రీ వి. పూర్ణచంద్రరావు నిర్మించే యీ చిత్రానికి శ్రీమతి సావిత్రి దర్శకులు. పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదలకానున్న యీ చిత్రంలోని ముఖ్యపాత్రలను ఎన్. టి. రామారావు, నాగభూషణం, రేలంగి, శోభన్ బాబు, ప్రభాకరరెడ్డి, రాజబాబు, [illegible] సావిత్రి, హేమలత, చంద్రకళ ధరిస్తున్నారు. శ్రీ [illegible] మాటలను సమకూర్చారు. శ్రీయుతులు నారా




'మామకు తగ్గ కోడలు'లో జ్యోతిలక్ష్మి

యణరెడ్డి, దాశరథిగార్ల పాటలకు శ్రీ మహాదేవన్ సంగీతాన్ని సమకూర్చుతున్నారు. చిత్రంయొక్క ఛాయాగ్రహణాన్ని శ్రీ శేఖర్, సింగు; కళను బి. ఎస్. కృష్ణ; కూర్పును ఎం. ఎస్. ఎన్. మూర్తి; నృత్యాలను సుందరం, జి. నాయుడు, బి. ఎస్. గాంధీ, మేకప్‌ను పీతాంబరం నిర్వహిస్తున్నారు. ఇప్పటికి అయిదురీళ్ల చిత్రం తయారయింది.

పేరెంట్స్‌డే కి హాజరైన చలం, రోజారమణి

ప్రసాద్‌నుండి జెమినీ స్టూడియోకి వెళ్లాను. అక్కడ పూర్ణేశ్వర్వి [illegible] రాజుగారి కార్యదర్శి శ్రీ ఆనందమోహన్, ప్రసాద్ ఆర్ట్స్ అధినేత శ్రీ ప్రసాద్ గార్లను చూశాను. 'ఏమిటండీ యిక్కడున్నారు' అని ప్రశ్నించాను. [illegible] రికార్డింగు జరుగుతూ వుందని చెప్పారు. 'చిత్రమును ఎప్పుడు రిలీజు చేస్తున్నారండీ' అని శ్రీ ఆనంద మోహన్‌ను ప్రశ్నించాను. 'చిత్రా



'జరిగిన కథ' లో రోజారమణి, కాంచన

ప్రొజెక్షన్ను చూసుకుని, జూన్ 7 న విడుదల చెయ్యాలనుకుంటున్నాము. జూన్ 5 న 'కథానాయకుడు' పది కేంద్రాల్లో శతదినోత్సవం చేసుకుంటుంది. 7 న సత్తెయ్య'ను పంపిద్దామని ఆలోచిస్తున్నాము' అన్నారు. 'మీ పిక్చరులో నాగేష్, మనోరమలు అతిథి నటులుగా కన్పించారట నిజమేనా' అని నిర్మాత శ్రీ ప్రసాద్ను అడిగాను. అవునండీ 'పేరెంట్స్డే' సందర్భంతో వాళ్లిద్దరూ పాల్గొన్న ఒక చిన్న దృశ్యాన్ని సత్తెకాలపు సత్తెయ్య'లో చేర్చాము'



'రాజసింహ'లో గీతాంజలి, వాణిశ్రీ

అన్నారు. ఆ పాట వింటారా అంటూ శ్రీ బాలసుబ్రహ్మణ్యం, శ్రీమతి వసంత పాడిన శ్రీ రాజశ్రీ విరచితమైన ఆ పాటను వినిపించారు.

'స్వాగతం...స్వాగతం...స్వాగతం
ప్రజలంతా కొలిచేటి
భగవంతుడు నివసించే
పసిపిల్లల మనసులకూ స్వాగతం
ముచ్చటలూ చిలికించే
ముద్దులను కురిపించే
పిల్లల తలిదండ్రులకూ స్వాగతం!'



'ఆత్మీయులు'లో నాగేశ్వరరావు, విజయనిర్మల

అంటూ పాడుతూవుంటే, శ్రీ చలం, బేబీరోజారమణిని తీసుకుని అక్కడకి వస్తారు. శ్రీ కె. బాలచందర్ దర్శకత్వంలో ముస్తాబయిన యీ బిగువయిన కథలో హాస్యనటుడు శ్రీ చలం కథానాయకుడిగా నటించారు. మిగతా ముఖ్యపాత్రలను గుమ్మడి, ఎస్వరలక్ష్మి, రావికొండలరావు, ఆనందమోహన్, రాజశ్రీ, విజయలలిత మరియు శోభన్బాబు నటించారు. ఈ చిత్రానికి ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీతం సమకూర్చారు. ఆంధ్రాలో యీ చిత్రం పూర్ణా పిక్చర్స్ద్వారా విడుదలౌతుంది.

* * *

జెమినీనుండి సరాసరి వీనస్కు వెళ్లాను. అక్కడ కుమారి జ్యోతిలక్ష్మి తన అంగ విన్యాసంతో శ్రీ బలిరెడ్డి సుబ్బారావును కైపెక్కిస్తున్నది. నృత్య దర్శకుడు శ్రీ కె. ఎస్. రెడ్డి చెప్పినట్లల్లా ఆడి ఎల్. ఆర్. ఈశ్వరి పాడిన పాటను రక్తి కట్టించింది. శ్రీ ఎ. ఎ. రాజ్ హుషారుగొలిపే సంగీతం, ఈశ్వరి మనోహర గానం, జ్యోతిలక్ష్మి నృత్యకౌశల్యం శ్రీ గిడుతూరి సూర్యం దర్శకత్వం వహిస్తున్న శ్రీ సరస్వతీచిత్ర వారి 'పంచకళ్యాణి—దొంగలరాణి' చిత్రం లోది.

ఈ చిత్రంలో విజయలలిత, కాంతారావు నాయకీనాయకులుగా నటిస్తున్నారు. ఈ జానపదచిత్రంలో 18 మంది కొత్త తారలను శ్రీ సూర్యం పరిచయం చేస్తున్నారు.



'ఆస్తులు—అంతస్తులు'లో పద్మనాభం, విజయలలిత



'విచిత్ర కుటుంబం'లో రామారావు, షీలా, శోభన్‌బాబు

సినిమా

నాగభూషణం ఆగ్రహం?

' పీసప్‌నుండి ఏ. వి. ఎం. కు వెళ్ళాను. అక్కడ 'విచిత్ర కుటుంబం' షూటింగును చూచాను.

శ్రీ నాగభూషణం కాళ్ళు పైకెట్టుకుని, నెత్తిమీద చెయ్యి పెట్టుకుని. విచారంగా కూర్చుని వుంటారు. కోపంగా లేస్తారు. ఎదురుగా శ్రీమతి పుష్పకుమారి, దూరంగా శ్రీ ప్రభాకరరెడ్డి కత్తితో కర్ర చెక్కుతూ నిలబడివుంటారు.

నాగభూషణం: హు, వడ్డవాడెప్పుడు చెడ్డవాడుకాదే. సాటివాడ్నైయుండికూడా ఈ రామారావు నా శత్రువులతో చేతులు కలుపుతాడా? నాకేసు తిరుక్షవరం చేస్తాడా? పెద్ద ప్లీడర్నని మురిసిపోతున్నట్టున్నాడు. వీణ్ణి శంకరగిరిమాన్యాలు పట్టించకపోతే నాపేరు నాగభూషణం కాదే.

పుష్పకుమారి: ఎందుకండీ యింకా యీ అర్థంలేని ఆవేశం? వాళ్ళపక్షం న్యాయం వుంది. వాళ్ళు నెగ్గారు.

నాగభూషణం: నోరుమూయి. /యిలాంటి బోడి సలహా లిమ్మని విన్నిక్కడెవ్వడూ బొట్టెట్టి పిలవలేదు. న్యాయం వుండట న్యాయం. ఏమేయ్ భార్యామణి, ఇల్లు అలకటంతోటే పండుగనుకున్నావేమిటి? చూపిస్తాగా మన తడాఖా! ఈ ప్లీడరు మామగారు బతికున్నరోజుల్లో మనదగ్గర లక్ష రూపాయలు దాచాడు. దానికి రసీదు సింగినాదం యేమీ లేదు. ఆ బ్రహ్మాస్త్రం నాక్కానంటే ఎలకపిల్లలా గిలగిల లాడిపోతాడు

పుష్పకుమారి: మిమ్మల్ని ఎదిరిస్తున్నానని బాధపడకండి. నలుగురిలోను మంచిగా వుండమని ప్రార్థిస్తున్నాను.

'కట్' అన్నారు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు. శ్రీ సుంకువల్లి నిర్మించిన యీ చిత్రం మే 28న విజయాపిక్చర్స్ ద్వారా విడుదలౌతుంది.

* * *


కొత్తగా పెండ్లిచేసుకున్న దర్శక నిర్మాత శ్రీ బి. వి. శ్రీనివాస్‌ను వారి యింట్లో కలిసి. 'ఏమండీ, హనీమూన్ ప్లాన్ చెయ్యలేదా?' అని ప్రశ్నించాను. తప్పకుండా వెళ్తామండీ. మే 30 తర్వాత కాశ్మీరుకు పోవాలనుకుంటున్నాను.' అన్నారు. 'చాలా ఆలస్యం చేస్తున్నట్టున్నారే' అన్నాను. 'అదేం లేదండీ. ఇప్పుడుకూడా వెళ్ళొచ్చు! ఒకప్రక్క మా పిక్చరు షూటింగు, మరొక ప్రక్క రెండు ముఖ్యమయిన పెండ్లిండ్లకు హాజరు కావలసిన అవసరం ఉంది. మాకు, మా పినతండ్రి రెండు ఏర్ టిక్కెట్లను ప్రెజెంట్ చేసారు కూడా' అని పూర్తి చేసారు శ్రీ శ్రీనివాస్.

* * *

జానపదచిత్ర కథలను ప్రేక్షకులకు నచ్చేవిధంగా తీయడంలో తనకు తానే సాటి అని మరోసారి 'గండికోటరహస్యం' చిత్రం ద్వారా నిరూపించుకున్న శ్రీ విఠలాచార్య తన పుత్రుడు చిరంజీవి బి. వి. శ్రీనివాస్ వివాహాన్ని మే 7న 'హేమమాలిని' కళ్యాణ మండపంలో వైభవోపేతంగా జరిపారు. శ్రీ శ్రీనివాస్ పాణిగ్రహంచేసిన అమ్మాయి చిరంజీవి సౌభాగ్యవతి లలితాదేవి. దక్షిణాది వెండితెర ప్రముఖులనేకులు వివాహానికివచ్చి వధూవరులకు శుభాశీస్సుల నందచేసారు.

* * *

శ్రీ విఠల్ కంబైన్స్ నిర్మిస్తున్న జానపదచిత్రంలో నాయికపాత్రను కుమారి రాజశ్రీ ధరిస్తుంది. నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు. విలన్ భూమిక శ్రీ త్యాగరాజుకు యివ్వబడింది శ్రీ జి కె మూర్తి



దర్శక, నిర్మాత శ్రీ బి. వి. శ్రీనివాస్‌కు సౌభాగ్యవతి లలితాదేవికి మద్రాసులోని "హేమమాలిని" కళ్యాణ మండపంలో మే 7 న వివాహం జరిగిన సందర్భంగా తీసిన ఛాయాచిత్రం

రచన, విజయా కృష్ణమూర్తి సంగీతం, నాగరాజన్ కళను నిర్వహిస్తున్న యీ చిత్రంలో రామకృష్ణ, విజయలలిత, యుడి వల్లి రమ, రాజేశ్వరి, బాలకృష్ణ ముఖ్య పాత్రలను ధరిస్తున్నారు. శ్రీ విఠలాచార్య పర్యవేక్షణలో శ్రీ బి. వి. శ్రీనివాస్ యీ చిత్రాన్ని ప్రేక్షకజన రంజకంగా నిర్మిస్తున్నారు.

* * *

తమిళంలో విజయవంతంగా ప్రదర్శింపబడిన 'చక్రం' చిత్రాన్ని తెలుగులో నిర్మించే హక్కులను భాస్కర్ మూవీస్ కొన్నారు. శ్రీ ఎం. మల్లికార్జునరావు దర్శకత్వం వహిస్తున్న యీ చిత్రంలో



'విజయరాముడు'లో సరస్వతి

శ్రీ ఎస్. వి. రంగారావు కథానాయకుడు. మిగతా పాత్రలను కృష్ణ, రాజబాబు, విజయనిర్మల పోషించనున్నారు. ఈచిత్రానికి శ్రీ టి. వి. రాజు సంగీతాన్ని, శ్రీ స్వామి ఛాయాగ్రహణాన్ని, శ్రీ శ్రీ హరి రావు కూర్పును నిర్వహిస్తారు. శ్రీ ఆరుద్ర, శ్రీ నారాయణరెడ్డి వ్రాసిన రెండుపాటలు మే మాసాంతంలో రికార్డు చెయ్యబడ గలవని, షూటింగు జూన్ మొదటివారంలో ప్రారంభింప బడుతుందని శ్రీ మల్లికార్జున రావు వ్యక్తపరిచారు.

—శ్రీనివాస్



దిగ్విజయ ఫిలింస్ వారి పౌరాణిక చిత్రంలో హరినాథ్, విజయశ్రీ.

సినిమా డైరీ

- మిత్రా ప్రొడక్షన్స్‌వారి "మళ్లీపెళ్లి" షూటింగు శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వంలో గోల్డెన్‌లో జరిగింది.
- నవభారత్ కంబైన్స్‌వారి "ఉక్కుపిడుగు" షూటింగు శ్రీ జి. విశ్వనాథం దర్శకత్వంలో వాహినిలో జరిగింది.
- శ్రీ రమణచిత్రవారి "సంబరాల రాంబాబు" షూటింగు శ్రీ శేషగిరిరావు దర్శకత్వంలో ప్రసాద్‌లో జరిగింది.
- శ్రీ తారకరామా పిక్చర్స్‌వారి "భలేతమ్ముడు" షూటింగు శ్రీ బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో ఎ. వి. ఎం.లో జరిగింది.
- శ్రీకాంత్ ప్రొడక్షన్స్ వారి సాంఘికచిత్రం యొక్క షూటింగు శ్రీ వి. రామచంద్రరావు దర్శకత్వంలో వీనస్‌లో జరిగింది.
- శ్రీరాజ్ ఆర్ట్ పిక్చర్స్ "విచిత్రకుటుంబం" రీ—రికార్డింగు విజయా గార్డెన్స్‌లో జరిగింది.
- ప్రసాద్ ఆర్ట్స్ "సత్తెకాలపు సత్తెయ్య" రీ—రికార్డింగు జెమినీలో జరిగింది.
- శ్రీ వి. మధుసూధనరావు దర్శకత్వంలో తెలుగు "తులాభారం" షూటింగు జెమినీలో జరిగింది.
- శ్రీ సంజీవి దర్శకత్వం నిర్వహిస్తున్న "నాటకాల రాయుడు" షూటింగు శ్రీ వెంకటేశ్వరా సినిటోన్‌లో జరిగింది.

పుస్తకాలు

సుహృద్దీక్ష

(గేయ సంపుటి రచన నరేంద్రచంద్ ప్రజాసాహితి పబ్లికేషన్స్ గుంటూరు—2 ప్రచురణ ప్రతులకు రచయిత రామచంద్రరావు పేట ఏలూరు ప. గో. జిల్లా వెల రు 2—00

శ్రీ నరేంద్రచంద్‌లో రెండు విధాల కవితా ధోరణుల ఛాయలు గోచరిస్తున్నాయి గ్రంథ మొదటి రచనలలో అభ్యుదయ కవిత్వమూ చివరి రచనలలో భావ కవిత్వమూ మిణుకు మిణుకుమంటూ వుంది

ఈ రెండూ యువకుడైన రచయితే వయస్సుకు తగినట్లుగా వున్నాయి

మామూలుగా కథావస్తువు సంఘర్షణం అంత ర్భాగం శైథిల్యం అభ్యుదయం—ప్రవాహాలు తనకు తాను చెప్పుకొనే కంటే పొరుగువాళ్ళకు చెప్పటంలో వీలు సులువు రచయిత గుర్తించినట్లే!

భావకవిత్వం ఈ రచయితకు సందర్భోచితం

ఇప్పుడీ రచయితకు రచన చేయాలన్న ఆశా ఆకాంక్షా వున్నాయి ఆవేశం వుంది మంచి వాక్యాలు వ్రాసే నేర్పు వుంది హృదయంలో ఆవేదన వుంది భాష బాగా రాదు! ఛందస్సంటే తెలియదు లక్షణ శాస్త్ర కావ్యాద్యపేక్షం అవసరం

ముందు ముందు మంచి కవిత్వం వ్రాసే అవకాశం వుంది దాహంతో కోరే తిని సౌమ్యంగా అనుభవించడం పాపం ఎన్నటికీ కాదు అనే యువకుడు రచయిత ఎందుకో ఈ అనురాగం నాకూ ఈ ప్రకృతికీ ఎవరి గట్టిన మంగళసూత్రం వంటి వ్యక్తీకరణలీ పుస్తకంలో వున్నాయి

ఈ రచయిత మరింత మంచి రచనల కోసం ఎదురు చూడవచ్చు

—మనోజ

ఇంతకీ నేనెవరు

రచన కపిల కాశీపతి ఎమెస్కో ప్రచురణ 174 పేజీలు వెల రెండురూపాయలు

ఇంతకీ నేనెవర? అన్న ప్రశ్నకు నవలంతా చదివి పూర్తి చేసినా ఆ ప్రశ్నకు సమాధానం దొరక్క పోగా మరో పుంజెడు ప్రశ్నలుదయిస్తాయి.

ఈ నవలలో నాయకి సీతామహాలక్ష్మి ఇది స్త్రీ పాత్రే అయినా పురుషపాత్రకి ఓ పిసరంత ఎక్కువగా మగతనాన్ని కలిగివుంది నాయకికి తని సుగుణం అంటూ వుండదు. శాంతినికేతన్ మంచి నైట్‌క్లబ్ దాకా అభిమన్యుడులా చెరిగెస్తుంటుంది, చెడ తిరిగేస్తుంటుంది.

ఈ కథలో మరో హంగుంది. కాళికాదేవి కథానాయకి (పెంపుడు) తండ్రి నుద్దేశించి, "వెంకయ్యా! నీ పుణ్యం పండింది. ఇవాళతో నీ దారిద్ర్యం తీరింది. నా దయవల్ల నీకు సంతాన ప్రాప్తి కలుగుతుంది. నా విగ్రహం వెనకాల ఒక ఆడశిశువు వుంటుంది. గుడి వెనకాల పడమరగా పది అడుగులు త్రవ్వితే అక్కడో నిధి దొరుకుతుంది. ఆ నిధినీ, పిల్లనీ తీసుకుని నువ్వు నువ్వు నీభార్య ఏ కొంకణానికో పోయి సుఖంగా బ్రతకండి" అంటుంది. వెంకయ్య గారి తలమీద ఓ రెండు మందార పువ్వులూ, అక్షింతలూ పడ్డాయి—ఆయన కళ్లు తెరిచారు—ఇదో మెలిక.

ఈ నవలలోకి రవీంద్రనాథ టాగూరేగాక, గాంధీ మహాత్ముడు కూడా లాగబడ్డారు. మొత్తం యీ నవల నూట డెబ్భై మూడున్నర పేజీల ఊహాగానమే తప్ప మరేమీ లేదు. తన జీవిత రహస్యం కోసం మొదట ఎంతో తాపత్రయ పడిన నాయకికి పోను పోనూ ఆ ధోరణే వుండదు. చివరికి నాయకి జీవిత రహస్యం ఆమెకే గాని, మనకి తెలీదు.

ఏ ఘట్టానికి పట్టులేదు. దేనికదే విడివిడిగా వుంది. నవల అనడానికి పేజీలు తప్ప మరే ఆధారమూ లేదు.

ఇది ఒక ఎమెస్కో విడుదల.

—భూపతి

విశ్వరచన

మాసపత్రిక సంపాదకుడు శ్రీ పోతుకూచి సాంబశివరావు. 30 పైసలు. ఆంధ్ర విశ్వసాహితి, 208 న్యూబోయిగూడ, సికింద్రాబాదు.

వెలుగుబావుటా

శ్రీ కె. శివారెడ్డి సమైక్యతా సుచితగేయకావ్యం. తెలుగుజాతి ఐక్యతని అర్థించిన 18 పేజీల ప్రబోధాత్మక కావ్యం. క్రాంతి సాహిత్య సమితి. హైదరాబాదు



గుర్రపు పందేలలో గెలిచిన మొదటి మహిళా జాకీ బార్బరా రూబిన్

Edited Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Chief Editor S Sambhu Prasad.


శ్రీరాజ్ ఆర్ట్ ఫిలింస్
సవినయంగా సమర్పించు
విచిత్ర కుటుంబం
మాటలు
భమిడిపాటి రాధాకృష్ణ
పాటలు
డా॥ సి నారాయణరెడ్డి
సంగీతం
టి.వి.రాజు
కెమెరా:
ఆర్. సంపత్
V JAYA
దర్శకత్వం
కె ఎస్ ప్రకాశరావు
నిర్మాత
వి కె వి సుంకవ
ఆంధ్ర సీడెడ్ విజయా నైజాం ఉషా ఫిలింస్